నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
ఉత్తరాంధ్ర
బుధవారం 9-4-2025
పేజీలు: 16

## కురిడి గ్రామంలో పైలట్ ప్రాజెక్టుగా
# ఉమ్మడి సేంద్రీయ వ్యవసాయం
### డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్







(విశాఖపట్నం, సూర్య ప్రత్యేక ప్రతినిధి)

కురిడి గ్రామంలో గ్రామస్తుల సహకారంతో ఉమ్మడి సేంద్రీయ వ్యవసాయాన్ని పైలట్ ప్రాజెక్ట్ గా చేపట్టడానికి చర్యలు తీసుకుంటామని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పేర్కొన్నారు. ఉప ముఖ్యమంత్రి జిల్లాలో రెండవ రోజు పర్యటనలో భాగంగా మంగళవారం దుంబ్రిగుడ మండలం కురిడి గ్రామాన్ని సందర్శించి రచ్చ బండ కార్యక్రమంలో పాల్గొన్నారు. గ్రామస్థులు చెప్పిన సమస్యలు అసాంతం విన్నారు. వాటిని రాసుకున్నారు. అనంతరం సమస్యలపై అధికారులకు తగు సూచనలు చేసి పరిష్కార మార్గాలు వెతకాలని చెప్పారు. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ, యువత ఉద్యోగ అవకాశాలు కావాలని అడుగుతున్నారని దీనిపై కూటమి ప్రభుత్వం దృష్టి సారించిందని తెలిపారు. పనిచేయాలన్న బలమైన తపన ఉన్న వారికి ఉపాధి, ఉద్యోగ అవకాశాలు ఉంటాయని స్పష్టం చేసారు. ఏజెన్సీ ప్రాంతంలో ఉమ్మడి వ్యవసాయం మెరుగైన ఫలితాలు ఇస్తుందన్నారు. కురిడి గ్రామంలో 500 ఎకరాలకు పైగా భూమి ఉన్నట్లు తెలిసిందని, ఆ భూమిని గ్రామస్తులందరూ ఉమ్మడిగా ఉపయోగించి సేంద్రియ వ్యవసాయం చేస్తే మార్కెట్ లో మంచి డిమాండ్ ఉంటుందన్నారు. అలాంటి భూమిలో ఔషధ మొక్కలు, పండ్లు, పూల పంటలు వేస్తే అధికంగా ఆదాయం వస్తుందన్నారు. మీ పెద్దలంతా కలిసి ఓ ఒప్పందానికి వచ్చి ఉమ్మడి వ్యవసాయం చేస్తే మంచి ఆదాయం వస్తుందని, యువతకు సరైన ఉపాధి దొరుకుతుందని వివరించారు. ఏజెన్సీలో 2.5 లక్షల ఎకరాల భూమిలో కాఫీ పంట పండుతోందని, మరో లక్ష ఎకరాల కాఫీ పంట సాగు చేసేందుకు జిల్లా కలెక్టర్ జాతీయ ఉపాధి హామీ పథకం కింద అనుమతి కల్పించాలని కోరారని తెలిపిన ఉప ముఖ్య మంత్రి పది, పదిహేను సెంట్ల భూమి ఉంటే ఎన్ఆర్ఇజిఎస్ నిధులు మంజూరు చేసి మూడు సంవత్సరాల పాటు నిర్వహణ భాద్యతలు తీసుకుంటామని, దాని నుంచి ఆదాయం పొందే మార్గాలు కల్పిస్తామని చెప్పారు. ఇంటి పెరట్లో సాగు చేసుకునే విధంగా, శ్రద్ధగా పంటలను వేస్తే మంచి ఆదాయం లభిస్తుంది. దీనికి అన్ని విధాల సహకారం అందిస్తామన్నారు. మొదటగా కురిడి గ్రామాన్ని పైలెట్ ప్రాజెక్టుగా చేసి ప్రయోగాత్మకంగా ఉమ్మడి సాగు గ్రామంగా తీర్చిదిద్దుదాం అని పిలుపునిచ్చారు. మీరు వేసే పంటలు మార్కెట్ కు వెళ్లేలా విశాఖపట్నం నుంచి ఇతర ప్రాంతాలకు ఎగుమతి అయ్యేలా అధికారులు ప్రత్యేక దృష్టి సారిస్తారు. కురిడి గ్రామం తన ప్రస్థానానికి దారి చూపించిన గ్రామమని, అందుకే గుర్తుపెట్టుకొని ఇక్కడికి వచ్చానని పేర్కొన్న ఉప ముఖ్యమంత్రి కురిడి గ్రామ అభివృద్ధికి తన సొంత నిధుల నుంచి ఐదు లక్షల రూపాయలు (తరువాయి 2వ పేజీలో)

## ఫలక్ నుమా ఎక్స్ ప్రెస్ రైలుకు
# తప్పిన పెను ప్రమాదం





- ఇంజన్ నుండి విడిపోయిన 15 బోగీలు
- లింక్ తెగిపోవడంతో ఆగిన రైలు
- భయంతో వణికిన ప్రయాణికులు
- ప్రమాద ఘటనతో ఆలస్యంగా నడిచిన పలు రైళ్లు

**పలాస,ఏప్రిల్ 8,మేజర్ న్యూస్:** సికింద్రాబాద్ నుంచి హౌరా వెళ్తున్న ఫలక్ నుమా ఎక్స్ ప్రెస్ రైలు కు పలాస రైల్వే స్టేషన్ సమీపంలో గల సుమ్మాదేవి స్టేషన్ వద్ద పెను ప్రమాదం తప్పింది. ఈ ప్రమాదంలో ఎటువంటి ప్రాణ నష్టం జరగకపోవడంతో అటు ప్రయాణికులు,ఇటు రైల్వే శాఖ అధికారులు ఊపిరి పీల్చుకున్నారు దీనికి సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. సికింద్రాబాద్ నుంచి హౌరా వెళ్తున్న 23 భోగిలతో కూడిన ఫలక్ నుమా సూపర్ ఫాస్ట్ ఎక్స్ ప్రెస్ రైలు ఉదయం 7 గంటల సమయంలో పలాస రైల్వే స్టేషన్ లో నిలుపుదల చేసి ప్రయాణికులను దింపిన తర్వాత అక్కడ నుంచి హౌరా బయలుదేరింది.పలాస నుంచి ఐదు కిలోమీటర్లు దూరంలో ఉన్న సుమ్మాదేవి రైల్వేస్టేషన్ సమీపానికి చేరేసరికి అత్యంత వేగంగా వెళుతున్న ఈ రైలుకు కప్లింగ్ దెబ్బతినడం తో 15వ నెంబరు భోగి ఎ 1 కోచ్ లింకు తెగిపోయింది దీంతో పట్టాల మీదే 15 బోగీలు ఉండిపోయాయి.

రైల్వే గార్డు రైలు పైలెట్ కి సమాచారం ఇవ్వడంతో రైలును 10 కిలోమీటర్ల దూరంలో ఉన్న 8 బోగీలతో ముందుకు వెళ్ళిపోయిన రైలును మందస రైల్వే స్టేషన్ లో నిలుపుదల చేశారు. రైల్వే శాఖ ఉన్నతాధికారులు సంఘటన జరిగిన స్థలానికి వెళ్లి పరిశీలించారు. సంఘటన జరగడానికి కారణాలు,లోపాలు పై నిశితంగా దర్యాప్తు జరుపుతున్నారు.సాంకేతిక నిపుణులు రంగంలోకి దిగి మరమ్మతులు చేపట్టారు.ఈ రైలు సంఘటనతో ఈ రూటులో నడుస్తున్న రైళ్లన్నీ అలస్యంగా నడిచాయి.రైలు పట్టాలు లింకు తెగిపోవడం వెనుక సక్రమంగా రైలు ను పరిశీలన చేయకుండా రైలు బయలుదేరిందనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ప్రయాణికుల ప్రాణాలతో రైల్వే శాఖ చెలగాటం అడుతున్నట్టు ఫలక్ నుమా సూపర్ ఫాస్ట్ ఎక్స్ప్రెస్ రైలు బోగీలు లింకు తెగిపోయిన సంఘటనతో తేటతెల్లమవుతుంది. (తరువాయి 2వ పేజీలో)

## మే 9న కలశ ప్రతిష్టకు
# ఘనంగా ఏర్పాట్లు
### నిర్మాణ పనులను పరిశీలించిన ఎమ్మెల్యే గంటా



2వ పేజీలో

# ఆంధ్రప్రదేశ్, ఒడిషా ఎక్సైజ్ శాఖల సంయుక్త ప్రత్యేక దాడులు

- ఒడిషాలో అక్రమ మద్యం తయారీ కేంద్రాలపై మెరుపు దాడులు
- వేలాది లీటర్ల మద్యం పదార్థాలు నాశనం, అరెస్టులు, స్వాధీనం
- సులవ పెడిమ, కేరడా, వలవ, వనజా ఒడిషా స్థావరాలు



7వ పేజీలో

## వీరభద్రపేట, లక్ష్మీపురం మధ్య బ్రిడ్జి వంతెన స్లాబ్ పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే కోళ్ల



**లక్కవరపుకోట , ఏప్రిల్ 8 , మేజర్ న్యూస్ :** లక్కవరపుకోట మండలం వీరభద్రపేట గ్రామానికి మరియు జామి మండలంకి మధ్య లక్ష్మీపురం గ్రామానికి మధ్యలో గల వంతెన నిర్మాణాన్ని త్వరగా పూర్తి చేయాలని ఎస్ .కోట శాసనసభ్యురాలు కోళ్ల లలిత కుమారి గుత్తేదారుకి అధికారులకి సూచించారు జామీ ఎల్ కోట రెండు మండలాల సరి హద్దులలో కోటి రూపాయలు వ్యయంతో నిర్మించనున్న వంతెన నిర్మాణ పనుల్లో భాగంగా స్లాబ్ పనులకు ఆమె మంగళ వారం సంకుస్థాపన చేసారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ప్రజల కు ముఖ్య మైన మౌలిక వసతుల కల్పనకి ప్రాముఖ్యత ఇచ్చి వాటి పై ద్రుష్టి పెట్టింది అన్నారు రోడ్లు వంతెనలు త్రాగునీరు వంటి పనులు శరవేగంగా సాగుతున్నాయన్నారు ఈ వంతెనే ఎమ్మెల్యే కోళ్ల చొరవతో మొదలవడం పట్ల రెండు మండలాల ప్రజలు హర్షాన్నివ్యక్తిపరిచారు...కూటమి ప్రభుత్వంలో అభివృద్ధి మరియు సంక్షేమ రెండు కళ్ళు లాంటివని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి కోళ్ల బాలాజీ అప్పల రాం ప్రసాద్, మాజీ జేడ్పిటీసీ కరెడ్ల ఈశ్వరరావు, మాజీ మండల పార్టీ అధ్యక్షులు గనివాడ ఎర్నాయుడు, మాజీ ఎంపీటీసీ లు పిన్నింటి రమేష్, కొట్యాడ రాముడు మరియు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## విశ్వనాథ్ స్పోర్ట్స్ క్లబ్‌లో ఏడేళ్ల రిషి మృతి

**అక్కయ్యపాలెం, ఏప్రిల్ 8, మేజర్‌న్యూస్ :** అభం శుభం తెలీని ఓ చిన్నారి బాలుడు ఓ స్పోర్ట్స్ క్లబ్ నిర్లక్ష్యం కారణంగా మృతి చెందాడు. సరదాగా కుటుంబీకులతో కలసి ఎంజాయ్ చేసేందుకు వెళ్లి తిరిగి రాని లోకాలకు వెళ్లాడు. తమ ముద్దుల కుమారుడు ఇక లేడని తెలుసుకున్న కుటుంబీకులు తల్లడిల్లిపోయారు. అత్యంత విషాధకర సంఘటనకు సంబంధించి నాలుగో పట్టణ పోలీసులు మంగళవారం అందించిన వివరాలిలా ఉన్నాయి. విశాఖ మహానగరంలోని అక్కయ్యపాలెం పోర్టు స్టేడియంలో విశ్వనాథ్ స్పోర్ట్స్ క్లబ్ ఆవరణలోని వాటర్ వరల్డ్‌లో ఓ బాలుడు మృతి చెందాడు. నీటిలో దిగిన రిషి(7) అనే బాలుడు అస్వస్థతకు గురికాగా.. నిర్వాహకులు గుట్టుచప్పుడు కాకుండా బైక్ పై ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. రిషిని ఆసుపత్రికి తరలించిన విషయం తెలిసి హుటాహుటిన అక్కడికి చేరుకున్న తల్లిదండ్రులకు వైద్యులు దుర్వార్త చెప్పారు. ఆసుపత్రికి తీసుకువచ్చేలోపే రిషి తుదిశ్వాస వదిలాడని వైద్యులు నిర్ధారించారు. వాటర్ వరల్డ్ లోనే రిషి మరణించాడని, దీనిని కప్పిపుచ్చేందుకు నిర్వాహకులు ప్రయత్నించారని బాలుడి కుటుంబ సభ్యులు ఆరోపిస్తున్నారు. వారు మంగళవారం ఆసుపత్రి వద్ద ఆందోళన చేపట్టారు. ఆసుపత్రి యాజమాన్యం సమాచారం ఇవ్వడంతో అక్కడికి చేరుకున్న పోలీసులు.. పోస్టుమార్టం కోసం రిషి మృతదేహాన్ని కేజీహెచ్ కు తరలించారు. బాలుడి తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు నాలుగో పట్టణ పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ తెలిపారు. పోర్ట్ స్టేడియం విశ్వనాథ్ స్పోర్ట్స్ క్లబ్ వాటర్ వరల్డ్‌లో బాలుడు మృతి దుర్ఘటనపై సీబీఐ విచారణ చేయాలని ఉత్తర నియోజకవర్గం ఎమ్మెల్యే విష్ణు కుమార్ రాజు డిమాండ్ చేశారు. విశ్వనాథ్ స్పోర్ట్స్ క్లబ్ వాటర్ వరల్డ్ లో మృతి చెందిన బాలుని బంధువులను ఎమ్మెల్యే విష్ణుకుమార్‌రాజు కే.జి.హెచ్ మార్చురీ వద్ద పరామర్శించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ గతంలో కూడా ఈ యాజమాన్యం భద్రత ప్రమాణాలు పాటించడం లేదని ఆరోపణలు వచ్చాయని గుర్తు చేశారు. ప్రమాద విషయాన్ని పోర్ట్ ఛైర్మన్ అంగముత్తు దృష్టికి కేంద్ర మంత్రుల దృష్టికి తీసుకువెళ్తామని తెలిపారు. గతంలో పోర్ట్ స్టేడియంలో కార్టింగ్‌కి వెళ్లి తమ మనమరాలు రోడ్డు పై పడిపోయి 45రోజులు మంచంపై ఉందని ఆ సమయంలో మా వారిదే పొరపాటు అయి ఉండొచ్చని తాను ఆ ఘటనపై స్పందించలేదన్నారు. యాజమాన్యము భద్రతా ప్రమాణాలు అద్భుతముగా చేస్తున్నామని చెప్పారని, చిన్న పిల్లలు ఆనందానికి ఆడుకోవడానికి వస్తున్నారని సరైన జాగ్రత్తలు తీసుకోమని చెప్పానని తెలిపారు. సోమవారం జరిగిన ఘటనలో చిన్నారి చావుకు కారణం విశ్వనాథ్ స్పోర్ట్స్ క్లబ్ యాజమాన్యం మాత్రమేనని స్పష్టం చేశారు. భద్రతా ప్రమాణాలు పాటించకుండా, డబ్బు ఆపేక్ష లక్ష్యంగా యాజమాన్యం పసిపిల్లల ప్రాణాలతో ఆడుకుంటున్నారని మండి పడ్డారు. వేసవి సెలవుల్లో పిల్లలు మృత్యుకూపంలోకి వెళ్లే అవకాశం ఉండడంతో కలెక్టర్ స్పందించి వెంటనే విశ్వనాథ్ స్పోర్ట్స్ క్లబ్ మూసివేయాలని కోరారు. భద్రతా ప్రమాణాలు లేని స్పోర్ట్స్ క్లబ్ లపై రాష్ట్ర ప్రభుత్వం, ప్రభుత్వ యంత్రాంగం చర్యలు తీసుకోవాల్సి ఉందన్నారు.

(మొదటి పేజీ తరువాయి)

# ఉమ్మడి సేంద్రీయ వ్యవసాయం

ప్రకటించారు. వాలంటీర్లకు సంబంధించి ఎలాంటి అధికారిక జీవోలు లేవు వారికి ఇచ్చేది జీతం కాదు, గౌరవ వేతనం మాత్రమే ఈ సందర్భంగా కొందరు యువత వాలంటీర్ల సమస్యలను ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ గారి దృష్టికి తీసుకొచ్చారు. వాలంటీర్ల కష్టాలు గుర్తించి ఆదుకోవాలని, ఉన్నత చదువులు చదివినప్పటికీ ఉద్యోగం లేదని తీలపగా ఉప ముఖ్యమంత్రి స్పందిస్తూ వాలంటీర్లకు ఎన్నికల్లో హామీ ఇచ్చినట్లుగా వేతనాలు పెంచడంపై మొదటి క్యాబినెట్ సమావేశంలోనే చర్చించామని, అయితే వాలంటీర్లకు సంబంధించి గత ప్రభుత్వం అధికారికంగా ఎలాంటి జీవోలు ఇవ్వలేదని, వారికి ఇచ్చేది జీతం కాదని కేవలం గౌరవ వేతనం మాత్రమె నని స్పష్టం చేసారు. వాలంటీర్ల ఉద్యోగాల పేరుతో గత ప్రభుత్వం వారిని వంచించిందని ఉప ముఖ్యమంత్రి పేర్కొన్నారు. వాలంటీర్లను సేవ చేయడానికి తీసుకొని గౌరవ వేతనాల పేరుతో అనధికారిక చెల్లింపులు జరిపినట్లు తెలుస్తోందన్నారు. వాలంటీర్లను ఆదుకునే విషయంలో సరైన దారి వెతుకుతామని హామీ ఇచ్చారు. వాలంటీర్ అనే పేరును గత ప్రభుత్వం అతి తెలివితో పెట్టింది. వాలంటీర్ అంటే స్వచ్ఛందంగా సేవ చేయడానికి ముందుకు వచ్చిన వారు అని అర్థం. కానీ ప్రచారం మాత్రం ప్రభుత్వ ఉద్యోగమని మభ్యపెట్టారని తెలిపారు. కేరళ రాష్ట్రంలో ఏజెన్సీ ప్రాంతాల్లో జరిగే ప్రత్యేక గ్రామ దేవతల ఉత్సవాలకు విదేశాల నుంచి కూడా పర్యాటకులు తరలి వస్తుంటారు. వారి సంస్కృతిని ప్రతిబింబిస్తూ నమ్మిన దేవతలకు మనస్ఫూర్తిగా ఉత్సవం చేసే కార్యక్రమాన్ని అంతా కలిసి పండగలా చేస్తారు. అలాంటి సాంస్కృతిక టూరిజం మన ఏజెన్సీ ప్రాంతంలోనూ రావాలి. మన సంస్కృతి, సంప్రదాయాలను గౌరవించుకుంటూ ఉత్సవాలను నిర్వహించుకునే పర్యాటకం పెరగాలి. ఇక్కడ కూడా అనేక గ్రామ దేవతలను కోలుస్తున్నారని, వాటి సందర్శనకు, వాటితో పాటు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహణను కలిపి ఒక సర్క్యూట్ టూరిజం గా రూపొందించాలని, అదేవిధంగా ఆయా ప్రాంతాలలో స్టే హెూమ్ లు ఏర్పాటు చేస్తే యువతకు ఉపాధితో పాటు పర్యాతకంగా అభివృద్ధి ఆదాయం లభిస్తుందని ఉప ముఖ్యమంత్రి వివరించారు. తనకు మొదట నుంచి ప్రకృతి అంటే ప్రేమ, అడవి అంటే అభిమానమని తెలిపిన ఉప ముఖ్యమంత్రి తాను గిరిజనుడుగా పుట్ట నప్పటికీ తనలో గిరిజన మనస్తత్వం ఉందని, అడవి బిడ్డల ఆక్రందన, వేదన తన మనసుకు ఎప్పుడు తాకుతూనే ఉంటాయని పేర్కొన్నారు. కుల ధ్రువీకరణ పత్రాలు కోసం చాలా మంది ఇబ్బందులు పడుతున్నారని నా దృష్టికి వచ్చింది. ఈ రోజు సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకుని వెళ్తానని స్పష్టం చేసిన ఉప ముఖ్యమంత్రి వ్యసనాలు, గంజాయి వద్దని, గంజాయి కంటే తులసి, మారేడు మొక్కలు నాటడం మంచిదని హిత బోధ చేసారు. గిరిజన ప్రాంతాలలో రహదారులకు కూటమి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతను ఇస్తోందని, అందులో భాగంగా ఇప్పిటికే రూ. 400 కోట్లు ఖర్చు చేశామని, మరో రెండు మూడు నెలల్లో రూ. 600 కోట్లు ఖర్చుతో రోడ్ల నిర్మాణం చేయబోతున్నామని తెలిపారు. ఏజెన్సీ గ్రామాల్లో సికిల్ సెల్ ఎనీమియా వ్యాధి బాధితులు అధికంగా ఉన్నట్లు అధికారులు చెప్పారని, జన్యు లోపాలు, ఇతర కారణాలతో పుట్టే పిల్లలకు పోషకాహార లోపం ఉన్నట్లు నా దృష్టికి వచ్చిందని, దీనిని అధిగమించడానికి దృష్టి సారిస్తామని ఉప ముఖ్యమంత్రి పేర్కొన్నారు.

పాడేరులో కూడా గర్భిణీలకు సంబంధించి ఆసుపత్రిలో సరైన వసతులు లేవని నా దృష్టికి వచ్చింది. స్కానింగ్ పనిచేయడం లేదని, రేడియోలజిస్ట్ లేరని తెలిసింది. దీనిపై జిల్లా కలెక్టర్‌తో మాట్లాడి సమస్య పరిష్కారమయ్యేలా చూస్తానని హామీ ఇచ్చారు. సినిమా, టీవీ సీరియల్స్ రూపొందించే వారికి ఉపయోగపడేలా వసతులు, హెూం స్టేలను ఏర్పాటు చేసుకోవడం ద్వారా ఆదాయం, అభివృద్ధి పెంచుకోవాలని సూచించిన ఉప ముఖ్యమంత్రి షూటింగ్ ల సమయంలో స్థానికులకు ఉపాధి దొరుకుతుందన్నారు. ఐతే పర్యటకం అభివృద్ధి చెందే సమయంలో ప్రకృతికి ఏ మాత్రం విఘాతం కలగకూడదని, ప్రకృతి అందాలు మరింత పెంచేలా నిర్మాణాలు ఉండాలే తప్ప విఘాతం కలిగేలా నిర్మాణాలు చేపట్టరాదని స్పష్టం చేసారు. తగు జాగ్రత్తలు పాటించి ఏజెన్సీ ప్రాంతంలో ఏ మాత్రం విధ్వంసం లేకుండా ముందుకు వెళ్లాలని కోరారు. ముందుగా కురిడి గ్రామాన్ని చేరుకున్న ఉప ముఖ్యమంత్రి స్థానికంగా వెలసి ఉన్న శ్రీ భ్రమరాంబ సమేత శ్రీ మల్లిఖార్జున స్వామి దేవాలయాన్ని సందర్శించారు. నిన్న సోమవారం అడవితల్లి బాట కార్యక్రమ ప్రారంభోత్సవం సమయంలో కురుడి గ్రామ గిరిజనులకు ఇచ్చిన హామీ మేరకు శివాలయం సందర్శించారు. గ్రామస్తురాలు రాములమ్మ, ఆలయ కమిటీ సభ్యులతో కలసి పంచామృతాలతో అభిషేకం చేసి, అనంతరం ఆలయ అర్చకులు అందజేసిన తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ ప్రధాన కార్యదర్శి శశిభూషణ్ కుమార్, కమిషనర్ కృష్ణ తేజ, జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్, ఎస్పీ అమిత్ బర్దార్, జేసి డా. అభిషేక్ గౌడ, సబ్ కలెక్టర్ సౌర్యమన్ పటేల్, పలువురు జిల్లా అధికారులు, యలమంచిలి శాసనసభ్యులు సుందరపు విజయ్ కుమార్, ఆర్టీసీ రీజినల్ ఛైర్మన్ ఎస్.దొన్ను దొర, స్థానిక సర్పంచ్ బి. లచ్చు, జనసేన నాయకులు వంపూరు గంగులయ్య తదితరులు పాల్గొన్నారు.

## తప్పిన పెను ప్రమాదం

సికింద్రాబాద్ లో బయలుదేరిన ముందే రైలుకు సర్వీసింగ్ చేయాలి.ఫిట్ నెస్ సర్టిఫికెట్ రైలుకు ఇవ్వాలి.ట్రైన్ కండిషన్ బాగున్నప్పుడే ట్రైన్ బయలుదేరేందుకు రైల్వే స్టేషన్ లో సిద్ధం చేస్తారు.ట్రైన్ బయలుదేరకముందు సాంకేతిక పరమైన తనిఖీల్లో అలసత్వం కొట్టొచ్చినట్టు ఈ సంఘటన రుజువు చేస్తుంది.జరగరానిది ఏదైనా జరిగి ఉంటే ప్రాణ నష్టం భారీగా జరిగి ఉండేదని ఆందోళన ప్రయాణికులు వ్యక్తం చేస్తున్నారు.ప్రమాదానికి గల కారణాలను అధికారులు అన్వేషించే పనిలో ఉన్నారు.

## మే 9న కలశ ప్రతిష్టకు ఘనంగా ఏర్పాట్లు



**పద్మనాభం ఏప్రిల్ 8: మేజర్ న్యూస్:** వచ్చే నెల 9 వ తేదీన అనంత పద్మనాభస్వామి ఆలయ కలశ ప్రతిష్టకు తగిన ఏర్పాట్లు చేయాలని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు అధికారులను ఆదేశించారు. ఆలయంలో జరుగుతున్న అభివృద్ధి పనుల ప్రగతిని మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఘాట్ రోడ్డు పనులు, ప్రహరీ గోడ నిర్మాణం వంటి పనులన్నీ కలశ ప్రతిష్ట సమయానికి పూర్తి చేయాలన్నారు. ఆ రోజు స్వామి వారిని దర్శించుకోవడానికి వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా అవసరమైన చర్యలు తీసుకోవాలని చెప్పారు. అనంతరం ఇటీవల పూర్తి చేసిన రెడ్డిపల్లి మెయిన్ రోడ్డు నాణ్యతను, డ్రెయిన్లు పరిశీలించారు. ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ నానాజీ, కూటమి నాయకులు కోరాడ రమణ, గాడు వెంకటప్పడు, కె.దామోదరరావు, కాళ్ల నగేష్ కుమార్, సత్యనారాయణ, నందీశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్-డిపార్ట్‌మెంటల్ స్పోర్ట్స్ మేళాను ప్రారంభించిన డీఆర్‌ఎం




**విశాఖపట్నం, ఏప్రిల్ 8: మేజర్ న్యూస్:** వాల్తేర్ డివిజన్‌లో నెల రోజుల పాటు జరిగే ఇంటర్-డిపార్ట్‌మెంటల్ స్పోర్ట్స్ మేళాని మంగళవారం డివిజనల్ రైల్వే మేనేజర్ లలిత్ బోహ్రా వాల్టెయిర్ రైల్వే క్రికెట్ స్టేడియంలో ప్రారంభించారు. వాల్టెయిర్‌లోని ఈస్ట్ కోస్ట్ రైల్వే స్పోర్ట్స్ అసోసియేషన్ నిర్వహించిన ఈ కార్యక్రమంలో 13 విభాగాల ఉద్యోగులు పాల్గొన్నారు. డీఆర్‌ఎం లలిత్ బోహ్రా ఉత్సవంగా ఒలింపిక్ జ్యోతిని వెలిగించడంతో ప్రారంభోత్సవ వేడుక చాలా ఉత్సాహంగా ప్రారంభమైంది, ఈ ప్రతిష్టాత్మక క్రీడా కార్యక్రమం అధికారికంగా ప్రారంభమైంది. ధ్యాన్‌చంద్ అవార్డు గ్రహీత శ్రీమతి నేతృత్వంలోని అంతర్జాతీయ క్రీడాకారులు మరియు క్రీడాకారుల బృందం. ఎన్.ఉష, జ్యోతిని వేదిక చుట్టూ తిప్పారు. ఆటల ప్రారంభాన్ని సూచిస్తూ ప్రధాన జ్యోతిని వెలిగించిన డీఎంఆర్‌కి జ్యోతిని పంపారు. ప్రారంభ కార్యక్రమంలో మనోజ్ కుమార్ సాహూ, ఎడిఆర్‌ఎం (ఆపరేషన్స్) సహా ముఖ్య ప్రముఖులు పాల్గొన్నారు. శాంతారామ్, ఎడిఆర్‌ఎం (ఇన్‌ఫ్రాస్ట్రక్చర్)బీ శ్రీ ప్రవీణ్ భాటి, స్పోర్ట్స్ ఆఫీసర్‌బీ శ్రీ బి. అవినాష్, జాయింట్ స్పోర్ట్స్ ఆఫీసర్ శాఖ అధికారులు ECORWWO & ECORSA యొక్క కార్యనిర్వాహక సభ్యులుబీ మరియు రెడ్డి శ్రీనివాసరావు, ECORSA ప్రధాన కార్యదర్శి. సమావేశానికి తన ప్రసంగంలో, డీఆర్‌ఎం లలిత్ బోహ్రా వాల్టెయిర్ డివిజన్‌లోని అపారమైన క్రీడా ప్రతిభను ఎత్తిచూపారు, ఇది వృత్తిపరమైన పని మరియు క్రీడలు రెండింటిలోనూ రాణిస్తుందని పేర్కొన్నారు.




## అంగన్వాడి ఆయా పోస్టులకు దరఖాస్తులు స్వీకరణ



మునగపాక ఏప్రిల్ 9 మేజర్ న్యూస్ మండలంలో నాలుగు గ్రా మాలలో అంగనవాడి ఆయా పోస్టులు ఖాళీ అయినందున దరఖాస్తులు ఐ సి డి ఎస్ పి ఓ కే ఇందిరాదేవి స్వీకరిస్తున్నట్లు ఎంపీడీవో ఎం ఉషారాణి తెలిపారు, మండలంలో మూలపేట ఎస్సీ, టి సరస పల్లి బి సి డి, తిమ్మరాజుపేట బీసీసీ, మునగపాక -4 కు బి సి ఈ రిజర్వేషన్ల వారీగా మహిళ అభ్యర్థులు దరఖాస్తులు చేసుకోవాలని, ఈ నెల ఎనిమి దో తేదీ నుంచి 17 తేదీ సాయంత్రం నాలుగు గంటల లోపు ఎలమంచిలి, లైన్ కొత్తూరు కాలనీలో ఉన్న ఐసిడిఎస్ ఆఫీసులకు దరఖాస్తులు అందజేయాలని తెలిపారు, పదో తరగతి సర్టిఫికెట్లు, క్యాస్ట్, ఆధార్, రేషన్ కార్డ్, నివాస ధ్రువీకరణ పత్రం, వయస్సు 21 నుంచి 35 సంవత్సరాలు ఉండాలని ఎంపీడీవో ఏం ఉషారాణి అని తెలిపారు

### సీసీ కెమెరాలు ఏర్పాటుపై
## వ్యాపారస్తులకు సూచనలు

**ఎస్సై వైతారకేశ్వరరావు**



గొలుగొండ ఏప్రిల్ 8 మేజర్ న్యూస్

గొలుగొండమండలంలోని ఎల్ పురం మేజర్ పంచాయతీలో ఎస్సై తారకేశ్వరరావు చిన్న వ్యాపారస్తుల నుంచి పెద్ద వ్యాపారస్తులు వరకు దుర్గమ్మ ఆలయం దగ్గర మీటింగ్ ఏర్పరిచి ప్రతి షాపు నందు తప్పనిసరిగా సీసీ కెమెరాలు మెయిన్ రోడ్ ని కలుపుకొని ఏర్పాటు చేయాలని అలాగే షాప్స్ ముందు ట్రాఫిక్ కి అంతరాయం కలవకుండా వాహనాలు ఓనిలుపుకోకూడదని జరుగుతున్న దొంగతనాలు సైబర్ క్రైమ్స్ పట్ల వ్యాపారస్తులు జాగ్రత్తలు వహించాలని పలు సలహాలు సూచనలు ఇవ్వడం జరిగినది ఈ కార్యక్రమంలో స్థానిక శ్రీ అల్లూరి సీతారామ రాజు వర్తక సంగం పెద్దలు చిన్నలు పాల్గొన్నారు..

## స్పీకర్ అయ్యన్న సహకారంతో మాకవరపాలెం ఎస్సీ, బీసీ స్మశానానికి ఎట్టకేలకు మోక్షం.



నర్సీపట్నం ఏప్రిల్ 8 మేజర్ న్యూస్ స్పీకర్ అయ్యన్నపాత్రుడు గారి చొరవతో మాకవరపాలెం గ్రామం అమరావతి స్కూల్ సమీ పంలోగల ఎస్సీ,బీసీ స్మశాననిర్మానికి 10 లక్షలు మంజూరు చేశారు. గ్రామ సర్పంచ్ అల్లంపల్లి శిరీష ఈ స్మశాన నిర్మాణం చేపట్టారు. ఈ స్మశానం నలుపక్కల పూర్తిగా ఆక్రమణకు గురైందని గతంలో జరిగిన రెవెన్యూ సదస్సులో సర్పంచ్ అల్లంపల్లి శిరీష ఫిర్యాదు చేశారు. ఆ ఫిర్యాదు మేరకు రెవెన్యూ అధికారులు వీఆర్వో సూర్యనారాయణ, సచివాలయ సర్వేయర్ రమ్య సర్వే చేసి సరిహద్దులను నిర్ణయించారు. సర్వే పూర్తి చేసి సరిహద్దులు నిర్ణయించిన తరువాత సర్పంచ్ శిరీష స్మశానంలో ఏపుగా పెరిగిన పిచ్చి మొక్కలను పూర్తిగా నరికించి,నేలను చదును చేసి దహన వాటిక మరియు కాంపౌండ్ వాల్ నిర్మాణం చేపట్టారు. దాదాపు పది ఎస్సీ బీసీ వర్గాలకు చెందిన 10 ఉప కులాలు వరకు ఈ స్మశానాన్ని ఆశ్రయిస్తారు. ఇంత కాలానికి ఈ స్మశాన నిర్మాణానికి మోక్షం వచ్చిందని పలువురు కాలనీవాసులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. కూటమి ప్రభుత్వం వచ్చిన కేవలం 9 నెలలోనే మొత్తం గ్రామానికి దాదాపు 85 లక్షలు అభివృద్ధి పనులు పూర్తి చేసామని సర్పంచ్ శిరీష తెలియ జేశారు. మాకవరపాలెం మెయిన్ రోడ్డు మధ్యలో లైటింగ్ ఏర్పాటుకు స్పీకర్ గారి సహకారంతో ప్రతిపాదన పంపారు.

## గంజాయి కు సంబంధించిన సమాచారం టోల్ ఫ్రీ నంబరు 1972కు తెలియజేయాలి

### -జిల్లా కలెక్టరు విజయ కృష్ణన్-కఠిన చర్యలతో జిల్లాలో గంజాయి కట్టడి పోలీసు సూపరింటెండెంటు తుహిన్ సిన్హా



అనకాపల్లి ప్రతినిధి, ఏప్రిల్ 8, మేజర్ న్యూస్: గంజాయి కి సంబంధించిన సమాచారం తెలిస్తే టోల్ ఫ్రీ నంబరు 1972 కు సమాచారం అందించాలని, సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని జిల్లా కలెక్టరు విజయ కృష్ణన్ తెలిపారు. మంగళవారం కలెక్టరు కార్యాలయ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టరు వారి అధ్యక్షతన, జిల్లా పోలీసు సూపరింటెండెంటు తుహిన్ సిన్హా ఆధ్వర్యంలో పోలీస్, సెబ్, ఆర్.టి.సి, వైద్య ఆరోగ్య శాఖ, అటవీ శాఖ, కోస్ట్ గార్డ్, మెరైన్, జీఆర్పీ, మత్స్య శాఖల అధికారులతో జిల్లా స్థాయి నార్కో కోఆర్డినేషన్ సెంటర్ కమిటీ సమావేశం నిర్వహించారు. సమావేశంలో జిల్లా కలెక్టరు విజయ కృష్ణన్ మాట్లాడుతూ కమిటీలో గల శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి గంజాయి రవాణాను పూర్తిస్థాయిలో అరికట్టాలని తెలిపారు. పాఠశాలలు, కళాశాలలు, వసతిగృహాలలో సంబంధిత ప్రధానోపాధ్యాయులు, ప్రిన్సిపాల్స్, వార్డెన్స్ విద్యార్థులతో ఈగల్ క్లబ్ లు ఏర్పాటుచేయాలని తెలిపారు. పాఠశాలలు,కళాశాలల పరిసరప్రాంతాలలో ప్రత్యేక నిఘా పెట్టాలని సూచించారు. గంజాయి వినియోగం, అమ్మకాలు జరిగే సమాచారం వెంటనే తెలియజేయాలన్నారు. 1972 టోల్ ఫ్రీ నంబరుపై ప్రజలలో విస్తృత ప్రచారం కల్పించాలని, సమాచారం అందించిన వారి వివరాలు ఎవరికి తెలియదనే విషయంపై భరోసా కల్పించాలని, ఎక్కడైనా గంజాయికి సంబంధించిన కార్యకలాపాలు జరుగుతున్నట్లయితే అధికారులకు తెలియజేసేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. విమానాశ్రయాలు, పోర్టులలో దిగుమతులు, వచ్చే ప్రయాణీకలను తనిఖీ చేయ్యాలని, ప్రత్యేక నిఘా ఉంచాలని తెలిపారు. జిల్లా పోలీసు సూపరింటెండెంటు తుహిన్ సిన్హా మాట్లాడుతూ గంజాయి నిరోధానికి ప్రత్యేక ప్రణాళిక రూపొందించినట్లు తెలిపారు. పోలీసు, ఎక్సైజ్ శాఖలు తనిఖీలు నిర్వహించి రోజువారీగా కేసులు నమోదు చేస్తున్నట్లు తెలిపారు. తాటిపర్తి, కోనాం, డౌనూరు, భీమవరం మరియు శ్రీరాంపురం లలో శాశ్వత చెక్ పోస్ట్ లు, 38 వాహన తనిఖీ పాయింట్లు ఏర్పాటు చేయడం జరిగిందని నిరంతర నిఘా, సిసి కెమెరాలతో పర్యవేక్షణ చేయడం జరుగుతుందని, పటిష్టమైన నిఘా, తనిఖీలతో జిల్లా మీదుగా గంజాయి రవాణా అరికట్టగలిగినట్లు తెలిపారు. రైల్వేల ద్వారా ఎక్కువగా రవాణా జరుగుతున్నదని, ఏజెన్సీ ప్రాంతాలనుండి వచ్చే రైళ్లపై ప్రత్యేక నిఘా ఉంచాలని, అనుమానితులను తనిఖీచెయ్యాలని తెలిపారు. గంజాయి నిరోధానికి రూపొందించిన నెలరోజుల ప్రత్యేక ప్రణాళిక ప్రకారం మొదటి వారంలో పోలీసు, ఆరోగ్య మరియు సంక్షేమ శాఖల ద్వారా ప్రజలనుండి గంజాయికి సంబంధించిన సమాచారం సేకరించడం జరుగుతుందని, సేకరించిన సమాచారాన్ని రెండవవారంలో కేటగిరివారీగా క్రోడీకరించుకొవడం జరుగుతుందని, పాఠశాలలు, కళాశాలలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని, మూడవవారంలో గంజాయి కార్యకలాపాలపై ప్రత్యేక ఆపరేషన్లు నిర్వహణ, హై రిస్క్ ప్రాంతాలలో సిబ్బందిని, నిఘా పెంచడం జరుగుతుందని తెలిపారు. నాలుగవ వారంలో కమిటీలో గల సభ్యులతో సమావేశం ఏర్పాటుచేసి తీసుకున్న చర్యలపై సమీక్షించుకొని, తదుపరి తీసుకోవలసిన చర్యలపై అభిప్రాయాలు తీసుకొని అమలు చేయడం జరుగుతుందని తెలిపారు. ఎన్.టి.ఆర్. జిల్లా ఆసుపత్రి లో 15 బెడ్స్ తో రి-అడిక్షను సెంటరు ఏర్పాటు చేయడం జరిగిందని, దాని ద్వారా మత్తుకు అలవాటుపడినవారికి చికిత్స అందించడం జరుగుతుందన్నారు. జిల్లాలో ఈ సంవత్సరం ఇప్పటివరకు 42 కేసుల్లో 178 నిందితులను గుర్తించడం జరిగిందని, వీరిలో 132 మందిని అరెస్టు జరిగిందని, ఇద్దరిపై పి.డి.యాక్ట్ నమోదు ప్రక్రియ ప్రారంభించడం జరిగిందని, 3090 కేజీల గంజాయి, 53 వాహనాలు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. సమావేశం అనంతరం 1972 టోల్ ఫ్రీ నంబరుపై ప్రజలలో విస్తృత ప్రచారం కల్పించే ప్రచార పోస్టరు ను విడుదల చేసారు. ఈ సమావేశంలో అడిషనల్ ఎస్.పి. ఎం.దేవప్రసాద్, రెవిన్యూ డివిజనల్ అధికారులు వి.వి.రమణ, షేక్ ఆయిషా, ఎన్డిపిసి సెల్ ఇనస్పెక్టరు గఫూర్, జిల్లా సాంఘిక సంక్షేమ అధికారి కె. రాజేశ్వరి, డ్రగ్ కంట్రోల్ సహాయ సంచాలకులు ఎస్.విజయ కుమార్, జిల్లా వ్యవసాయ అధికారి బి.మోహనరావు, జిల్లా ప్రజారవాణాఅధికారి కె.పద్మావతి ఇతరశాఖల అధికారులు పాల్గొన్నారు

## 8 నెలల్లో రూ.20 కోట్లతో మునిసిపాలిటీ అభివృద్ధి

### నర్సీపట్నంలో రెండో రోజు 9 వర్కులకు శంకుస్థాపన చేసిన పద్మావతి



నర్సీపట్నం ఏప్రిల్ 8 మేజర్ న్యూస్: నర్సీపట్నం మునిసిపాలిటీ పరిధిలో రెండో రోజు శంకుస్థాపనలు జోరుగా కొనసాగాయి. ఈ కార్యక్రమంలో గౌరవ స్పీకర్ సతీమణి చింతకాయల పద్మావతి గారు పాల్గొన్నారు. శారద నగర్ 16వ వార్డులో రెండు వర్కులకు రూ.21.02 లక్షలు, బంగారు రాజు 21వ వార్డులో మూడు వర్కులకు రూ.10.09 లక్షలు, వెంకినాయుడుపేట 22వ వార్డులో ఒక వర్కుకు రూ.7.68 లక్షలు, బొంతు వీధి 23వ వార్డులో మూడు వర్కులకు రూ.21.52 లక్షలు కేటాయించి, మొత్తం తొమ్మిది వర్కులకు రూ.60.31 లక్షల విలువైన సిసి రోడ్లు, సైడ్ కాలువల అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. పద్మావతి గారిని మహిళలు పూల దండలు, హారతులతో ఘనంగా స్వాగతం పలికారు. వార్డుల సమస్యలను అడిగి తెలుసుకుంటూ, వాటిని పరిష్కరించేందుకు వెంటనే అధికారులకు సూచనలు ఇచ్చారు. మునిసిపాలిటీ అభివృద్ధిలో గత 8 నెలల్లో రూ.20 కోట్ల మేర పనులు చేపట్టిన ఘనత గౌరవ స్పీకర్ అయ్యన్నపాత్రుడు గారికే దక్కుతుందని పద్మావతి గారు తెలిపారు. అనుభవం ఉన్న నాయకుడు ఎలాంటి అభివృద్ధిని సాధించగలడో ప్రజలు ప్రత్యక్షంగా చూస్తున్నారని పేర్కొన్నారు. ఈరోజు శంకుస్థాపన చేసిన నాలుగు వార్డులకు 8 నెలలలో సుమారు రూ.1.38 కోట్లు గౌరవ సభాపతి అయ్యన్నపాత్రుడు గారు మంజూరు చేశారని వివరించారు. సార్వత్రిక ఎన్నికల ప్రచార సమయంలో తాము ప్రతి వార్డులో సమస్యలను నోట్స్ చేసి పెట్టుకున్నామని, ఇప్పుడు అవి పరిష్కార దశలోకి వచ్చాయని తెలిపారు. మున్సిపాలిటీని భారీ మెజారిటీతో గెలిపించిన ప్రజల ఋణం తీర్చుకోవడం తమ లక్ష్యమని, గత ప్రభుత్వంలా కేవలం శిలాఫలకాలకే పరిమితం కాకుండా, వచ్చే ఐదేళ్లలో పూర్తిస్థాయి అభివృద్ధి అందిస్తామని స్పష్టం చేశారు. గత పాలకులు అభివృద్ధిని విస్మరించి గౌరవ స్పీకర్ అయ్యన్నపాత్రుడు గారిని విమర్శించడానికే పరిమితమయ్యారని విమర్శించారు. గతంలో మున్సిపల్ కౌన్సిలర్‌గా గెలిచి నాలుగేళ్ల కాలంలో నర్సీపట్నంలోని ఏ వార్డులోనూ అభివృద్ధి పనులు చేయించలేకపోయామని ఆవేదన వ్యక్తం చేశారు. తమ కుటుంబం ప్రతి ఒక్కరు నర్సీపట్నం అభివృద్ధి కోసం కృషి చేస్తారని, రాబోయే నాలుగేళ్లలో మట్టి రోడ్డు లేకుండా చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో 16వ వార్డు ఇంచార్జ్ నాగేంద్ర రాజు, 21వ వార్డు ఇంచార్జ్ జెవి రాజ్‌కుమార్, 22వ వార్డు కౌన్సిలర్ పెదిరెడ్ల దివ్య, 23వ వార్డు కౌన్సిలర్ నేరెళ్ల చంద్రిక, టీడీపీ నాయకులు, కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులు, స్థానిక ప్రజలు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

## క్రీడాకారులకు బ్లాక్ బెల్ట్ సర్టిఫికెట్లు



**విజయనగరం టౌన్ , ఏప్రిల్ 8 , మేజర్ న్యూస్ :** ఇటీవల జరిగిన బ్లాక్ బెల్ట్ టెస్ట్ లో అర్హత పొందిన క్రీడాకారులకు హెూటల్ జి ఎస్ ఆర్ లో జరిగిన అభినందన కార్యక్రమంలో బ్లాక్ బెల్ట్ సర్టిఫికెట్లు మంగళవారం అందజేశారు . వి రోహిణి, చరిష్మా, కే నిత్య, డి ప్రియవల్లి, దేవన్ ఫస్ట్ డాన్ బ్లాక్ బెల్ట్ సాధించారు. వి కుషాల్, పి పునీత్ , ఎస్ సాత్విక్ , వై ముఖేష్, టీ సంకీర్తన, వి యశ్మిత, సూర్య, కే సాహిత్య సెకండ్ డాన్ బ్లాక్ బెల్ట్ కి అర్హత సాధించారు. జిల్లా తైక్వాండో అధ్యక్షులు గురాన అయ్యలు,రాష్ట్ర తైక్వాండ అసోసియేషన్ కార్యదర్శి సిహెచ్ వేణుగోపాలరావు, సత్య ఐ టి ఐ విద్యాసంస్థల కరస్పాండెంట్ అల్లు శ్రీకాంత్ క్రీడాకారులకు అభినందనలు తెలిపారు. భవిష్యత్తులో ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో డి ప్రసాద్, రాజేష్, కోచ్ యశస్విని పాల్గొన్నారు.

## జెడ్పీ సమావేశంలో జిల్లా సమస్యలపై ఎమ్మెల్యేలు మాట్లాడాలి:భీశెట్టి




**విజయనగరం టౌన్, ఏప్రిల్ 8, మేజర్ న్యూస్ :** విజయ నగరం జిల్లాలోని కీలకమైన ప్రజాసమస్యలపై జిల్లా లోని ఎమ్మెల్యేలు రేపు జరగనున్న జెడ్పీ సమావేశంలో చర్చ చెయ్యాలని జిల్లా పౌర వేదిక అధ్యక్షుడు భీశెట్టి బాబ్జి ప్రజాప్రతినిధులను కోరారు మంగళవారం పౌర వేదిక కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక నాలుగోసారి జెడ్పీ సమావేశం జరుగుతోందని జిల్లాలో ప్రజలకు అత్యంత అవసరంగా జిల్లా కి క్యాన్సర్ ఆసుపత్రికి అవసరమని,యువత కి ఉపాధి అవకాశాలు లేని పరిస్థితి నెలకొందని,విశాఖపట్నం వెళ్లే దారిలో జొన్నాడ వద్ద అనవసరంగా టోల్ గేట్ పెట్టి ప్రజలను దోచుకుంటున్నా ఎమ్మెల్యేలు, మంత్రి,ఇతర నాయకులు మౌనం వహించారని,మూతపడ్డ భీమసింగి సుగర్ ఫ్యాక్టరీ పై కనీసం చర్చ లేదని,జిల్లా లో రైతుల వద్ద నున్న మిగులు ధాన్యం ప్రభుత్వం కొనుగోలు చెయ్యలేదని,మొక్కజొన్న రైతులు తీవ్రంగా నష్టపోయారని, జిల్లా లో ఊహించని స్థాయిలో త్రాగు,సాగునీటి సమస్యలు ఉన్నాయని,జిల్లా కేంద్రంలో ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల లేదని,విచ్చలవిడిగా మద్యం అమ్మకాలు జరుగుతున్నాయని,జిల్లా కేంద్ర ఆసుపత్రి(జిజిహెచ్)లో,ఘోష ఆసుపత్రిలో రోగులకు, గర్భిణీ స్త్రీలకు మౌలిక సదుపాయాల లేక అల్లాడుతుంటే ఎమ్మెల్యేలకు,అధికారులకి కనీసం పట్టడం లేదని,పౌర వేదిక నుండి ఒక నివేదిక అంద చేసినా ఎవ్వరూ కనీసం పట్టించుకోకుండా ఉన్నారని, ఆవేదన వ్యక్తంచేశారు, ఇప్పటివరకూ జరిగిన మూడు జెడ్పీ సమావేశాలకు కొంతమంది ఎమ్మెల్యేలు డుమ్మా కొట్టారని,రేపు బుధవారం జరుగనున్న సమావేశంకి అందరూ హాజరై ప్రజా సమస్యల పరిస్కారానికి కృష్ణ చెయ్యాలని భీశెట్టి కోరారు,ఈ సమావేశంలో పౌర వేదిక ప్రధాన కార్యదర్శి జలంత్రి రామచంద్ర రాజు,కార్యదర్శి తుమ్మగంటి రాంమోహన్ రావు,త్యాడ ప్రసాదరావు పట్నాయక్, భీంపల్లి భాస్కరుడు తదితరులు పాల్గొన్నారు.

## 13న గురుకుల విద్యాలయ ప్రవేశ పరీక్షలు: రఘురాం నాయుడు



**పూసపాటిరేగ, ఏప్రిల్ 8, మేజర్ న్యూస్:** మండలంలోని కొప్పెర్ల బాలుర గురుకుల విద్యాలయంలో 5వ తరగతి ప్రవేశాలతో పాటు ఇంటర్మీడియట్లో చేరేందుకు ఈనెల 13న కుక్కర్లో గురుకుల విద్యాలయంలో ప్రవేశ పరీక్షలను నిర్వహించనున్నట్లు గురుకుల విద్యాలయ ప్రధాన ఆచార్యులు రఘురాం నాయుడు తెలిపారు. ఆరోజు నా ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు ఐదో తరగతిలో ప్రవేశాలకు పరీక్షను నిర్వహించగా, మధ్యాహ్నం రెండు గంటల నుంచి సాయంత్రం 4:30 గంటల వరకు ఇంటర్మీడియట్లో చేరేందుకు ప్రవేశ పరీక్షలను నిర్వహించేందుకు సన్నద్ధం చేసినట్లు ప్రధాన ఆచార్యులు తెలిపారు. ఆంగ్ల మాధ్యమంలో నాణ్యమైన విద్యాబాధంతోపాటు ప్రత్యేక వసతి గృహ సౌకర్యం కూడా అందుబాటులో ఉన్నట్లు స్పష్టం చేశారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకునేందుకు ప్రవేశ పరీక్షలకు హాజరు కావాలని ప్రధాన ఆచార్యులు రఘురాం నాయుడు ఓ ప్రకటనలో తెలిపారు.

## వంటగ్యాస్ ధరలు తక్షణమే తగ్గించాలి




**నెల్లిమర్ల, ఏప్రిల్ 8, మేజర్ న్యూస్:** వంట గ్యాస్ ధరలు తక్షణమే తగ్గించాలని సిపిఐ మండల కార్యదర్శి మొయిద పాపారావు కోరారు. నెల్లిమర్ల అమరవీరుల స్మారక భవనంలో మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. గ్యాస్ బండపై ఏకంగా రూ. 50 పెంచడం దారుణమన్నారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం ఎన్నికల ముందు ధరలు తగ్గిస్తానని చెప్పి అధికారం చేపట్టి అమాంతంగా పెంచడం దారుణమన్నారు. తక్షణమే పెంచిన గ్యాస్ ధరలను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. విలేకరుల సమావేశంలో పోలిపల్లి సూరి పాల్గొన్నారు.




## పాల డైరీ కేంద్రంతో టెక్కలి వలసలో అపారిశుద్ధ్యం

### వివిధ వ్యాధులతో గ్రామ ప్రజలు ఇబ్బందులు





**తెర్లాం ఏప్రిల్ 8 మేజర్ న్యూస్ :** పరిధిలోని పెరుమాలి పంచాయితీ మదుర గ్రామం టెక్కలి వలస గ్రామంలో అపార పారిశుద్ధ్య లోపం తో గ్రామంలో ప్రజలు వ్యాధుల బారిన బడి అల్లకల్లోలాలు అవుతున్నారు. అందుకు కారణం గ్రామంలో గల బసవ గిరీష్ కుమార్ పాలకేంద్రం నడుపుతూ తద్వారా వచ్చిన మలినం కాలువలకి వెళ్లడంతో కాలువల పరిశుభ్రత లేక అపార శుభ్రతకు లోనే ప్రజలు కొన్ని రకాల వ్యాధుల బారిన పడి కొట్టుమిట్టాడుతున్నామని తమ ఆందోళన వ్యక్తం చేశారు. గతంలో ఇదే విషయమై సంబంధిత అధికారులకు ఎన్నిసార్లు ఫిర్యాదులు చేసిన పాలకేంద్ర మార్పిడి గాని కాలువల పూడుకలు తీయడం కానీ లేకపోవడం అదే విధంగా కొంతమంది ఖాళీ స్థలాల్లో పశువుల శాలలుగా మార్చి పెంటకుప్పలు వేసుకుని తద్వారా రోగ పీడతలవుతున్నామని అధికార దృష్టికి తీసుకువెళ్లారు. అయినా అధికారులు చెల్లించడం లేదని పట్టించుకోవడం లేదని మా బాధలు ఎవరితో చెప్పుకోవాలని ఎస్సీ కుటుంబాల వారు ఓసి కుటుంబం వారు పత్రికా విలేకరి ఎదుట తమ ఆందోళన వ్యక్తం చేశారు కాజా సాంబమూర్తి అను నేను ఎన్ని ఆసుపత్రులు తిరిగినా ఎన్ని టెస్టులు చేయించుకున్న నీకు ఏ రోగము లేదు నీ ఇంటి దగ్గర ఉన్న కారువా చెత్త నుంచే నీకు ఆరోగ్యం చేరిందని డాక్టర్లు చెప్పారని విలేకరుల ఎదుట చెప్పి వాపోయాడు. అలాగే పాలకేంద్రం నడుపుతున్న వ్యక్తి ఫారెస్ట్ భూమిలో వేసుకున్నారని ఈ విషయమై సంబంధిత అధికారులకు ఫిర్యాదులు కూడా చేశామని కాజా సాంమూర్తి కాజా శ్రీనివాసరావు మన్మధ రావు పలువురు తమ ఆరోపణ చేశారు. గ్రామంలో తాగునీటికి ఎన్నో ఇబ్బందులు గురవుతున్న పట్టించుకోవడం లేదు కానీ కాలవలు చెత్తాచెదారాలు పేరుకుపోయి వ్యాధులకు మూలమైన కాలువల పరిశుభ్రతకు నోచుకోకపోవడం దురదృష్టకరమని వారి విలేకరుల ఎదుట మరల చెప్పి వాపోయారు .ఇదే విషయమే మండల పంచాయితీ విస్తరణ అధికారి ఆరు నీలిమ పరిశీలన నిమిత్తం మంగళవారం గ్రామానికి చేరుకొని వీధులు కాలువలు పాల కేంద్రాన్ని పరిశీలించారు. పాల కేంద్రం వలన అపారశుధ్యం అధికమవుతుందని దాని నిర్మూలనకు మీరే బాధ్యులని బసవ గిరీష్ కు ఆదేశించారు. ఇకమీదట మలినం లేకుండా ప్రజలకు ఇబ్బంది లేకుండా నడుపుకోవాలని సూచించారు అదేవిధంగా కాలువలు పూడుకులు తీయించి పెంచి ఆ చెత్తాచెదారాన్ని డంపింగ్ యార్డ్ కు తరలించే ఏర్పాటు చేయాలని పంచాయతీ కార్యదర్శి నీ ఆదేశిస్తూ సర్పంచ్ ప్రతినిధి సాగి అప్పల నరసింహరాజుకు సూచించారు

## పోషన్ అభియాన్ ద్వారా పోషణ్ పక్వాడ కార్యక్రమంపై అవగాహన



**బాడంగి, ఏప్రిల్ 8, మేజర్ న్యూస్:** బాడంగి మరియు తెర్లాం మండలం లో గల అంగన్వాడి కార్యకర్తలకు ప్రాజెక్ట్ పరిధిలో బాడంగి అంగనవాడి ప్రాజెక్టు కార్యాలయంలో మంగళవారం ఐసిడిఎస్ పిఓ కె రాజ్యలక్ష్మి ఆధ్వర్యంలో పోషన్ అభియాన్ ద్వారా పోషన్ పక్వాడ కార్యక్రమం పై అవగాహన కల్పించారుఈ సందర్భంగా ఆమె మొదటగా వెబేక్స్ లింక్ ద్వారా పోషన్ పక్షోత్సవం ప్రారంభోత్సవ కార్యక్రమం కార్యకర్తలకు ల్యాబ్ టాప్ లో చూపించడం జరిగింది నేటి నుండి ఈనెల 22వ తేదీ వరకు 15 రోజులపాటు ప్రతి ఒక్క అంగన్వాడీ కేంద్రంలో జరపబోయే కార్యక్రమాలను గురించి తెలియ పరిచారు . థీమ్ వైజ్ రోజువారి కార్యక్రమాలు మొదటి 1000 రోజుల (గర్భస్థ దశ నుండి రెండు సంవత్సరాల వయసు వరకు ) సంరక్షణ పై శ్రద్ధ వహించడం గురించి ప్రజలకు వివరించాలని పోషన్ ట్రాకర్ లో లబ్ధిదారులు స్వయంగా తమంతట తామే తమ పేర్లను నమోదు చేయించుకునే విధానం పట్ల ప్రచారం విలేజ్ లెవెల్లో చేయడం గురించి కమ్యూనిటీ ఆధారిత నిర్వహణ కార్యక్రమం ఒబేసిటీ పిల్లల గురించి పోషకాహార లోపం నివారించడంపై చర్చించటం పిల్లల్లో ఊబకాయాన్ని తగ్గించడానికి ఆరోగ్యకరమైన జీవనశైలి అలవాటు చేసుకునేలా చేయడం పై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఆమెతోపాటు బాడంగిమండలం సెక్టార్ సూపర్వైజర్లు ఏ శ్రీదేవి వైవి నాగమణి ఎస్.కె గౌరమ్మ తెర్లాం మండలం సూపర్వైజర్లు తదితరులు పాల్గొన్నారు

# విద్యుత్ సమస్యల పరిష్కారం కోసమే క్యాంప్ కోర్ట్

### -సమస్యలపై 1912కి కాల్ చేయండి
### తొగరం సెక్షన్ కార్యాలయం పరిధిలో వినియోగదారుల పరిష్కార న్యాయస్థానం




**ఆమదాలవలస రూరల్, ఏప్రిల్ 8, మేజర్ న్యూస్**

విద్యుత్ పై వినియోగదారులకు ఉన్న సమస్యలను పరిష్కరించేందుకు వినియోగదారుల పరిష్కార న్యాయ స్థానం ( క్యాంప్ కోర్ట్ ) కార్యక్రమాన్ని అమలు చేస్తున్నట్లు కన్స్యూమర్ గ్రీవెన్స్ ఫోరం చైర్మన్ బి.సత్యనారాయణ అన్నారు.ఆమదాలవలస మండలం తొగరాంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులకు విద్యుత్ వినియోగదారుల పరిష్కార న్యాయస్థానంపై మంగళవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యుత్ వినియోగదారుల సమస్యలను పరిష్కరిం చేందుకు క్యాంప్ కోర్ట్ ఉందనే విషయాన్ని ప్రజలకు అవగాహన కల్పించవలసిన బాధ్యత విద్యార్థులపై ఉందన్నారు. ఈ కార్యక్రమం గురించి ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించాలన్నారు. విద్యుత్ పై ఎటువంటి సమస్యలు ఉన్న టోల్ ఫ్రీ నెంబర్ 1912 కు కాల్ చేయాలని సూచించారు. క్యాంపు కోర్టు దృష్టికి వచ్చిన సమస్యను 60 రోజుల్లో పరిష్కరిస్తామని చెప్పారు. విద్యార్థులు విద్యుత్ ప్రమాదాలపై అప్రమత్తంగా, గ్రామాల్లోని ప్రజలను అప్రమత్తం చేయాలని సూచించారు. అనంతరం ఆమదాలవలస పట్టణంలో ఇండస్ట్రియల్ ఏరియా లో ఉన్న తొగరం సెక్షన్ కార్యాలయంలో విని యోగదారుల పరిష్కార న్యాయస్థానం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వినియోగదారుల నుంచి వినతులను స్వీకరించారు. ఈ ఏడాది 12 క్యాంప్ కోర్టులను ఏర్పాటు చేసి ప్రజల నుండి వినతులను స్వీకరించినట్లు తెలిపారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు ఈ క్యాంపు కోర్టు ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. శ్రీకాకుళం నుంచి ఏలూరు వరకు 11 జిల్లాల్లో క్యాంపు కోర్టులు ఏర్పాటు చేయడం జరుగు తుందన్నారు. వినియోగదారుడు కోర్టులు చుట్టూ తిరగవలసిన అవసరం లేకుండా వారి సమస్యను తక్షణమే పరిష్కరించేందుకు ఈ క్యాంప్ కోర్టులు దోహదపడతాయన్నారు. వీటిని విద్యుత్ వినియోగదారులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఏపీ ఈపీడీసీఎల్ పరిధిలో ఉన్న వినియోగదారులు సి జి ఆర్ ఎఫ్ కార్యాలయానికి నేరుగా ఫిర్యాదు చేయవచ్చునన్నారు. దీర్ఘకాలంగా పరిష్కారం కానీ విద్యుత్ సరఫరాలో అంతరాయాలు, మీటరు లోపాలు, సర్వీస్ లోపాలు, విద్యుత్ బిల్లులో తప్పులు తదితర సమస్యలపై సిజిఆర్ఎఫ్ కమిటీకి తెలియజేయవచ్చునని అన్నారు. కమిటీకి ఇప్పటి వరకు 8669 దరఖాస్తులు రాగా 8482 దరఖాస్తులను పరిష్కరించినట్లు తెలిపారు. ఇందులో వినియోగదారులకు సుమారు 15 లక్షల వరకు నష్టపరిహారాన్ని అందించినట్లు చెప్పారు. విద్యుత్ సమస్యలు ఉంటే వినియోగదారుడు తక్షణమే క్యాంప్ కోర్ట్ ను సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కన్స్యూమర్ గ్రీవెన్స్ ఫోరం ఫైనాన్స్ నెంబర్ సుబ్బారావు, టెక్నికల్ మెంబర్ సులేఖ రాణి, ఇండిపెండెంట్ మెంబర్ మురళీకృష్ణ, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సురేష్ కుమార్, డి ఈ ఈ బి. రవి కుమార్, రూరల్ ఏఈ రవికుమార్, లైన్ ఇన్స్పెక్టర్ రామారావు, లైన్మెన్లు, విద్యార్థులు పాల్గొన్నారు

# సామాన్యుల నడ్డి విరిచిన కేంద్రం

### వంటగ్యాస్, పెట్రోల్, డీజిల్ ధరలుపెంపు
### కూటమి ప్రభుత్వం ప్రజలకు ఏం సమాధానం చెబుతుంది
### పెంచిన ధరలు తక్షణమే ఉపసంహరించు కోవాలని సిపిఎం డిమాండ్




కొత్తూరు ఏప్రిల్ 08(మేజర్ న్యూస్) పేద , బడుగు , మధ్య తరగతి ప్రజల పై భారం మోపుతూ పెంచిన డీజిల్, పెట్రోల్, వంటగ్యాస్ ధరలు తక్షణమే ఉపసంహారించుకోవాలని సీపీయం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు సిర్ల ప్రసాదరావు డిమాండ్ చేశారు.అధిక ధరల తో నడ్డివిరుస్తున్న కేంద్రం పెట్రోల్, డీజిల్ పై రెండు, వినియోగదారుల సిలెండర్ పై 50రూపాయలు పెంచిందని, ఈ పెంపు ఉజ్వల్ పథకం పై ఇస్తున్న సిలండర్లకు వర్తిస్తుందని కేంంద్రం ప్రకటించడం దుర్మార్గమైన చర్యని ఆయన దుయ్యబట్టారు. కేంద్రం పెంపుదల పై సిపియం పార్టీ తీవ్రంగా వ్యతిరేకిస్తుందని అన్నారు. మోడీ అధికారం లోనికి రాకముందు 450రూపాయలు ఉన్న సిలెండర్ 900 వందల కు చేరుకొందని అన్నారు.అంతర్జాతీయ మార్కెట్ లో ముడి చమురు ధరలు నాలుగేళ్ళ కనిష్టానికి చేరుకొన్న వంట గ్యాస్, పెట్రోల్, డీజల్ ధరలు తగ్గడం లేదని అయనన్నారు. కేంద్రంలో డబుల్ ఇంజన్ పాలన అంటే ప్రజల పై పెనుభారం మోపడ మా అని ఏద్దేవా చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన ఉచిత గ్యాస్ పథకం పై భారం పడనున్నదని, కావున భారతీయ జనతా పార్టీ భాగస్వామ్య పార్టీలైన్ తెలుగుదేశం , జనసేన పార్టీలు కేంద్రం పై ఒత్తిడి తీసుకొని వచ్చి పెంచిన ధరలు ఉపసంహా రించుకొనేటట్లు ఒత్తిడి తీసుకొని రావాలని ఆయన అన్నారు.పెట్రోల్ డీజల్ ధరలు పెంపు వల్ల నిత్యావసర వస్తువులు ధరలు పెరిగే అవకాశం ఉందన్నారు. పెంచిన ధరలు ఉపసంహారణ కు రాష్ట్ర ప్రభుత్వం కేంద్రంపై ఒత్తిడి తీసుకొని రావాలని లేనట్లైతే ప్రజల ఐకమత్యం తో ప్రజా పోరాటాలు చేస్తామని ఆయన హెచ్చరించారు.

# అన్ని శాఖలు సమన్వయంతో పని చేస్తే అభివృద్ధి సాధ్యం: మంత్రి అచ్చెన్నాయుడు



శ్రీకాకుళం, ఏప్రిల్ 08, మేజర్ న్యూస్: అన్ని శాఖలు సమన్వయంతో పని చేస్తే అభివృద్ధి సాధ్యమవుతుందనీ తద్వారా రాష్ట్ర అభివృద్ధి చెందుతుందని అన్ని రంగాల్లో అగ్రగామిగా నిలబడుతుందని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చం నాయుడు అన్నారు. శ్రీకాకుళంలో జిల్లా పరిషత్ కార్యాలయంలో సర్వసభ్య సమావేశం మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు. మంత్రి మాట్లాడుతూ రాష్ట్రంలో రహదారులు అభివృద్ధి ప్రతి జిల్లాలో పూర్తిస్థాయిలో జరిగాయని గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా పనులు వేగవంతంగా జరుగుతున్నాయని సిసి రోడ్లు డ్రైనేజీ వ్యవస్థ మెరుగుపరిచామని అన్నారు. గత ప్రభుత్వంలో అన్ని శాఖల్లో నిధులు నీరుగారిపోయాయని, అభివృద్ధి చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఎన్నో ప్రయోసాలు పడవలసి వస్తుందనీ ఎన్ని ఇబ్బందికర పరిస్థితులు వచ్చిన వాటిని ఎదుర్కొని రాష్ట్ర అభివృద్ధికి ఎంతో కృషి చేస్తున్నామని తెలిపారు. ఈ సందర్భంగా శ్రీకాకుళం నియోజకవర్గ శాసనసభ్యులు గొండు శంకర్ మాట్లాడుతూ నియోజకవర్గంలో ఎన్నో సమస్యలు పరిష్కరించే దిశగా కృషి చేస్తున్నామని, ఇరిగేషన్ పనులు సిసి రోడ్ లు డ్రైనేజీ వ్యవస్థలు మరమ్మతులు చేయించామని కొత్తగా పనులు చేయించామని తెలిపారు. లిఫ్ట్ ఇరిగేషన్ పనులు దీర్ఘాలకు సమస్యలు పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని సభ ముఖంగా మంత్రికి తెలిపారు. లో గల అప్పటి ప్రభుత్వం షిఫ్ట్ చేసినట్లు సభ దృష్టికి తెచ్చారు అన్ని శాఖలను సమన్వయపరిచి సమస్యలను గుర్తించి పరిష్కరించే విధంగా చర్యలు చేపడుతున్నామని మరింత ముందుకు వెళ్లి నియోజకవర్గ అభివృద్ధికి నిధులు మంజూరు చేయించి అభివృద్ధి చేయగలుగుతున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీ చైర్ పర్సన్ పిరియా విజయసాయిరాజ్ , కలెక్టర్ , జిల్లా శాసన7 సభ్యులు, ఎంపీపి లు జడ్పిటిసిలు వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు






# ఉపాధి పనులు వద్ద టెంట్లు వేయాలి

మెలియాపుట్టి. ఏప్రిల్ 8. మేజర్ న్యూస్....

ఎండలు తీవ్రత దృశ్య ఉపాధి హామీ పనుల వద్ద టెంట్లు వేయాలని ఎంపీడీవో పీ .నరసింహ ప్రసాద్ అన్నారు. మంగళవారం మెలియాపుట్టి మండలం కోసమాల, పట్టుపురం గ్రామాలలో జరుగుతున్న ఉపాధి హామీ పనులను పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ వేతన దారులకు వడదెబ్బ తగలకుండా చల్లని సమయాలలో ఉపాధి పనులు అన్ని గ్రామ పంచాయతీల్లో చేయాలన్నారు. పని ప్రదేశంలో ప్రథమ చికిత్స కిట్లు , మంచినీరు అందుబాటులో ఉంచాలన్నారు. వేతన దారుల మస్టర్లను పరిశీలించారు. కొలతలు సక్రమంగా ఇచ్చి వేతన దారులతో రెండు పూటలు పనిచేయించి ప్రభుత్వం అందిస్తున్న గరిష్ట వేతనం అందేలా ఫీల్డ్ అసిస్టెంట్లు చూడాలన్నారు. ఆయనతోపాటు ఉపాధి ఏపీవో టి రవి, టి భాస్కరరావు , ఫీల్డ్ అసిస్టెంట్లు, మెట్లు,తదితరులు ఉన్నారుు

### గెట్ మీ పైలెటు 11 మంది
# ఐతమ్ విద్యార్ధుల ఎంపిక



టెక్కలి మేజర్ న్యూస్:08

ఆదిత్య ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ మేనేజ్మెంట్ ఇంజినీరింగ్ కళాశాలలో 2025 విద్యాసంవత్సరంలో ఎంబిఎ మరియు బిటెక్ కోర్సులను పూర్తిచేసిన 11 మంది విద్యార్దులు హైదరాబాదు కేంద్రంగా ఉన్న గెట్మీ ప్రైవేటు లిమిటెడ్ కంపెనీలో ఉద్యోగాల కోసం ఎంపికైనట్టు కళాశాల డైరెక్టర్ ప్రొఫెసర్ వి.వి.నాగేశ్వరరావు మంగళవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో తెలిపారు. వార్షిక వేతనంగా ఒక్కొక్కరికి రూ. 2.4 లక్షలను ఆ కంపెనీ చెల్లిస్తుందని డైరెక్టర్ పేర్కొన్నారు. ఐతమ్కు చెందిన ఎంబిఎ, బిటెక్ కోర్సుల విద్యార్థులు 11 మంది గెట్మేకు ఎంపికవడం పట్ల డైరెక్టర్ ప్రొఫెసర్వి.వి.నాగేశ్వరరావు, ప్రిన్సిపాల్ డాక్టర్ ఎ.ఎస్ .శ్రీనివాసరావు, హెచడిలు టిపిఒ డాక్టర్ ఎం.ఎన్.వి.ఎస్.ఎస్.కుమార్ తదితరులు విద్యార్దులను అభినందించారు.

# తెలుగుదేశం పార్టీ సభ్యత్వం కార్డులు



నందిగాం : సూర్య.ఎప్రిల్ 08.మేజర్ న్యూస్

నందిగాం మండలం పెద్ద తామరపల్లి గ్రామ పంచాయతీలో ఈరోజు ఉదయం తెలుగుదేశం పార్టీ సభ్యత్వం కార్డులును తెలుగుదేశం కార్యకర్తలకు స్థానిక నాయకులు అందించడం జరిగింది. ఈ సందర్భం గా సభ్యత్వానికి ఉన్న విశిష్టత ని, ప్రయోజనాలను తెలియజేసారు. ఈ కార్యక్రమంలో 57 బూత్ ఇంచార్జ్ పోలాకి. ఢిల్లేశ్వర్ రావు అలాగే 58 బూతు ఇంచార్జ్ బొచ్చు మల్లేశ్ మరియు కార్యకర్తలు బొమ్మాళి మురళి సీమ వెంకటరావు నీటి సంఘం ఉపాధ్యక్షులు తెంబూరు చంద్రశేఖర్ మరియు కార్యకర్తలు పాల్గొనడం జరిగినది.

# ఎన్ఎంఎంఎస్ పరీక్షలో ఉత్తీర్ణత సాధించిన సీరాపు హాసిని



**గరుగుబిల్లి, ఏప్రిల్ 8, మేజర్ న్యూస్:** కేంద్ర ప్రభుత్వం ఆర్థికంగా వెనుకబడిన, ప్రతిభావంతులైన విద్యార్థుల చదువు నిమిత్తం నేషనల్ మీన్స్ కం మెరిట్ స్కాలర్ షిప్ నకు (ఎన్ ఎం ఎం ఎస్) ఎంపిక నిమిత్తం నిర్వహిం చిన పరీక్షలో మండల పరిధిలోని రావివలస గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 8వతరగతి చదువుతున్న సీరాపు హాసిని ఉత్తీర్ణత సాధించింది. ఈమేరకు ఈ పరీక్షలో ఉత్తీర్ణత సాధించడంతో 9వ తరగతి నుంచి ఇంటర్మీడియట్ వరకు స్కాలర్ షిప్ ను అందజేయ నున్నారు. 9వ తరగతి నుంచి ఇంటర్మీడియట్ వరకు చదివే పేద విద్యార్థులను ప్రోత్సహించేందుకు ప్రతి సంవత్సరం స్కాలర్ షిప్ ను కేంద్ర ప్రభుత్వం అందజేస్తోంది. ఈస్కాలర్ షిప్ నకు ఎంపికైన విద్యార్థులకు నెలకు వెయ్యి రూపాయలు చొప్పున ఏడాదికి 12 వేల రూపాయలను అందజేయనున్నారు. 9వ తరగతి నుంచి ఇంటర్మీ డియట్ వరకు ఈ స్కాలర్షిప్ అంద జేయడం జరుగుతుంది. ఈమేరకు రావివలస గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 8వ తరగతి చదువు తున్న సీరాపు హాసిని ఇటీ వల నిర్వహించిన ఎన్.ఎం.ఎం.ఎస్ పరీక్షలో ఉత్తీర్ణత సాధించి స్కాలర్ షిప్ నకు ఎంపిక కావడం పట్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యా యులుతో పాటు, గ్రామానికి చెందిన గుంట్రెడ్డి రాంబాబు తదితరులు అభినందించారు.

# ఇంటి పన్ను వసూళ్లు ముమ్మరం చేయాలి



**రామభద్రపురం ఏప్రిల్ 8, మేజర్ న్యూస్:** గ్రామ పంచాయతీల్లో ఇళ్ల పన్నుల వసూళ్లు ముమ్మరం చేయాలని ఈవోపీఆర్డీ మరడ వెంకటరమణ సూచించారు. మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం ఆయన విలేఖర్లతో మాట్లాడారు. మండలంలోని 22 గ్రామ పంచాయతీల్లో రూ.46 లక్షల, 22వేల 698లు ఈ ఏడాది వసూళు చేయాలని, ఇప్పటి వరకు రూ.37లక్షల 67వేల 55లు వసూళు చేశామని తెలిపారు. ఈ నెల పదో తేదీలోగా ఇళ్ల పన్నుల వసూళ్లు పూర్తిచేయాలని తెలిపారు. అలాగే నాన్ట్యాక్స్ డిమాండ్ కింద రూ.60లక్షల 90వేల 447లు వసూళు చేయాలని తెలిపారు. అలాగే ఈ వేసవిలో నీటి ఎద్దడి నివారణకు అన్ని చర్యలు తీసుకోవాలని, ఏ పంచాయతీలో కూడా మంచినీటి సమస్య తలెత్తకుండా చర్యలు తీస ఎకోవాలన్నారు. అన్ని గ్రామ పంచాయతీల్లో పారిశుధ్య పనులు చేపట్టాలని తెలిపారు. ముఖ్యంగా కాలువలు శుభ్రం చేయడంతోపాటు ప్రతీరోజూ రక్షిత మంచినీటి పథకాల క్లీనింగ్, క్లోరినేషన్ కార్యక్రమాలు పెద్ద ఎత్తున చేపట్టాలని సూచించారు. అలాగే చెత్త నుంచి సంపద తయారీ కేంద్రాలపై కూడా దృష్టిసారించాలని కోరారు. గ్రామ పంచాయతీలో ఎటువంటి సవ ఎస్యలు తలెత్తకుండా చూడాలన్నారు.

## ఒకేసారి పన్నులు చెల్లించిన వారికి 5 శాతం రాయితీ: రామలక్ష్మి



**బొబ్బిలి ఏప్రిల్ 08: మేజర్ న్యూస్:** పురపాలక సంఘ కార్యాలయంలో కమిషనర్ వారి అధ్యక్షతన అన్ని సచివాలయాల వార్డు అడ్మిన్ సెక్రటరీలు, రెవెన్యూ ఇన్స్పెక్టర్ మరియు రెవెన్యూ ఆఫీసర్ వారితో ప్రభుత్వం వారు కల్పించిన 5% రిబేట్ పై మున్సిపల్ కమిషనర్ ఎల్. రామలక్ష్మి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఇప్పటి వరకు ఉన్న పన్ను ఏక మొత్తంలో చెల్లించిన వారికి ఈ రిబేట్ వర్తిస్తుందని ఈ సదవకాశాన్ని ప్రజలు యావన్మంది వినియోగించుకుని పన్నులు చెల్లించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సచివాలయం సిబ్బంది, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# గర్భిణీ స్త్రీలలో పెరుగుదలపై ఎల్లప్పుడూ పర్యవేక్షించాలి





**పార్వతీపురం, ఏప్రిల్ 8, మేజర్ న్యూస్:** గర్భిణీ స్త్రీలు పెరుగుదలపై అంగన్వాడి కార్యకర్తలు ఆరోగ్య సిబ్బంది ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని అంగన్వాడి సూపర్వైజర్ పి. బంగారమ్మ పేర్కొన్నారు. ఐసిడిఎస్ ప్రాజెక్ట్ అధికారి శ్రీనివాసరావు ఆదేశాల మేరకు మంగళవారం మండలంలోని పెదబొండపల్లి గ్రామంలో అవగాహన రాలి చేపట్టి అనంతరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చిన్నపిల్లలకు, గర్భిణీలకు అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గర్భిణీలకు చిన్నపిల్లలకు ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలన్నారు. అలాగే చిన్నపిల్లలకు రెండు సంవత్సరాల్లోపు గర్భిణీలకు పోషకాలతో కూడిన పౌష్టికాహారాన్ని అందించాలన్నారు. ఆరోగ్యపరంగా పర్యవేక్షణ జరిపి సమయానికి వ్యాధి నిరోధక టీకాలలో వేయించాలన్నారు. గర్భిణీలలో ప్రతినెల ఆసుపత్రికి తీసుకువెళ్లే ఆరోగ్యానికి సంబంధించిన పరీక్షలు చేయించాలన్నారు. అలాగే చిన్న పిల్లలను మట్టిలో తిరగకుండా పరిసరాల పరిశుభ్రత, వ్యక్తిగత పరిశుభ్రత పై వారికి అవగాహన కల్పించే నిజంగా చర్యలు చేపట్టాలన్నారు. చిన్నపిల్లలు కు పోషకాలతో కూడిన తల్లి పాలును అందజేయాలన్నారు. చిన్నపిల్లలు బరువు తగ్గకుండా ఎప్పటికప్పుడు తగు చర్యలు తీసుకోమన్నారు. గర్భిణీలకు అంగన్వాడి కేంద్రం ద్వారా అందజేస్తున్న పౌష్టిక ఆహారం పాలు, గుడ్లు, వేరుశెనగ చెక్కిలు, పప్పు, బెల్లం తో తయారు చేసే ఆహారపదార్థాలు బలమైనఆహారాన్నిఅందజేయాలన్నారు. ఐసిడిఎస్ ద్వారా రోజువారి కార్యక్రమాల్లో నుంచి ఏప్రిల్ 8వ తేదీ నుంచి 15వతేదీ వరకు రోజువారికార్యక్రమాలనుచేపడుతున్నామన్నారు ఈ కార్యక్రమంలో ప్రాజెక్ట్ అధికారి శ్రీనివాసరావు, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు గౌరీశ్వరి, పెదబండపల్లి, డోకిశీల రెండు సెక్టార్లు అంగన్వాడి కార్యకర్తలు ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు

# ఎంఎస్ఎన్ లాబ్స్ డ్రైవ్‌లో రాజా కళాశాల విద్యార్థుల ప్రతిభ



**బొబ్బిలి, ఏప్రిల్ 08: మేజర్ న్యూస్:** రాజా ఆర్ ఎస్ ఆర్ కె రంగారావు కళాశాల లో ఎంఎస్ఎన్ ల్యాబ్స్ వారు మంగళవారం నిర్వహించిన డ్రైవ్‌లో మొత్తం 56 మంది విద్యార్థులు హాజరయ్యారు. అందులో 22 మంది ఎంఎస్సీ విద్యార్థులు, 14 మంది బీఎస్సీ విద్యార్థులు, మరియు 2 మంది ఐటీఐ విద్యార్థులు ఎంపికయ్యారు. మొత్తం ఎంపికైన విద్యార్థుల సంఖ్య 38 గా కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ వీరేంద్ర కుమార్ తెలిపారు. ఈ డ్రైవ్ నిర్వహించడానికి ఎం ఎస్ ఎన్ లాబ్స్ నుండి హెచ్ ఆర్ శరత్ బాబు మరియు రమేష్ హాజరయ్యారు. ఈ డ్రైవ్ లో ఉద్యోగం సంపాదించుకొన్న విద్యార్థులకు మరియు సరైన తర్ఫీదు ఇచ్చిన ప్లేసెమెంట్ ఆఫీసర్ ఎన్ శరత్ కుమార్ కు మరియు కెమిస్ట్రీ డిపార్ట్మెంట్ స్టాఫ్ కు కళాశాల ఛైర్మన్ శ్రీ ఆర్ వి సుజయ్ కృష్ణ రంగారావు మరియు జాయింట్ సెక్రటరీ శ్రీ ఆర్ బదరి అభినందనలు తెలియచేసారు.

## కటిక అప్పలనాయుడు పార్థివ దేహాన్ని సందర్శించి, నివాళులు అర్పించిన ఎమ్మెల్యే బేబీనాయన



**బొబ్బిలి, ఏప్రిల్ 08: మేజర్ న్యూస్:** జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత, బాడంగి మండలం డొంకినవలస గ్రామానికి చెందిన కటిక అప్పల నాయుడు అనారోగ్యంతో మృతి చెందారు. తెలుగు భాషాభివృద్ధికి ఎంతగానో కృషి చేసిన అప్పలనాయుడు మాస్టారు మృతిపట్ల ఎమ్మెల్యే ఆర్.వీ.ఎస్.కే.కే.రంగారావు (బేబీ నాయన) సంతాపం వ్యక్తం చేశారు. మంగళవారం ఉదయం బొబ్బిలి వారి స్వగృహమందు అప్పలనాయుడు మాస్టారు పార్థివ దేహానికి నివాళులు అర్పించారు.

# ప్రజల ఆర్థిక పరిస్థితిని కృంగతీస్తున్న గ్యాస్ ధర బాదుడు: సీపీఎం




**బొబ్బిలి, ఏప్రిల్ 8: మేజర్ న్యూస్:** కేంద్రంలో మోడీ ప్రభుత్వం సామాన్యులపై మరో భారం మోపింది. గృహ అవసరాలకు వినియోగించే 14.2 కేజీల ఎల్పిజి సిలిండర్ పై 50/- రూపాయలు పెంచుతూ వినియోగదారులపై భారం మోపింది. పెంచిన గ్యాస్ ధరలను వెంటనే ఉపసంహరించుకోవాలని 30వ వార్డులో నిరసన తెలియజేస్తూ సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పి. శంకర్రావు పట్టణ సిపిఎం పార్టీ నాయకులు జి. శంకర్రావు జి. గౌరీ, ఎం పద్మ ప్రజలు డిమాండ్ చేశారు. ఇప్పటికే దేశంలో ప్రజల కొనుగోలు శక్తి పడిపోతున్న దశలో నిత్యవసరమైన గ్యాస్ ధర పెంచడం ప్రజల నెత్తిన బండవేయడమేనని అన్నారు. నిత్యావసర ధరలు, కరెంటు చార్జీలు, తోపాటు గ్యాస్ ధరలు పెరగడం వలన ప్రజలు తీవ్రమైన ఆర్థిక ఇబ్బందుల్లో కూరుకు పోతున్నారని అన్నారు. ప్రజల ఆదాయాలు రోజురోజుకీ దిగజారిపోతున్నాయని కార్మికుల వేతనాలు పెరగడం లేదని కూలి దొరక్క ప్రజలు పూటగడమే కష్టమవుతున్న పరిస్థితుల్లో మోడీ ప్రభుత్వం గ్యాస్ ధర పెంచడం దుర్మార్గమని అన్నారు. పెద్ద పెద్ద కార్పొరేట్లకు వేల, లక్షల కోట్లు రాయితీలు ఇస్తున్న ప్రభుత్వాలు సామాన్యులపై ధరల మోపడం ఇంతకంటే ప్రజా ద్రోహం ఇంకొకటి లేదని అన్నారు. తక్షణమే పెంచిన ధరలు ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు.

# ఆంధ్రప్రదేశ్, ఒడిషా ఎక్సైజ్ శాఖల సంయుక్త ప్రత్యేక దాడులు



**పార్వతీపురం, ఏప్రిల్ 8, మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్-ఒడిషా సరిహద్దు ప్రాంతాల్లో అక్రమ మద్యం తయారీ అక్రమ రవాణా గుట్టు రట్టు చేయడం కోసం, ఆంధ్రప్రదేశ్, ఒడిషా ఎక్సైజ్ శాఖలు సంయుక్తంగా నిర్వహించిన ప్రత్యేక దాడులు విజయవంతమయ్యాయి. ఈ ఆపరేషన్‌ను రాహుల్ దేవ్ శర్మ, డైరెక్టర్ ఆఫ్ ఎన్ఫోర్స్‌మెంట్ నిషాంత్ కుమార్, కమిషనర్ ఆఫ్ ఎక్సైజ్ నాయకత్వంలో అత్యధిక ప్రణాళికతో అమలు చేశారు. ఈ దాడులు ఆంధ్రప్రదేశ్-ఒడిషా సరిహద్దు ప్రాంతాల్లోని అత్యంత తీవ్రమైన అక్రమ మద్యం తయారీ కేంద్రాలపై నిర్వహించబడ్డాయి, ప్రత్యేకించి సులవ పెడిమ, కేరడా, వలవ, వనజా వంటి అటవీ ప్రాంతాల లోతుల్లో ఉన్న ప్రాంతాల్లో దాడుల ముఖ్య ఫలితాలు: 11,200 లీటర్ల ఫెర్మెంటెడ్ బెల్లం వాష్ (తిప్పగొడుగు) స్థానికంగా నాశనం చేయబడింది. ఇది అక్రమ మద్యం తయారీకి ప్రధాన ముడిసరుకుగా ఉపయోగపడుతోంది. 200 లీటర్ల ఐడీ మద్యం స్వాధీనం చేసుకోబడింది. అక్రమ మద్యం తయారీకి వినియోగిస్తున్న పలువటి ప్లాస్టిక్ డ్రమ్స్, బకెట్లు, ఫర్నేస్‌లు, గజానాలు, బెల్లం సామాగ్రి, ఫైర్‌వుడ్ మొదలైన పరికరాలు కూడా స్వాధీనం చేసుకున్నారు. దాడుల్లో కొంతమంది అనుమానితులను అదుపులోకి తీసుకున్నారు. వారిపై విచారణ కొనసాగుతోంది. బృందంలో పాల్గొన్న సిబ్బంది వివరాలు: ఆంధ్రప్రదేశ్ ఎక్సైజ్ శాఖ నుండి 54 మంది అధికారులు వీరిలో ఇంటెలిజెన్స్ విభాగం, ఎన్ఫోర్స్‌మెంట్ విభాగానికి చెందిన సీనియర్ ఇన్‌స్పెక్టర్లు, కానిస్టేబుళ్లు ఉన్నారు. ఒడిషా ఎక్సైజ్ శాఖ నుండి 15 మంది అధికారులు - వీరు మైదాన స్థాయిలో దాడులను సమన్వయం చేశారు. ఈ దాడులు అనేక రోజుల పాటు సేకరించిన గూఢచర్య సమాచారంపై ఆధారపడి పక్కా ప్రణాళికతో అమలు చేయబడ్డాయి. ఈ సంయుక్త ఆపరేషన్ రాష్ట్రాల మధ్య మద్యం అక్రమ రవాణా నిరోధానికి తీసుకున్న తొలిమెట్టు మాత్రమే.

**ఆపరేషన్లు కొనసాగిస్తాం: రాహుల్ దేవ్ శర్మ**

"ఇలాంటి ఆపరేషన్ల ద్వారా మద్యం అక్రమ వ్యాపారులకు గట్టి హెచ్చరిక ఇవ్వగలుగుతున్నాం. రెండు రాష్ట్రాల సమన్వయంతో ఇటువంటి ఆపరేషన్లు మరింత ఉద్ధటంగా కొనసాగిస్తాం.

**చర్యలు తీసుకుంటాం: నిషాంత్ కుమార్**

"ఇది ప్రజల ఆరోగ్యం సమాజ భద్రత కోసం తీసుకున్న నిష్కర్షాత్మక చర్య. అక్రమ మద్యం వల్ల కలిగే ప్రమాదాలను నివారించడానికి ప్రతి స్థాయిలో చర్యలు తీసుకుంటాం. ప్రజలు తమ గ్రామాల్లో లేదా పరిసర ప్రాంతాల్లో అక్రమ మద్యం తయారీ లేదా రవాణా జరుగుతున్నట్లయితే, వెంటనే స్థానిక ఎక్సైజ్ అధికారులకు లేదా పోలీసులకు సమాచారం ఇవ్వాలని ఎక్సైజ్ శాఖ విజ్ఞప్తి చేస్తోంది.

## ఉపాధి పనులు జరిగే ప్రదేశంలో కనీస సౌకర్యాలు కల్పించాలి



**గరుగుబిల్లి, ఏప్రిల్ 8, మేజర్ న్యూస్:** మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనుల్లో పాల్గొంటున్న వేతన దారులకు కనీస వేతనం అందాలని మండల పరిషత్ అభివృద్ధి అధికారి జి పైడితల్లి అన్నారు. మండల పరిధిలోని సంతోష పురం గ్రామంలో చేపడుతున్న మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనులను మంగళవారం పరిశీలించారు. ఈసందర్భంగా పనుల్లో పాల్గొంటున్న వేతనదారులకు సంబంధించిన మస్టర్లను ఎంపీడీవో పైడితల్లి పరిశీలించిన అనంతరం తగు సూచనలు,సలహాలు అందజేశారు. అనంతరం ఎంపీ డీవో పైడితల్లి మాట్లాడుతూ పనులు జరుగుతున్న ప్రదేశాలలో ముందుగా సంబంధిత ఉపాధి హామీ పథకం అధికారులు కొలతలు ఇవ్వాలని పేర్కొన్నారు. కనీస వేతనం ప్రతి ఒక్కరికి అందా లని,ఈమేరకు ఉపాధి హామీ పథకం సిబ్బంది వేతనదారులకు అవగా హన కల్పించాలని ఆదేశించారు. ప్రస్తుతం ఉష్ణోగ్రతలు పెరుగుతున్న నేపథ్యంలో పనిచేసే చోట నీడ ఉండే విధం గాను, త్రాగునీటి సౌకర్యం కల్పించాలని తెలిపారు. ఈపరిశీల నలో ఉపాధి హామీ పథకం క్షేత్ర సహా యకులు గాడి వెంకటనాయుడు ఉన్నారు.

## గ్యాస్ ధరలను తగ్గించాలి



**సీతానగరం ఏప్రిల్ 8 మేజర్ న్యూస్:** బుడ్డిపేటలో మహిళలు మోడీ పెంచిన గ్యాస్ ధరలను తగ్గించాలని నెత్తిపై గ్యాస్ బండను పెట్టుకుని నిరసన తెలిపారు. సిపిఎం మండల నాయకులు జి.వెంకటరమణ మాట్లాడుతూ కేంద్రంలో మోడీ తన కార్పొరేట్ మిత్రులకు లాభం చేకూర్చేందుకు ప్రజలపై గ్యాస్, పెట్రోల్, డీజిల్ ధరలు పెంచి భారాలను మోపడం సభ కాదని, అంతర్జాతీయంగా క్రూడ్ ఆయిల్ ధరలు తగ్గిన కూడా మనదేశంలో గ్యాస్ పెట్రోల్ ధరలు పెరగడం విడ్డూరంగా ఉందని వాపోయారు. ఈ కార్యక్రమంలో మహిళలు జి.మాలతి, ఎం సత్తెమ్మ, నీలాపు లక్ష్మి, పిరిడి గంగమ్మ, బి అప్పయ్యమ్మ పాల్గొన్నారు.

## 13న గురుకులంలో 5వ తరగతి, ఇంటర్మీడియట్‌లో ప్రవేశ పరీక్ష

**బాడంగి, ఏప్రిల్ 8, మేజర్ న్యూస్:** ఈ నెల 13వ తేదీ న బాడంగి అంబేద్కర్ గురుకులం లో 5 వ తరగతి మరియు ఇంటర్మీడియట్ లో ప్రవేశ పరీక్ష నిర్వహించు చున్నట్లు ప్రిన్సిపల్ కె. ఎమ్. పి. నారాయణ రావు అన్నారు మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ 5 వ తరగతి కోసం 154 మంది మరియు ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం కోసం 206 మంది ఈ కేంద్రం లో పరీక్ష వ్రాయబోతున్నారు అని ఆ రోజు ఉదయం 5 వ తరగతి విద్యార్థులకు ప్రవేశం కోసం 10 గంటలునుండి మధ్యాహ్నం 12 గంటలు వరకు ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం ప్రవేశం కొరకు 2 గంటలునుండి మధ్యాహ్నం 4.30 నిమిషములవరకు పరీక్ష జరుగుతుందని ప్రశ్న పత్రం ఆబ్జెక్టివ్ విదనం లో ఉంటుందని. 5 వ తరగతి లో ప్రవేశ పరీక్ష 50 మార్కులుకుగాను నాలుగో తరగతి సిలబస్ నుండి తెలుగు, ఆంగ్లం,గణితం,ఈ వి ఎస్ నుండి ప్రశ్నలు ఇస్తున్నారు. అని ఆయన అన్నారు ఇంటర్మీడియట్ లో ప్రవేశ పరీక్ష కొరకు 10 వ తరగతి స్దాయిలో గణితం,ఫిజికల్ సైన్స్ ,బయాలజీ,సామాజిక అధ్యయానాలు,ఆంగ్లం,లాజికల్ రీజనింగ్ నుండి 100 మార్కుల ప్రశ్నాపత్రం ఉంటుంది అని శాఖ వర్గాలు తెలిపారు. ఈ పరీక్ష ఓ ఎం ఆర్ షీట్ విధానం లో తెలుగు ఆంగ్లం మధ్యమంలో ఉంటుందని 5 వ తరగతి హాల్ టిక్కెట్స్ నకు మరియు ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం ప్రవేశ పరీక్ష హాల్ టిక్కెట్స్ http:apbragcet.apcfss.in వెబ్ సైట్ నందు హాల్ టిక్కెట్స్ డౌన్లోడ్ చేసుకొని పరీక్ష కేంద్రం నకు గంట ముందు హాజరు కావాలి అని ఆయన అన్నారు.

## రేగిడి పాఠశాలలో పరిణామాలపై సమగ్ర విచారణ జరపాలి



**గుమ్మలక్ష్మీ పురం, ఏప్రిల్ 8 (మేజర్ న్యూస్):** గుమ్మలక్ష్మి పురం మండలం, రేగిడి గిరిజన సంక్షేమ బాలికల ఆశ్రమ పాఠశాలలో వైద్యం పేరిట పురుష ఉపాధ్యాయులు గిరిజన బాలికలను బయటకు, ప్రైవేట్ ఆసుపత్రికి,ఆర్ ఎం పి డాక్టర్స్ వద్దకు తీసుకుని వెళ్లారన్న ఆరోపణల పై సమగ్ర విచారణ జరిపించాలని గిరిజన సంక్షేమ సంఘం ఉత్తరాంధ్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు తాడంగి సాయిబాబు, పాలక రంజిత్ కుమార్ లు డిమాండ్ చేసారు. ఈ మేరకు మంగళవారం ఒక ప్రకటన విడుదల చేసారు. బాలికల పాఠశాలల్లో పురుష ఉపాధ్యాయులను నియమించడమే అనేక సమస్యలకు కారణం అని వివరించారు. రేగిడి బాలికల గిరిజన ఆశ్రమ పాఠశాలలో మహిళా ఉపాధ్యాయులు, మహిళా డెప్యూటీ మెట్రీన్ ఉండగా పురుష ఉపాధ్యాయులు బాలికలను వైద్యం పేరిట బయటకు ఎందుకు తీసుకెళ్లారని వారు ప్రశ్నించారు. అసలు ప్రైవేట్ ఆసుపత్రికి?ఆర్ ఎం పి డాక్టర్స్ వద్దకు ఎందుకు తీసుకెళ్లారు? అనే కోణంలో విచారణ చేయాలని డిమాండ్ చేసారు. ఈ సమాచారం పై మహిళా అధికారులు విచారణ చేయాలని డిమాండ్ చేసారు. విచారణ సమయంలో పురుష ఉపాధ్యాయులు పాఠశాలలో లేకుండా విచారణ జరపాలని, అప్పుడే పాఠశాలలో ఏం జరిగిందో వాస్తవాలు వెలుగు లోకి వస్తాయని అన్నారు. గిరిజన బాలికలను వైద్యం పేరిట బయటకు తీసుకెళ్లే టప్పుడు తల్లి, తండ్రులకు సమాచారం ఇచ్చారా లేదా? అనే కోణంలో కూడా విచారణ జరపాలని అన్నారు. ఈ విషయం ఇప్పటికే కొంతమంది పాత్రికేయులు గిరిజన సంక్షేమ డిడి దృష్టికి తీసుకుని వెళ్లారని, మాకు తెలిసిందని వివరించారు.

## భారత రాజ్యాంగాన్ని కాపాడుకుందాం




**గుమ్మలక్ష్మీపురం, ఏప్రిల్ 8 (మేజర్ న్యూస్):** బీజేపీ నుండి దేశ రాజ్యాంగాన్ని, ప్రజా ఉద్యమాలద్వారా కాపాడుకుందాం అని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి తోట జీవన్న పిలుపు నిచ్చారు. గుమ్మ లక్ష్మి పురం లో సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో కేంద్ర బీజేపీ ప్రభుత్వ విధానాలపై విస్తృత ప్రచారాని మంగళవారం నిర్వహించారు. మార్చి 23నుండి భగత్ సింగ్ వర్ధంతి రోజునుండి ఏప్రిల్ 14అంబేద్కర్ జయంతి వరకు దేశ వ్యాప్తంగా సిపిఐ రాజకీయ ప్రచార కార్యక్రమం లో భాగముగా సంతలో కార్యక్రమం నిర్వహించడం జరిగిందన్నారు. నరేంద్ర మోదీ మూడవ సారి అధికారం లోకి వచ్చిన తర్వాత భారత రాజ్యాంగాన్ని ఫథకం ప్రకారం నిర్వీర్యం చేయడం జరుగుతుందనీ, నిరుద్యోగ సమస్యను పరిష్కరించకుండా, పెరిగిన నిత్యావసర వస్తువుల ధరలు తగ్గించకుండా, రైతు పండించిన పంటకు మద్దతు ఇవ్వకుండా, దేశంలో మత ఉన్మాదం రేగొట్టి ప్రయత్నం నిరంతరం జరుగుతుందన్నారు. రాష్ట్రాలు హక్కులను హరిస్తూ, ఎన్నికల సంఘాన్ని నిర్వీర్యం చేయడం జరుగుతుంది, దేశ ప్రజల మౌలిక సమస్యలు పరిష్కరించకుండా, దేశ సంపదను, సహజ వనరులను కార్పొరేట్లకు అప్పాజెప్పడం జరుగుతుందన్నారు. కేంద్ర బీజేపీ ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలపై సిపిఐ ఆధ్వర్యంలో సమరశీల పోరాటాలు నిర్వహించబోతున్నామని అన్నారు. ఈ కార్యక్రమం లో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు గరుగుబిల్లి సూరయ్య, కుండంగి లింగరాజు, సమితి సభ్యులు మండంగి సింగన్న తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ స్థలాలు కబ్జా చేశామని నిరూపించండి



**పార్వతీపురం, ఏప్రిల్ 8, మేజర్ న్యూస్ :** మేము ప్రభుత్వ స్థలాలను, ఖాళీ స్థలాలను కబ్జా చేసామని కొంతమంది మాపై ఆరోపణలు చేశారు. వీటి నిరూపణకు మంగళవారం మున్సిపల్ కార్యాలయానికి వాళ్లను రమ్మన్నామని, ఎందుకు రాలేదని టి డి పి కౌన్సిల్ సభ్యులు ఏద్దేవా చేశారు. ఇటీవల టిడిపిలో చేరిన కౌన్సిల్ సభ్యులు ప్రశ్నించారు. మంగళవారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో వారు విలేకరులతో మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ సిద్ధాంతాలు, చేసిన అభివృద్ధి కార్యక్రమాలు చూసి మేము వైసీపీ నుంచి టిడిపిలో చేరామని, దీన్ని వార్వలేక కొంత మంది మాపై అవినీతి, అక్రమాలను అంటగడుతున్నారని, ఇది సరైన పద్ధతి కాదన్నారు. నిజంగా మేము కబ్జాలు, ఆక్రమణలు చేసినట్లయితే దీన్ని నిరూపించడానికి ఈరోజు ఉదయం 11 గంటలకు మున్సిపల్ కార్యాలయానికి వాళ్లను రమ్మన్నామని, అయితే ఇంతవరకు వాళ్లు ఎందుకు రాలేదని ప్రశ్నించారు. మేమంతా మా వార్డులను అభివృద్ధి చేయడానికి తెలుగుదేశం పార్టీలో చేరామని, అభివృద్ధి టీడీపీ పార్టీ వల్లే జరుగుతుందని అన్నారు. వాస్తవాలు తెలియకుండా మాపై ఆరోపణలు చేస్తే సహించేది లేదన్నారు. మేమంతా పార్వతీపురం ఎమ్మెల్యే బోనెల విజయచంద్ర అడుగుజాడల్లో నడుచుకుంటామని అన్నారు. ఈ సమావేశంలో పార్వతిపురం మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ బెలగా జయప్రకాష్ నారాయణ (జయబాబు), టిడిపి పట్టణ అధ్యక్షులు గుంట్రెడ్డి రవికుమార్, కౌన్సిల్ సభ్యులు కోరాడ నారాయణరావు, మంత్రి రవికుమార్, రణభేరి చిన్నం నాయుడు, బొచ్చ ఆనందరావు, బడే గౌరు నాయుడు , టి.వెంకటరావు, కో ఆప్షన్ సభ్యులు ఎం.వెంకటరావు తదితరులు పాల్గొన్నారు.

## నీటి తొట్టెల నిర్మాణాలు వేగవంతం చేయాలి



**గరుగుబిల్లి, ఏప్రిల్ 8, మేజర్ న్యూస్:** పశువుల నీటి తొట్టెల నిర్మాణాలు వేగవంతం చేయాలని మండల పరిషత్ అభివృద్ధి అధికారిని జి పైడితల్లి వెల్లడించారు. మండల పరిధిలోని గొట్టివలస గ్రామంలో నిర్మాణం చేపడుతున్న పశువుల నీటి తొట్టెల నిర్మాణాలను మంగళ వారం పరిశీలించారు. అనంతరం ఎంపీడీవో పైడితల్లి మాట్లాడుతూ మండల పరిధిలోని 25 గ్రామ పంచా యతీల్లో ప్రస్తుత వేసవికాలంలో పశువులకు త్రాగునీటి నిమిత్తం నీటి తొట్టెలను నిర్మాణం చేపట్టడం జరు గుతుందని పేర్కొన్నారు. ప్రస్తుత వేసవికాలంలో పశువులకు త్రాగు నీరు అందుబాటులో ఉండేందుకు వీలుగా నిర్మాణం చేపడుతున్న తాగునీటి తొట్టెల నిర్మాణాలకు సంబంధించి నాణ్యత విషయంలో రాజీ పడవద్దని స్పష్టం చేశారు. ఇంతవరకు త్రాగునీటి తొట్టెల నిర్మాణాలు ప్రారంభించని గ్రామ పంచాయతీల్లో తక్షణమే నీటి తొట్టెల నిర్మాణాలను ప్రారంభించాలని ఎంపీడీవో పైడితల్లి పేర్కొన్నారు. ఈ పరిశీలనలో క్షేత్ర సహాయకులు నల్ల సూర్యనారాయణ ఉన్నారు.

## ఎన్ఆర్జీఎస్ పనులను పరిశీలించిన డీఈ



**సీతానగరం ఏప్రిల్ 8 మేజర్ న్యూస్:** మండలంలోని గుచ్చిమి .కాశీ పేట .పణుకు పేట .అంటి పేట. లచ్చయ్య పేట గ్రామాల్లో యమ్ జి ఎన్ ఆర్ జి యస్ 2024బి25 ఆర్థిక సంవత్సరం నిధులు తో జరుగుతున్న సిసి రోడ్లు ను,బర్లి గ్రౌండు, పనులను క్వాలిటీ కంట్రోల్ డిఈఈ బి లక్ష్మణరావు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం నిర్ధిశించిన నిభందనలు నాణ్యత ప్రమాణాలు పాటించి పనులు చేయాలని అన్నారు. ఈకార్యక్రమంలో జేఈ జి చంద్రమౌళి,టెక్నికల్ అసిస్టెంట్ త్రినాథరావు, ఇంజినీరింగ్ అసిస్టెంట్ లు పాల్గొన్నారు.

## తామరఖండి పెద్దమ్మతల్లి గ్రామ దేవతను దర్శించుకొన్న ఎమ్మెల్యే విజయచంద్ర



**సీతానగరం, ఏప్రిల్ 8 మేజర్ న్యూస్:** మండలంలోని తామరఖండి పెద్దమ్మతల్లి గ్రామ దేవతను ఎమ్మెల్యే విజయచంద్ర మంగళవారం దర్శించుకున్నారు. ఈ గ్రామ దేవత పండగ సంద ర్భంగా అమ్మవారి ఘటాలను సందర్శించి, వాటిలో పండ్లు, పుష్పాలు సమర్పించి పూజలు చేశారు. ఈ సందర్భంగా గ్రామ పెద్దలు, తెదేపా కార్యకర్తలతో మాట్లాడారు. ఈయన వెంట తెదేపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఉపాధి కూలీ కుటుంబానికి రూ.10 లక్షలు ఇవ్వాలి



**సీతానగరం, ఏప్రిల్ 8 మేజర్ న్యూస్:** ఉపాధి పనులకు వెళ్లి వడదెబ్బకు గురైన జీవములస మండలం గంగ భద్ర పంచాయతీ గ్రామానికి చెందిన పల్లా సీతమ్మ కుటుంబానికి ప్రభుత్వం 10 లక్షలు ఇవ్వాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు రెడ్డి ఈశ్వరరావు ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు ఎండలో తీవ్రతకంగా ఉండడం వలన రెండు కోట పని విధానంతో ఉపాధి కూలీలు వడదెబ్బకు గురై చనిపోతున్నారని ఉపాధి జిల్లా అధికారులు గాని మండల స్థాయి అధికారులు కానీ పని ప్రదేశాలలో ఎటువంటి కనీస సౌకర్యాలు లేకుండా టెంట్లు గాని మంచినీరు సౌకర్యం గాని కల్పించడం లేదన్నారు ఉపాధి హామీ వేతలదారులు ఎండల్లో పని చేస్తూ వడదెబ్బకు గురై చనిపోతున్నారని దీనిపై తక్షణమే ప్రభుత్వం స్పందించి సదుపాయాలు కనిపించాలని అలాగే ఒకవేళ ఉపాధి హామీలో పనిచేస్తూ వడదెబ్బకు గురై చనిపోయిన కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలని పని ప్రదేశాలలో కనీస సౌకర్యాలు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.




## ప్రతి వసతి గృహంలో సీసీ కెమెరాలు ఉండాలి

### జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్



**పార్వతీపురం, ఏప్రిల్ 8, మేజర్ న్యూస్ :** జిల్లాలోని ప్రతి వసతి గృహంలో నెల రోజుల్లోగా సీసీ కెమెరాలను ఏర్పాటుచేయాలని, తద్వారా విద్యార్థుల నడవడికలను గమనించాలని జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్ వసతి గృహ సంక్షేమాధికారులను ఆదేశించారు. వసతి గృహంలో చదివే విద్యార్థులకు క్రమశిక్షణ ముఖ్యమని, ఆ దిశగా విద్యార్థులకు విద్యతో పాటు క్రమశిక్షణ, విద్యాబుద్ధులు నేర్పాలని కలెక్టర్ వివరించారు. సీసీ కెమెరాల్లో రికార్డు అయిన పుటేజీలను ప్రతి నెలా బ్యాకప్ చేయాలని, సీసీ కెమెరాలు నిరంతరం పనిచేసేలా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేసారు. వసతి గృహంలో చేరిన నాటి నుంచి విద్యాభ్యాసం ముగిసి బయటకు వెళ్లే వరకు విద్యార్థుల బాగోగులను చూడాల్సిన బాధ్యత సంబంధిత హెచ్ డబ్ల్యు.ఓలదేనని కలెక్టర్ తేల్చిచెప్పారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆశావహ జిల్లాగా పార్వతీపురం ఎంపిక కాబడిందని, కావున ఇక్కడ వసతి గృహాల్లో చదివే విద్యార్థుల ఆరోగ్య ప్రమాణాలు మరింత మెరుగ్గా ఉండాలని సూచించారు. కుటుంబం లోని పిల్లల మాదిరిగా వసతి గృహ విద్యార్థులను ఆదరించాలని హితవు పలికారు. వసతి గృహాల్లో విద్యార్థులు చేరిన నాటి నుంచి ఆ విద్యార్థికి ప్రతి నెలా వైద్య పరీక్షలు నిర్వహించి, ఆరోగ్య వివరాలను నమోదుచేస్తూ రికార్డును నిర్వహించాలని అన్నారు. అదేవిధంగా విద్యార్థులకు పరీక్షలు జరిపే వైద్యులు, సిబ్బందితో తత్సంబంధాలు కలిగి ఉండాలని పేర్కొన్నారు. విద్యార్థులకు చిన్న పాటి జ్వరం వచ్చినా నిర్లక్ష్యం చేయకుండా తక్షణమే వైద్యుని సంప్రదించి, సరైన వైద్య సదుపాయాన్ని అందించాలని సూచించారు. ముఖ్యంగా బాలికల పట్ల మరింత ప్రత్యేక శ్రద్ధను కనబరచాలని, ప్రతి నెలా వారికి అనీమియా పరీక్షలు నిర్వహించి 11 శాతం కంటే అధికంగా హిమోగ్లోబిన్ ఉండేలా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. ప్రతి బాలికకు గుడ్ టచ్, బ్యాడ్ టచ్ పట్ల అవగాహన కల్పించి, అటువంటివి జరగకుండా చూడాలని చెప్పారు. ప్రతి బాలికల వసతి గృహంలో షీ కంప్లైంట్ బాక్సులను నిర్వహించాలని, ఉపాధ్యాయులు అసభ్యంగా ప్రవర్తించినట్లు పిర్యాదులు వస్తే కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హెచ్చరించారు. విద్యార్థులు బాగా చదువుకునేందుకు ఆహ్లాదకర వాతావరణాన్ని కల్పించాలని, ఇందుకు వసతి గృహ గదులను, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచేలా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని అన్నారు.

ఈ సమావేశంలో జిల్లా సాంఘిక సంక్షేమ శాఖాధికారి ఎండి.గయాజుద్దీన్, దివ్యాంగుల సంక్షేమ శాఖాధికారి కె. కవిత, గిరిజన సంక్షేమ శాఖాధికారి ఆర్.కృష్ణవేణి, ఉమ్మడి జిల్లాల ఎస్సీ కార్పొరేషన్ ఈడీ వెంకటేశ్వరరావు, బీసీ సంక్షేమ శాఖాధికారి ఇ.అప్పన్న, సమగ్ర శిక్ష అదనపు పథక సమన్వయ అధికారి ఆర్.తేజేశ్వరరావు, ఎస్సీ,ఎస్టీ, బీసీ మరియు ఇతర సంక్షేమ వసతి గృహాల సంక్షేమాధి కారులు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామస్థాయి కమిటీల ద్వారా జీడి పిక్కలు కొనుగోలు: ఐటీడీఏ పీవో



**పార్వతీపురం, ఏప్రిల్ 8, మేజర్ న్యూస్ :** గ్రామస్థాయి కమిటీల ద్వారా జీడి పిక్కలను కొనుగోలు చేయాలని పార్వతీపురం ఐటీడిఏ ప్రాజెక్ట్ అధికారి అశుతోష్ శ్రీవాస్తవ ఆదేశించారు. మంగళవారం తన కార్యాలయంలో జీడి పిక్కలు కొనుగోళ్లపై సమీక్షా సమావేశాన్ని పీఓ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జీడి పిక్కలను కొనుగోళ్లకు సంబంధించి ఎనిమిది మండలాల్లో 20 గ్రామ స్థాయి కమిటీలను ఏర్పాటుచేసి, వాటి ద్వారా కొనుగోళ్లను చేపట్టాలని తెలిపారు. ఇందుకు సంబంధించి ఈ నెల 9వ తేదీన సిబ్బందికి జీడి కొనుగోళ్ల యాప్ గురించి శిక్షణ ఇవ్వనున్నట్లు చెప్పారు. అలాగే ఈ నెల 10, 11వ తేదీల్లో రస్తాకుంటుబాయిలో 8 మండలాల విలేజ్ లెవెల్ కమిటీ సభ్యులకు కృషి విజ్ఞాన కేంద్రం శిక్షణ ఇస్తారని అన్నారు. జీడి పిక్కలను కొనుగోలు చేసే సమయంలో నాణ్యమైన జీడిని మాత్రమే కొనుగోలు చేయాలనిపిఓఆదేశించారు. ఈసమావేశంలో జిల్లా వ్యవసాయ అధికారి కె.రాబర్ట్ పాల్, జిల్లాగ్రామీణాభివృద్ధి సంస్థ పీడీ సుధారాణి, వెలుగు ఏపీడి వై. సత్యం నాయుడు,ఐటీడిఏ ఏపీఓ మురళీధర్ తదితరులు పాల్గొన్నారు.

# వ్యవసాయ రంగ అభివృద్ధికి మార్కెట్ కమిటీల పాత్ర కీలకం





సాలూరు/మక్కువ , ఏప్రిల్ 8 ,(మేజర్ న్యూస్ ) : వ్యవసాయ రంగం అభివృద్ధికి మార్కెటింగ్ కమిటీలు పాత్ర కీలకమని రాష్ట్ర గిరిజన , మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి గుమ్మిడి సంధ్యారాణి అన్నారు . సాలూరు నియోజకవర్గం పరిధిలో గల సాలూరు మార్కెటింగ్ కమిటీ నూతన పాలకవర్గాన్ని మంత్రి గుమ్మిడి సంధ్యారాణి సిఫార్సు మేరకు ప్రభుత్వం నియమించిన సంగతి తెలిసిందే. ఈ మేరకు మార్కెట్ కమిటీ చైర్మన్ గా సీనియర్ తెలుగుదేశం పార్టీ నాయకులు ముఖీ సూర్యనారాయణ , సహ వైస్ చైర్మన్‌గా మక్కువ మండల సీనియర్ తెలుగుదేశం పార్టీ నాయకులు , దబ్బగడ్డ మాజీ ఎంపీటీసీ సభ్యులు మిండి సింహాచలం ను నియమించారు. నూతనంగా నియామకం కాబడిన మార్కెట్ కమిటీ పాలకవర్గాన్ని రాష్ట్ర గిరిజన, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి గుమ్మిడి సంధ్యారాణి మంగళవారం నాడు అభినందించారు. ఈ సందర్భంగా మంత్రి గుమ్మిడి సంధ్యారాణి మాట్లాడుతూ...వ్యవసాయ రంగం అభివృద్ధికి మార్కెటింగ్ కమిటీలు కీలక పాత్ర పోషిస్తున్నాయన్నారు. రైతుల ఉత్పత్తులకు సరైన ధర, సమర్థమైన మౌలిక వసతులు, పారదర్శక విధానాల అమలులో ఈ కమిటీల పాత్ర అమూల్యమైనదని ఈ సందర్భంగా ఆమె పేర్కొన్నారు. మార్కెట్ కమిటీ చైర్మన్గా నియామకం కాబడిన ముఖి సూర్యనారాయణ అనుభవం కలిగిన, వ్యవసాయ సమస్యల పట్ల లోతైన అవగాహన కలిగిన నాయకులనీ , ఆయన నాయకత్వంలో ఈ కమిటీ రైతుల సంక్షేమానికి అనేక విలువైన నిర్ణయాలు తీసుకుంటుందని నమ్మకం , విశ్వాసం తమకు ఉందని ఆమె ఆశాభావం వ్యక్తం చేశారు. రైతులు బలపడితే గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలపడుతుందన్నారు. నూతన పాలకవర్గం రైతుల ఆశల్ని నెరవేర్చేందుకు కృషి చేస్తుందని ఆశిస్తున్నానని ఆమె ఆశ భావం వ్యక్తం చేశారు.

ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పరిధిలో గల అనేకమంది తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు హాజరయ్యారు.

# ఇళ్ళ పట్టాలు, పట్టా రిజిస్ట్రేషన్లకై సీపీఎం ధర్నా




విశాఖపట్నం, ఏప్రిల్ 8 మేజర్ న్యూస్: పేద, మధ్యతరగతి ప్రజల ఇళ్ళకు పట్టాలు మంజూరుకై రాష్ట్ర ప్రభుత్వం జిఓ 30 విడుదల చేసింది. ఈ జిఓ ప్రకారం రెవిన్యూ అధికారులు పట్టాలు మంజూరు చేయాలని, 2015, 2017 సంవత్సరంలో అప్పటి రాష్ట్ర ప్రభుత్వం 296, 388 జిఓల ప్రకారం పేదలకు ఇచ్చిన పట్టాలను రిజిస్ట్రేషన్ చేయాలని సిపిఎం విశాఖ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఆర్.కె.ఎస్.వి.కుమార్, మాజీ కార్పొరేటర్ బొట్టా ఈశ్వరమ్మలు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. మద్దిలపాలెం, కంచరపాలెం జోన్ కమిటీల సంయుక్త ఆధ్వర్యంలో మంగళవారం సీతమ్మధార తహశీల్దార్ కార్యాలయం వద్ద కొత్త పట్టాలు, గతంలో ఇచ్చిన పట్టాలకు రిజిస్ట్రేషన్‌కోసం ధర్నా చేపట్టింది. ఈ ధర్నాలో కుమార్, ఈశ్వరమ్మలు పాల్గొని మాట్లాడుతూ గత 30 సంవత్సరాలుగా ప్రభుత్వభూముల్లోనూ, పోరంబోకు స్థలాల్లోనూ, కొండవాలు, మురికివాడల ప్రాంతాల్లోనూ, రైల్వే, పోర్టు వంటి ప్రభుత్వరంగ సంస్థల స్థలాల్లో పాకలు, రేకులు షెడ్ వేసుకొని జీవిస్తున్నావారికి ప్రభుత్వం పర్మినెంట్ పట్టా మంజూరు చేయాలని డిమాండ్ చేసారు. వివాదస్పద స్థలాల్లో ఉన్న వారికి ప్రభుత్వమే పరిష్కారం చూపి వారికి పట్టాలు మంజూరు చేయాలన్నారు. ప్రతి పేద, మధ్యతరగతి కుటుంబాలకు కనీస హక్కులైన తలదాచుకోవడానికి ఇళ్ళు, కట్టుకోడానికి బట్ట, తినడానికి తిండి, చేతినిండా పని, మంచినీళ్ళు, విద్యుత్, రోడ్లు వంటి కనీస సదుపాయాలు ప్రభుత్వమే కల్పించాలని అన్నారు. నేడు ప్రభుత్వం ఇళ్ళు, ఇళ్ళపట్టాలు ఇస్తున్నామని ఆర్భాటం, జీవోలు తప్ప వాటిని పేదవాడికి అమలు చేయడంలేదని విమర్శించారు. ప్రభుత్వాలు మారిన ప్రతిసారి ఇంటికి పట్టాలు పెట్టుకోవాలని చెప్పడం సరైందికాదని ఇచ్చిన పట్టాకు రిజిస్ట్రేషన్ చేసినట్లైతే ఈ సమస్య ఉండదన్నారు. పేదల ఓట్లు కోసం పాత ప్రభుత్వం ఇచ్చిన ఆపేయడం, కొత్తగా వచ్చిన మా ప్రభుత్వం ఇస్తామని చెప్పే విధానం మానుకోవాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం 2015 ఆగష్టు నెలలో జిఓ నెం 296 ప్రకారం కొంతమంది పట్టాలు జారీచేసింది. తరువాత 2017 సెప్టెంబరులో 100 చ.గ.లు లోపు ఉన్నవారికి ఉచిత పట్టా, 100 చ.గ.దాటేవారికి మార్కెట్ వాల్యూ పట్టాలు మంజూరు చేస్తామని చెప్పి కొద్దిమందికి పట్టాలు ఇచ్చి చేతులు దులుపుకుంది. వైసిపి ప్రభుత్వంలో రిజిస్ట్రేషన్లు అయిపోతున్నాయని ప్రజల్ని నమ్మించి మోసగించడంతో వైసిపిని ఓడిరచి నేడు టిడిపి కూటమి పట్టంకట్టారు. ప్రజలకు ఇచ్చిన హామీలు నిలబెట్టుకోవాలని కోరారు. ధర్నాకు వచ్చిన లబ్దిదారులతో తహశీల్దార్ కార్యాలయంలోకి వెళ్ళడంతో తహశీల్దార్ వచ్చిన వినతిపత్రాన్ని స్వీకరించారు. ఆయన మాట్లాడుతూ దరఖాస్తులు పరిశీలించి పట్టాలు మంజూరు చేస్తామన్నారు. రిజిస్ట్రేషన్ కోసం ప్రభుత్వం ఆదేశాలు వచ్చిన వెంటనే ప్రారంభిస్తామన్నారు. తహశీల్దార్ గారికి వినతిపత్రాన్ని అందజేసిన వారిలో సిపిఎం మద్దిలపాలెం జోన్ కార్యదర్శి వి.కృష్ణారావు, కంచరపాలెం జోన్ కమిటీ సభ్యులు యు.ఎస్. ఎన్.రాజు, జి.అప్పలరాజు, మద్దిలపాలెం జోన్ కమిటీ సభ్యులు పి.వెంకటరావు, కె.కుమారి తదితరులున్నారు. ఇట్లు

## పెంచిన గ్యాస్ ధరలను ఉపసంహరించుకోవాలి: చిన్నారావు



గుమ్మలక్ష్మీపురం, ఏప్రిల్ 8 (మేజర్ న్యూస్): కేంద్రంలోని మోడీ నాయకత్వంలో గల ఎన్డీఏ ప్రభుత్వం వంట గ్యాస్ సిలిండర్ ధర ఏకంగా 50 రూపాయలు పెంచడం వలన పేద మధ్యతరగతి ప్రజల్లో ఆందోళన వ్యక్తం అవుతుందని కురుపాం కాంగ్రెస్ పార్టీ కోఆర్డినేటర్ అడ్డాకుల చిన్నారావు డిమాండ్ చేశారు. ఈ మేరకు మంగళవారం ఆయన గుమ్మలక్ష్మీపురం లో విలేకరులతో మాట్లాడుతూ, ఈ పాటికే విపనీలో నిత్యవసర సరుకులైన పప్పులు, ఉప్పులు వంట నూనెలు కూరగాయలు వగైరా ధరలు ఆకాశానికి అంటుతున్న ఈ తరుణంలో గుక్కెడు గంజినీలు కాసుకునేందుకు వినియోగించే వంట గ్యాస్ సైతం అనూహ్యంగా పెంచుకుపోతూ ఉండడం మూలంగా సామాన్యుని బ్రతుకు ఛిద్రం అవుతుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుతం వంట గ్యాస్ సగటున 830 రూపాయలు ఉండగా, కేంద్ర ప్రభుత్వం తాజాగా పెంపుతూ 880 కి చేరడంతో పాటు నిరుపేదలకు అందజేసిన ఉజ్వల కనెక్షన్లకు సైతం వర్తింపజేయడం విడ్డూరంగా ఉందని అన్నారు. పైగా మైదానపు ప్రాంతాల్లో పైన పేర్కొన్న ధరలకు లభ్యమవ్వొచ్చేమో కానీ, ఇదే అదునుగా భావించిన కొందరు అక్రమార్కులు అదనపు చార్జెస్ పేరుతో గిరి శిఖర గ్రామాలలో 900 నుండి 1000 రూపాయల వరకు వినియోగదారుల వద్ద నిలువ దోపిడీ చేసే ప్రమాదం ఉందని ఆయన పేర్కొన్నారు. ఈ మేరకు పేద మధ్యతరగతి కుటుంబాలకు పెను భారం అవుతున్న వంట గ్యాస్ సిలిండర్ ధరలను వెంటనే ఉపసంహరించుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

## నేటి నుండి తోటపల్లిలో ధ్యానోత్సవం కార్యక్రమం



గరుగుబిల్లి, ఏప్రిల్ 8, మేజర్ న్యూస్: హార్ట్ ఫుల్ నెస్ సంస్థ (శ్రీరామచంద్ర మిషన్) మరియు తోటపల్లి టెంపు ల్స్ డెవలప్మెంట్ సేవా ట్రస్ట్ సంయుక్త ఆధ్వర్యంలో బుధవారం నుంచి మూడు రోజులపాటు తోటపల్లి శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ ప్రాంగ ణంలో ధ్యానోత్సవం కార్యక్రమం నిర్వహించడం జరుగుతోందని టి టి డి ఎస్ టి ప్రధాన కార్యదర్శి డాక్టర్ డొల్లు పారినాయుడు తెలిపారు. విశ్రాంత ఐఎఎస్ అధికారి హార్ట్ ఫుల్ ప్రశిక్షకులు జె మురళి సంపూర్ణ పర్యవేక్షణలో జరుగుతుందని పేర్కొ న్నారు.ఈమేరకు బుధవారం ప్రారం భమైన ధ్యానోత్సవం కార్యక్రమం శుక్రవారం వరకు నిర్వహించడం జరుగుతుందని డాక్టర్ పారినాయు డు చెప్పారు. ధ్యానము వలన కలిగే భౌతిక మరియు ఆధ్యాత్మిక ప్రయో జనాల గురించి వివరించారు.మాన సిక ఒత్తిడి నుండి ఉపశమనం కలిగి మెరుగైన ఆరోగ్యం పొందుతారని డాక్టర్ పారినాయుడు తెలిపారు. 15 సంవత్సరాలు దాటిన ప్రతి ఒక్కరూ ఈధ్యానోత్సవం కార్యక్రమంలో పాల్గొ నవచ్చుని పేర్కొన్నారు.

## విద్యుత్ సరఫరాలో తీవ్ర అంతరాయం.. ఆందోళనలో వినియోగదారులు

గుమ్మలక్ష్మీపురం, ఏప్రిల్ 8 మేజర్ న్యూస్: గుమ్మలక్ష్మీపురం మండల కేంద్రంలో గత పది రోజులుగా విద్యుత్ సరఫరా లో తీవ్ర అంతరాయం కలుగుతుంది. ఈ కారణంగా గృహ వినియోగదారులు, వ్యాపారస్తులు ఆందోళన చెందుతున్నారు పగలు, రాత్రి తేడా లేకుండా రోజుకు నాలుగైదు సార్లు గంటలు తరబడి విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగుతుంది. కనుక సంబంధిత ఏపీ ట్రాన్స్కో అధికారులు స్పందించి గిరిజన ప్రాంతంలో విద్యుత్ సరఫరాను అంతరాయం లేకుండా సరఫరా అయ్యే విధంగా తగిన చర్యలు తీసుకోవాలని వినియోగదారులు కోరుతున్నారు. విద్యుత్ సరఫరాలో అంతరాయం వలన స్థానికంగా ఉన్న భద్రగిరి సామాజిక ఆరోగ్య కేంద్రంలో 30 పడకల ఆసుపత్రిలో ఉన్న రోగులు, వైద్యులు అలాగే వివిధ నెట్ సెంటర్లు ఫ్రూట్ షాప్ లు తదితర వ్యాపార వర్గాలు ఇబ్బంది పడుతున్నారు. కావున సంబంధిత అధికారులు తగిన చర్యలు తీసుకోవలసిన అవసరం ఎంతైనా ఉంది.

## స్టాఫ్ నర్సులకు శిక్షణా ధృవ పత్రాలు అందజేసిన డీఎం&హెచ్ఓ



**పార్వతీపురం,ఏప్రిల్ 8, మేజర్ న్యూస్ :** పిహెచ్‌సీల్లో సాధారణ ప్రసవాలు మెరుగు పడేందుకు శిక్షణ నైపుణ్యాన్ని సద్వినియోగం చేయాలని జిల్లా వైద్యారోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎస్. భాస్కరరావు స్టాఫ్ నర్సులకు సూచించారు. సాధారణ ప్రసవాలపై రీ ఓరియంటేషన్ శిక్షణ పూర్తి చేసుకున్న స్టాఫ్ నర్సులకు ఆరోగ్య కార్యాలయంలో మంగళవారం డిఎంహెచ్ఓ చేతుల మీదుగా ధృవ పత్రాలను అందజేశారు.బ్యాచ్ ల వారీగా పిహెచ్సీ స్టాఫ్ నర్సులకు నిర్దేశించిన ఎస్బిఏ (స్కిల్డ్ బర్త్ అటెండెంట్) శిక్షణా కార్యక్రమంలో రెండవ బ్యాచ్ కి గత నెల19న ప్రారంభించి ఈ నెల 8 వరకు 21రోజులు జిల్లా ఆసుపత్రిలో,ఆరోగ్య కార్యాలయంలో శిక్షణ ఇవ్వడం జరిగిందన్నారు.ఆసుపత్రి సూపరింటెండెంట్ పర్యవేక్షణలో గైనకాలజిస్ట్ లు శిక్షణ ఇస్తున్నారని తెలిపారు. గర్భదారణ,గర్భిణీ ఆరోగ్య పరీక్షలు,ప్రసవం,ప్రసవ సమయంలో తలెత్తే సమస్యలను నివారించడంలో నైపుణ్యతను పెంపొందించడం,ప్రసవానంతరం కాలంలో బాలింత,శిశువులకు ప్రాథమిక మరియు అత్యవసర సంరక్షణ అందించడం,హైరిస్క్ ఆరోగ్య సమస్యలు ముందుగానే గుర్తించి ప్రమాదకర పరిస్థితులకు దారి తీయకుండా సురక్షిత సాధారణ ప్రసవం మొదలగు అంశాలపై శిక్షణ ఇవ్వడం జరుగుతుందని పేర్కొన్నారు. మాతా,శిశు మరణాలు నివారించడం, పిహెచ్సీ ప్రసవాలు మెరుగు పర్చడం శిక్షణ ఉద్దేశ్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రోగ్రాం అధికారులు డాక్టర్ టి. జగన్మోహనరావు,డాక్టర్ రఘుకుమార్,డా ఎం.వినోద్ కుమార్,డిపిహెచ్ఎన్ఓ ఉషారాణి తదితరులు పాల్గొన్నారు.

## 15న ఆశ వర్కర్ల జిల్లా సదస్సును జయప్రదం చేయండి

**సీతానగరం, ఏప్రిల్ 8 మేజర్ న్యూస్:** ఆశాడే సందర్భంగా సీతానగరంపీహెచ్ సి, అంకలం పి హెచ్ సి వద్ద ఆశా వర్కర్లను ఉద్దేశించి సిఐటియు నాయకులు జి. వెంకటరమణ మాట్లాడుతూ ఆశా వర్కర్ల రాష్ట్ర యూనియన్ ప్రధాన కార్యదర్శి కే ధనలక్ష్మి పార్వతీపురం విచ్చేయుచున్నారని,రాష్ట్ర ప్రభుత్వం గత ఎన్నికల సందర్భంగా ఆశ వర్కర్లకు ఇచ్చిన హామీలు అమలు చేయాలని, కనీస వేతనాల చట్టం ప్రకారం వేతనాలు అమలు చేయాలని, పని భారం తగ్గించాలని, రాజకీయ వేదింపులను అరికట్టాలని, 21 రకాల రికార్డులు నిర్వహణను మరియు యాప్ ల భారాన్ని తగ్గించాలని,ఇతర సంస్థగత సమస్యలపై చర్చించుటకు జిల్లావ్యాప్తంగా ఉన్న ఆశా వర్కర్లు అందరూ పెద్ద ఎత్తున పాల్గొని సదస్సును జయప్రదం చేయాలని కోరారు.

## వక్ఫ్ చట్ట సవరణ బిల్లు పార్లమెంటులో ఆమోదం తెలపడం అన్యాయం



**బొబ్బిలి, ఏప్రిల్ 8: మేజర్ న్యూస్:**వక్ఫ్ చట్టసవరణ బిల్లు పార్లమెంటులో ఆమోదం తెలపడం అన్యాయమని ఉత్తరాంధ్ర అభివృద్ధి వేదిక ఉపాధ్యక్షురాలు కె.విజయగౌరి, సీపీఐ నియోజకవర్గ కార్డర్శి కె.ప్రసాదరావు, సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు పి.శంకరరావు, ముస్లిం, క్రిస్టియన్ మైనారిటీ సంఘం నాయకులు ఇంతియాజ్, రామకృష్ణ, జయరాజ్ అన్నారు. స్థానిక షాదీఖానలో మంగళవారం లౌకిక, రాజ్యాంగ పరిరక్షణ వేదిక ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ముస్లిం మైనారిటీలపై దాడి చేసేందుకు కేంద్ర ప్రభుత్వం కుట్ర పన్నుతుందన్నారు.క్రైస్తవులపై కూడా దాడి చేసేందుకు ప్రయత్నం చేస్తున్నారని చెప్పారు. రాజ్యాంగ, లౌకిక హక్కులకు భిన్నంగా వక్ఫ్ చట్టసవరణ బిల్లును ఆమోదించారని విమర్శించారు. వక్ఫ్ బోర్డులోకి ముస్లింయేతరులను చేర్చడం సరికాదన్నారు. వక్ఫ్ భూములను కాజేసేందుకే మోడీ ప్రభుత్వం కుట్ర పన్నుతుందని విమర్శించారు. వాక్ఫ్ చట్టసవరణ బిల్లును రద్దు చేయాలని డిమాండ్ చేశారు. లౌకిక, రాజ్యాంగ హక్కులు పరిరక్షణకు పోరాటం చేస్తామని రౌండ్ టేబుల్ సమావేశంలో తీర్మానం చేశారు. సమావేశంలో ప్రజా సంఘాల నాయకులు ఎస్.గోపాలం, శివ, వేమిరెడ్డి లక్ష్మునాయుడు, గోవింద్, తదితరులు పాల్గొన్నారు.

# పెంచిన గ్యాస్ ధరను తగ్గించాలి

### వంటగ్యాస్ మంట



**విశాఖపట్నం,ఏప్రిల్ 8, మేజర్ న్యూస్ :** గ్యాస్ ధరలు పెరగడంపై కట్టెల పొయ్యితో టీ కాసి సిపిఐ వినూత్న నిరసన చేపట్టింది. దేశవ్యాప్తంగా వంట గ్యాస్ సిలిండర్ ధరలను కేంద్ర ప్రభుత్వం భారీగా పెంచడాన్ని సిపిఐ తీవ్రంగా వ్యతిరేకించింది. మంగళవారం విశాఖ జీవీఎంసీ గాంధీ విగ్రహం వద్ద పార్టీ ఆధ్వర్యంలో గ్యాస్ బండ మోయలేని భారంగా ఉందని కట్టెల పొయ్యితో టీ కాసి విన్నుత్న నిరసన చేపట్టింది. ఈ సందర్భంగా పార్టీ జిల్లా కార్యదర్శి మరుపిళ్ల పైడిరాజు మాట్లాడుతూ గృహావసరాలకు వినియోగించే 14.2 కిలోల ఎల్పీజీ గ్యాస్ బండపై రూ.50 చొప్పున పెంచడంవలన పేద ప్రజలపై మరింత భారం పడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. వంట గ్యాస్ ధరలు పెంపుతో సాధారణ వినియోగదారులు, ఉజ్వల పథకం లబ్ధిదారులు ఒక్కో బండపై అదనంగా రూ.50 చెల్లించాల్సి ఉంటుందన్నారు. వెంటనే పెంచిన వంట గ్యాస్ ధరలు తగ్గించాలని%ఎ% డిమాండ్ చేశారు. ఇంకో పక్క జాతీయ బ్యాంకులలో రుణాలు తీసుకొని ఎగొట్టే కార్పొరేట్లకు లక్షల కోట్లు రూపాయలు రుణ మాఫీలు చేస్తున్న కేంద్ర ప్రభుత్వం సమాన్యులపై బారాలు వెయ్యడం అన్యాయమని తెలిపారు. ఈ నిరసన కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎ విమల, ఎస్ కె రెహమాన్, పి చంద్రశేఖర్,ఎం మన్మధరావు, జి రాంబాబు, సి ఎన్ క్షేత్రపాల్, ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షుడు జెడి నాయుడు, ఎ దేముడమ్మ, జి జయ, పి సూర్య పద్మ, బి పుష్పలత, ఎన్ నాగభూషణం, పి గోవింద్, ఆడారి ఆదినారాయణ, ఎం శ్రీనివాసరావు, జె అన్వేషి, రాంప్రభు, హేమంత్, అభి తదితరులతో పాటు మహిళలు పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# సబ్బవరం పోలీస్‌స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా



**విశాఖపట్నం,ఏప్రిల్ 8, మేజర్ న్యూస్ :** అనకాపల్లి జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా ఐపీఎస్ సబ్బవరం పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పరవాడ సబ్ డివిజన్ డీఎస్పీ వి.విష్ణు స్వరూప్, సబ్బవరం ఇన్స్పెక్టర్ పి.రమణ జిల్లా ఎస్పీకి ఆహ్వానం పలికారు. అనంతరం ఎస్పీ పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశీలించి, స్టేషన్‌కు వచ్చే ఫిర్యాదు లను సమీక్షించారు. ముఖ్యంగా నిరుపేదలు, వృద్ధులు, మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలను అర్థం చేసుకుని వాటికి పరిష్కారం కల్పించేందుకు పోలీస్ సిబ్బంది నిరంతరం సహాయపడాలని ఆదేశించారు. బేసిక్ పోలీసింగ్ నిర్వహిస్తూ, విజిబుల్ పోలీసింగ్ ద్వారా ప్రజల్లో నమ్మకాన్ని పెంపొందించాలి. రోడ్డు ప్రమాదాలను నియంత్రించేందుకు ఎన్‌ఫోర్స్మెంట్ చేయాలన్నారు. గంజాయి సేవించే వారి వివరాలు సేకరించి, అక్రమ రవాణాను అరికట్టేందుకు ఆకస్మిక/ డైనమిక్ తనిఖీలు నిర్వహించాలన్నారు. మాదకద్రవ్యాల నియంత్రణ, రోడ్డు ప్రమాదాల నివారణ, సైబర్ క్రైమ్స్ మరియు సీసీటీవీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవడంపై ప్రజలకు అవగాహన కల్పించాలి. తరచుగా రిపోర్ట్ అవుతున్న నేరాల గురించి సమగ్రంగా పరిశీలించిన ఎస్పీ గారు, పెండింగ్ కేసుల ఫైళ్లను స్వయంగా పరిశీలించి, ఆయా కేసుల పురోగతిపై సమీక్ష జరిపి తగు సూచనలు అందించారు. రౌడీ షీటర్లు, చెడు ప్రవర్తన కలిగిన వ్యక్తుల వివరాలు సేకరించి, వారిపై ప్రత్యేక నిఘా ఉంచాలని ఆదేశించారు. పోలీస్ సిబ్బంది విధుల నిర్వహణను సమీక్షించిన ఎస్పీ గారు, దొంగతనాలు నివారించేందుకు గస్తీ విధులను మరింత పటిష్టంగా అమలు చేయాలని సూచించారు.

ఈ తనిఖీలో జిల్లా ఎస్పీతో పాటు పరవాడ సబ్ డివిజన్ డీఎస్పీ వి.విష్ణు స్వరూప్, సబ్బవరం



ఇన్స్పెక్టర్ పి.రమణ, ఎస్సైలు సింహాచలం, దివ్య ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# బాలుడు మృతిపై సీబీఐ విచారణ చేయాలి

## -ఎమ్మెల్యే విష్ణు కుమార్ రాజు







అక్కయ్యపాలెం ఏప్రిల్ 8 మేజర్ న్యూస్
పోర్ట్ స్టేడియం విశ్వనాధ్ స్పోర్ట్స్ క్లబ్ వాటర్ వరల్డ్ లో బాలుడు మృతిజరిగిన దుర్ఘటన పైసీబిఐ విచారణ చేయాలని ఉత్తర నియోజకవర్గం ఎమ్మెల్యే విష్ణు కుమార్ రాజు డిమాండ్ చేశారు. విశ్వనాధ్ స్పోర్ట్స్ క్లబ్ వాటర్ వరల్డ్ లో మృతి చెందిన బాలుడు బంధువులను ఎమ్మెల్యే విష్ణు కుమార్ రాజు కే.జి.హెచ్ మార్చురీ వద్ద పరామర్శించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ గతంలో కూడా ఈ యాజమాన్యం భద్రత ప్రమాణాలు పాటించడం లేదని ఆరోపణలు వచ్చాయని గుర్తు చేశారు. పై ప్రమాద విషయాన్ని పోర్ట్ చైర్మన్ దృష్టికి కేంద్ర మంత్రుల దృష్టికి తీసుకువెళ్తామని తెలిపారు.గతంలో పోర్ట్ స్టేడియంలో కార్టింగ్ కి వెళ్లి తమ మనమరాలు రోడ్డు పై పడిపోయి 45రోజులు మంచంపై ఉందని ఆ సమయంలో మా వారిదే పొరపాటు అయి ఉండొచ్చని తాను ఆ ఘటనపై స్పందించలేదన్నారు.యాజమాన్యము సేఫ్టీ ప్రికాషన్స్ అద్భుతముగా చేస్తున్నామని చెప్పారని,చిన్న పిల్లలు ఆనందానికి ఆడుకోవడానికి వస్తున్నారని సరియైన జాగ్రత్తలు తీసుకోమని చెప్పానని తెలిపారు. సోమవారం జరిగిన ఘటనలో చిన్నారి చావుకు కారణం విశ్వనాద్ స్పోర్ట్స్ క్లబ్ యాజమాన్యం మాత్రమే అని స్పష్టం చేశారు. ప్రమాదం జరిగిన వెంటనే మోటార్ సైకిల్ పై ట్రీట్మెంట్ నిమిత్తం తీసుకువెళ్లగాఅప్పటికే చిన్న మృతి చెందడం జరిగిందన్నారు. భద్రతా ప్రమాణాలు పాటించకుండా, డబ్బు ఆపేక్ష లక్ష్యంగా యాజమాన్యం పసిపిల్లల ప్రాణాలతో ఆడుకుంటున్నారని మండి పడ్డారు. వేసవి సెలవుల్లో పిల్లలు మృత్యుకూపంలోకి వెళ్లే అవకాశం ఉందని కాబట్టి కలెక్టర్ స్పందించి వెంటనే విశ్వనాధ్ స్పోర్ట్స్ క్లబ్ మూసివేయాలని కోరారుభద్రతా ప్రమాణాలు లేని స్పోర్ట్స్ క్లబ్ లపై రాష్ట్ర ప్రభుత్వం, ప్రభుత్వ యంత్రాంగం చర్యలు తీసుకోవాల్సి ఉందన్నారు.

# డిప్యూటీ సీఎం దృష్టికి గ్రామ పంచాయతీ సర్పంచ్ పాంగి. సునీత



డుంబ్రిగుడ, ఏప్రిల్ 08, మేజర్ న్యూస్ :-
గసభ గ్రామ పంచాయతీ మండలంలోని నెలకొన్న ముఖ్యమైన సమస్యలు తీసుకుని వెళ్లిన సర్పంచ్ పాంగి. సునీత . గత ప్రభుత్వం హాయంలో నిలిచి పోయిన మొర్రిగుడ తారు రోడ్డు నిర్మాణం చేయాలని కోరారు. అలాగే గుంటసీమలో పిహెచ్ సి మంజూరు చేసి 10గ్రామ పంచాయితీలకు వైద్యం అందేలా చర్యలు తీసుకోవాలని కోరారు. అలాగే అరకు ఏరియా ఆసుపత్రిని మరింత సేవలు అందుబాటులో తీసుకుని రావాలని,వైద్యుల కోరత లేకుండా తగు చర్యలు తీసుకోవాలని కోరారు.ప్రధానమంత్రి జన్మన్ పథకం ద్వారా మంజూరైన గృహాలకు యూనిట్ ఖరీదు పెంచాలని చెప్పారు. అలాగే గ్రామ పంచాయితీలకు రావాల్సిన నిధులు సకాలంలో గ్రామ పంచాయితీకి జమ అయ్యేలా,స్థానిక సంస్థలు బలోపేతం అయ్యేలా చర్యలు తీసుకోవాలని కోరారు.కొర్రాయి పంచాయతీ జామగుడ బ్రిడ్జి నిర్మాణం కోసం నిధులు మంజూరు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సర్పంచ్ల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు చిలకలపూడి పాపారావు గారు, సర్పంచ్ల సంక్షేమ సంఘం జాతీయ (న్యూఢిల్లీ)అధ్యక్షుడు జాస్తి వీరాంజనేయులు గారు, సర్పంచ్ల సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు అల్లాభక్షు గారు,అనంతగిరి జెడ్పీటీసీ. గంగరాజు గారు, గసభ మాజీ సర్పంచ్ సర్పంచ్ల సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి పాంగి. సురేష్ కుమార్ ,సర్పంచ్లు పెట్టెలి. దాసుబాబు గారు, పెట్టెలి. సుష్మిత గారు, కిల్లో. మోస్య గారు, పూజారి. కొములు గారు, సొమేల.రూతు గారు తదితరులు పాల్గొన్నారు



## విశాఖ పాలిటెక్నిక్ కళాశాలలో ఉచిత పాలిసెట్ శిక్షణ తరగతులు ప్రారంభం

నరవ: స్థానిక విశాఖ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇంజినీరింగ్ టెక్నాలజీ కళాశాలలో ఉన్న పాలిటెక్నిక్ కళాశాలలో పాలిసెట్ ఉచిత శిక్షణ తరగతులు ప్రారంభించినట్లు పాలిటెక్నిక్ ప్రిన్సిపల్ పి.ప్రసాద్ తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పదవ తరగతి పరీక్షలు రాసిన విద్యార్థులంతా ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని. అదేవిధంగా శిక్షణకు వచ్చే విద్యార్థులకు స్టడీ మెటీరియల్ ఉచితంగా పంపిణీ చేస్తామని తెలిపారు. ఇంకా పాలిటెక్నికల్ ఎంట్రన్స్ పరీక్షకు దరఖాస్తు చేసుకోకపోతే కళాశాలలో ఉచితంగా దరఖాస్తుల అందజేస్తామని తెలియజేశారు. ప్రతిరోజు ఉదయం 9:30 గంటల నుండి 4 గంటల వరకు శిక్షణ తరగతులు నిర్వహిస్తామని సూచించారు. ఈ శిక్షణ తరగతులను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకొని మంచి ర్యాంకు సాధించాలని కళాశాల చైర్మన్ జి. సత్యనారాయణ, ఇంజనీరింగ్ ప్రిన్సిపాల్ డా.జీ.వి ప్రదీప్ వర్మ అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వివిధ విభాగాల అధిపతులు పాలిటెక్నిక్ అధ్యాపక సిబ్బంది విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఏఐవైఎఫ్ 17వ జాతీయ మహాసభలను జయప్రదం చేయండి





ఆమదాలవలస, ఏప్రిల్ 8, మేజర్ న్యూస్
దేశంలో నిరుద్యోగ యువత ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా యువజన హక్కుల కోసం పోరాటం చేయాలని అఖిల భారత యువజన సమాఖ్య ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు బొత్స సంతోష్, కొన్న శ్రీనివాస్ పిలుపు నిచ్చారు. మంగళవారం ఆమదాలవలస పట్టణంలో అంబేద్కర్ విగ్రహం వద్ద ఏఐవైఎఫ్ 17వ జాతీయ మహాసభలు గోడ పత్రికను విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రపంచ దేశాలలో అత్యధిక జనాభా కలిగిన దేశం మనదని అయితే దేశంలో 65 శాతం యువత ఉందని యువశక్తిని కేంద్రం రాష్ట్ర ప్రభుత్వాలు నిర్వీర్యం చేస్తున్నాయన్నారు. ప్రతి ఒక్కరికి విద్య వైద్యం ఉపాధి అవకాశాలు కల్పిస్తే దేశం ప్రపంచ దేశాలన్నింటి కంటే ఆర్థిక వ్యవస్థ బలపడుతుందన్నారు. సంపద కేవలం కొంతమంది చేతుల్లో పెట్టి అందరికీ సమాన అవకాశాలు కల్పించలేదన్నారు. స్వాతంత్ర లక్ష్యాలు ఏవైతే ఉన్నాయో అవి కూడా నేటికి నెరవేరలేదన్నారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వ రంగ సంస్థలు ఆస్తులు అన్ని ప్రైవేటు సంస్థలకు దారాదత్తం చేస్తుందన్నారు.సాంఘిక అసమానతలు తొలగించేందుకు రిజర్వేషన్ కల్పించారని రిజర్వేషన్ ఎత్తివేసే కార్పొరేట్ సంస్థలకు మేలు చేసేందుకు బిజెపి విధానాలు ఉన్నాయన్నారు. దేశంలో నిరంతరం నిత్యావసర వస్తువులు ధరలు విపరీతంగా పెరిగిపోతున్నాయని ధరల పెరుగుదలకు అనుగుణంగా సామాన్యుడి జీవన ప్రమాణాలు పెరగలేదన్నారు. ప్రతి సంవత్సరం లక్షలాది మంది డిగ్రీ పట్టభద్రులు అవుతున్నప్పటికీ ఉద్యోగ అవకాశాలు కల్పించలేని పరిస్థితి ఉందని అన్నారు.కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ శాఖలలో ఉన్న ఖాళీ ఉద్యోగాలు భర్తీ చేయకుండా ఉన్నవారితోనే అత్యధిక పనులు చేయించుకుంటూ నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. దేశ సాంఘిక ఆర్థిక రాజకీయ మార్పు రావాలంటే యువత ముందు ఉండి పోరాటం చేయక తప్పదన్నారు. యువత తలుచుకుంటే ఏమైనా చేయగలరని యువత దేశ అభివృద్ధి కోసం విద్యా వైద్య ఉపాధి అవకాశాల కోసం పోరాటం చేయాలని అందుకు ఏఐవైఎఫ్ జాతీయ మహాసభలు వేదిక కాబోతున్నాయని వారు తెలిపారు. మే 15 తిరుపతిలో జరిగే బహిరంగ సభకు యువత వేలాదిగా తరలిరావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ నాయకులు ధనుంజయ్, మోక్షిత్, తేజ, సిద్ధార్థ్, నవీన్ తదితరులు పాల్గొన్నారు

## ఏప్రిల్ 15న ఆశ వర్కర్ల జిల్లా సదస్సును జయప్రదం చేయండి...

సీతానగరం, ఏప్రిల్ 8 మేజర్ న్యూస్....
ఆశాడే సందర్భంగా సీతానగరంపీహెచ్ సి, అంకలం పి హెచ్ సి వద్ద ఆశా వర్కర్లను ఉద్దేశించి సిఐటియు నాయకులు జి. వెంకటరమణ మాట్లాడుతూ ఆశా వర్కర్ల రాష్ట్ర యూనియన్ ప్రధాన కార్యదర్శి కే ధనలక్ష్మి పార్వతీపురం విచ్చేయుచున్నారని,రాష్ట్ర ప్రభుత్వం గత ఎన్నికల సందర్భంగా ఆశ వర్కర్లకు ఇచ్చిన హామీలు అమలు చేయాలని, కనీస వేతనాల చట్టం ప్రకారం వేతనాలు అమలు చేయాలని, పని భారం తగ్గించాలని, రాజకీయ వేదింపులను అరికట్టాలని, 21 రకాల రికార్డులు నిర్వహణను మరియు యాప్ ల భారాన్ని తగ్గించాలని,ఇతర సంస్థగత సమస్యలపై చర్చించుటకు జిల్లావ్యాప్తంగా ఉన్న ఆశా వర్కర్లు అందరూ పెద్ద ఎత్తున పాల్గొని సదస్సును జయప్రదం చేయాలని కోరారు.



## నూతన ఎమ్మెల్సీని మర్యాదపూర్వకంగా కలిసిన పిఆర్టియు నాయకులు

దుంబ్రిగుడ,ఏప్రిల్ 08, మేజర్ న్యూస్ :-

నూతనంగా నియమితులైన శాసనమండలి సభ్యుడు( ఎమ్మెల్సీ) గాదే శ్రీనివాసులు నాయుడు ను ఉపాధ్యాయ సంఘం పి ఆర్ టియు నాయకులు ప్రధాన కార్యదర్శి శెట్టి అప్పలరాజు, మండల అధ్యక్షుడు లక్ష్మయ్య, శ్రీను మంగళవారం దుంబ్రిగుడ మండల కేంద్రంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏడి, ఐ ఆర్, ప్రకటించే విధంగా ప్రభుత్వాన్ని ఒత్తిడి చేస్తూ పి ఆర్ సి, బకాయి విడుదల అయ్యేలా కృషి చేయాలని ఆయన్ని కోరారు.

## కె.మన్నయ్యపేట అన్న ప్రసాదం వితరణ



ఆమదాలవలస, ఏప్రిల్ 8, మేజర్ న్యూస్

శ్రీరామనవమి సందర్భంగా ఆమదాలవలస మున్సిపాలిటీ పరిధి ఆరోవార్డు సప్త పురాలు కె.మన్నయ్యపేట గ్రామంలో మంగళవారం అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. శ్రీరామనవమి ఉత్సవాల అనంతరం ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు కమిటీ సభ్యులు తెలిపారు. ఈ అన్న ప్రసాద వితరణలో గ్రామస్తులతో పాటు పరిసర ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని అన్న ప్రసాదాన్ని స్వీకరించారు. ఈ కార్యక్రమంలో భక్తులు, కమిటీ మెంబర్లు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## అడుగంటిన మహేంద్ర తనయ.. వేసవి పంటకు కష్టాలు

మెలియాపుట్టి. ఏప్రిల్ 8. మేజర్ న్యూస్....

మెలియాపుట్టి మండల కేంద్రం మీదుగా పలు గ్రామాలకు ఆనుకొని ప్రవహిస్తూ ఉన్న మహేంద్ర తనయ నది పూర్తిగా అడుగంటి పోవడంతో.. వేసవి పంట పండిస్తున్న రైతులకు అవస్థలు తప్పడం లేదు. సాగునీరు లేక బోర్లలో నీరు అడుగంటిపోయి, వరి ,మొక్కజొన్న ఇతర పంటలు పంఎండిపోతున్నాయని మెలియాపుట్టి, కొసమాల, వసుంధర, రట్టిని తదితర గ్రామాల రైతుల ఆందోళన చెందుతున్నారు. మహేంద్ర తనయ నది పరివాహక ఎగువ భాగంలో ఒడిస్సాకు చెందినవారు ఆయా గ్రామాల వద్ద నదికి అడ్డముగా కట్టలు వేసి దిగువ ప్రాంతానికి నీరు ప్రవహించకుండా చేయడంతో రైతులు సాగునీటి కష్టాలు కు గురవుతున్నారు. అదే విధముగా మూగజీవాలు తాగేందుకు నీరు లేదు అప్పులు చేసి పంటలు పండించినప్పటికీ చివరి దశలో సాగునీరు అందక పంటకు నష్టం జరుగుతుందని రైతులు లబోదిబోమంటున్నారు. పాతపట్నం ఎమ్మెల్యే మామిడి గోవిందరావు, అధికారులు స్పందించి రైతుల కష్టాలను చూసి మెలియాపుట్టి ఉద్దానం వాటర్ గ్రిడ్ నుండి చింతల గాదింగుల చెరువుకు నీరు మళ్లించి రైతులకు సాగునీరు అందించాలని రైతులు కోరుతున్నారు.మెలియాపుట్టిలో లిఫ్ట్ ఇరిగేషన్ ఏర్పాటు చేసి రైతులకు సాగునీరు అందించాలని రైతులు కోరుతున్నారు. ఇప్పటికైనా ఒడిస్సా, ఆంధ్ర రాష్ట్రాలకు చెందిన ప్రజాప్రతినిధులు అధికారులు స్పందించి మహేంద్ర తనయ నదిలో నీరు సక్రమంగా ప్రవహించేలా చూడాలని పలువురు కోరుతున్నారు

# గబ్బడలో సిపిఐ రెండవ మహాసభ

### రూరల్ మండల కార్యదర్శిగా కామిరెడ్డి లక్ష్మి

నర్సీపట్నం ఏప్రిల్ 8 మేజర్ న్యూస్ నర్సీపట్నం రూరల్ మండలం సిపిఐ రెండవ మహాసభ గబ్బాడలో మాకిరెడ్డి సత్యనారాయణ అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఈ మహాసభకు అనకాపల్లి జిల్లా సిపిఐ జిల్లా కార్యదర్శి బాలేపల్లి వెంకటరమణ హాజరై ప్రసంగించారు. రెండుసార్లు అధికారంలో ఉండి దేశాన్ని దివాలా తీయించి దేశ సంపదను కార్పొరేట్ల పరం చేయడానికి నరేంద్ర మోడీ కంకణం కట్టుకున్నారని అన్నారు. దేశ ప్రధానిగా ఈ దేశంలో ఉన్న సామాన్య ప్రజానీకానికి చేసింది ఏమీ లేదని కేవలం కార్పొరేట్ సంస్థలకు ఊడిగం చేయడానికి పరిపాలిస్తున్నారని అన్నారు. నరేంద్ర మోడీ నాయకత్వంలో భారత రాజ్యాంగం పైన పలుమార్లు దాడి చేయడం కాకుండా రాజ్యాంగాన్ని మార్చడానికి ప్రయత్నం చేశారని అన్నారు. గత ప్రభుత్వంలోనే సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తానన్న నరేంద్ర మోడీ వాగ్దానం సుస్క వాగ్దానంగా మిగిలిపోయింది. కేంద్ర దర్యాప్తు సంస్థలను తమ గొప్పట్లో ఉంచుకొని కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను ఖండించిన వారిపై బెదిరింపు చర్యలకు చర్యలు బిజెపి ప్రభుత్వం పాల్పడుతుందనీ ఇది రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధమని ఆవేదన వ్యక్తం చేశారు. మన రాష్ట్రంలో కూడా అనేక హామీల నుంచి అధికారంలోకి రాగానే ఆ హామీలను తుంగలోకి తొక్కి పరిపాలన కొనసాగించడం ప్రజలను మోసం చేయడమే అన్నారు.



మహిళలకు ఉచిత బస్సు ,అమ్మకు వందనం, రైతుకు రైతు భరోసా వంటి హామీలను తక్షణమే అమలు చేయాలని భారత కమ్యూనిస్టు పార్టీ డిమాండ్ చేస్తున్నారు.కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల విధానాలు ఏరు దాటకముందు వాడ మల్లన్న ఏరు దాటినాక బోడు మల్లన్న అన్న చందంగా ఉందని, దుర్మార్గమని అన్నారు. కూటమి ప్రభుత్వం ప్రజానీకానికి ఇచ్చిన హామీలు అమలు కొరకు సిపిఐ శ్రేణులు పోరుకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. అనంతరం నూతన సమితి, నర్సీపట్నం రూరల్ మండల కార్యదర్శిగా కామిరెడ్డి లక్ష్మి ఎన్నికయ్యారు. ఈ మహాసభలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి మాకిరెడ్డి రాము నాయుడు, జిల్లా కార్యవర్గ సభ్యులు డి సి హెచ్ క్రాంతి,సిపిఐ నాయకులు నల్లబెల్లి శ్రీరామ్మూర్తి, కమ్యూనిస్టు పార్టీ సీనియర్ నాయకులు పి గంగాభవాని, మాకిరెడ్డి రాజుబాబు తదితరులు పాల్గొన్నారు తదితరులు పాల్గొన్నారు.

# చెక్క వంతెన ప్రారంభించిన డిప్యూటీ సీఎం

అరకులోయ,ఏప్రిల్ 8, మేజర్ న్యూస్:

అరకులోయ మండలంలోని సుంకరమెట్ట కాఫీ తోటలో సరికొత్త తరహాలో ఇటీవల నిర్మించిన చెక్క వంతెనను రాష్ట్ర ఉపముఖ్యమంత్రి, అటవీ,పర్యావరణశాఖ మంత్రివర్యులు కొణిదెల. పవన్ కళ్యాణ్ మంగళవారం ప్రారంభించారు.అరకులోయ ఎస్టీ రిజర్వుడు అసెంబ్లీ నియోజకవర్గం పర్యటనలో భాగంగా రెండో రోజు సుంకరమెట్ట కాఫీ తోటల మధ్య 19 లక్షల రూపాయల ఖర్చుతో నూతనంగా నిర్మించిన చెక్క వంతెనను డిప్యూటీ సీఎం పర్యాటకులకు అందుబాటులోకి తీసుకువచ్చారు.చెక్క వంతెనతో పాటు వంతెనపై కెనోపీ వాక్ ను కూడా ఆయన లాంచనంగా ప్రారంభించారు. వుడెన్ బ్రిడ్జిపై కొణిదెల పవన్ కళ్యాణ్ నడుస్తూ ఆద్యంతం కాఫీ తోటలను పరిశీలిస్తూ కాఫీ సాగు,ఆదాయం,ధరలు వంటి తదితర విషయాలను అటవీశాఖ అధికారులను అడిగి తెలుసుకున్నారు. సిల్వర్ ఓక్ చెట్ల మధ్య సాగు చేసిన కాఫీ మొక్కలు, ఎత్తయిన మొక్కల పైకి పాకిన మిరియాల పంటల సాగుపై ఆయన ఆరా తీశారు. అంతేనా పై ఏర్పాటు చేసిన ట్రీ డెక్స్, పక్షి గూడు ఆకారంలో ఏర్పాటు చేసిన బర్డ్ నెక్స్ లను ఆసక్తిగా తిలకిస్తూ ప్రకృతి అందాలను ఆయన ఆస్వాదించారు. అంతేకాకుండా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అటవీ అభివృద్ధి కార్పొరేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన అభివృద్ధి పనులకు సంబంధించిన ఫోటో గ్యాలరీని ఆయన తిలకించి ఎకో టూరిజం అభివృద్ధికి అటవీశాఖ అధికారులు చేస్తున్న కృషిని



ప్రశంసించి పలు సూచనలు చేశారు. అరకు డిలైట్ కాఫీ బ్రాండ్ ప్రమోషన్ తో పాటు ఎకో టూరిజం పోస్టర్లు, బ్రోచర్లను డిప్యూటీ సీఎం కొణిదెల. పవన్ కళ్యాణ్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అటవీ అభివృద్ధి సంస్థ విసి అండ్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ రాజేంద్రప్రసాద్ కజూరియా, విశాఖ రీజియన్ ప్రాజెక్టు చీఫ్ కన్సర్వేటర్ డాక్టర్ జ్యోతి తుల్లి మెల్లి, అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్ ఏఎస్.దినేష్ కుమార్, పాడేరు ఐటీడీఏ ఇన్చార్జి పిఓ అండ్ జాయింట్ కలెక్టర్ అభిషేక్ గౌడ,పాడేరు సబ్ కలెక్టర్ శౌర్యమన్ పటేల్, వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు, తెలుగుదేశం జనసేన పార్టీల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, గిరిజనులు పాల్గొన్నారు.

# నిజనిర్ధారణపేరిట అసత్యప్రచారం వద్దు

-వెన్నెల వలస థర్మల్ ప్రాజెక్ట్ అవసరమే

-టీడీపీ నాయకుడు పేడాడ

**ఆమదాలవలస, ఏప్రిల్ 8, మేజర్ న్యూస్**

ఆమదాలవలస నియోజకవర్గం పరిధిలోని బూర్జ– సరుబుజ్జిలి మండల పరిధిలోగల వెన్నెలవలస వద్ద ఏపీ జెన్ కో థర్మల్ పవర్ కేంద్ర నిర్మాణానికి మోకాలు అడ్డడం కేవలం నియోజకవర్గ అభివృద్ధి, రైతుల – గిరిజనుల ప్రగతి , ఉపాధి అవకాశాలను దెబ్బతీయడమేనని టీడీపీ నాయకుడు పేడాడ జనార్ధనరావు అన్నారు. ఆమదాలవలస మండలం శ్రీహరిపురంలో మంగళవారం విలేకరులతో మాట్లాడుతూఆదివాసీ హక్కులు, 1/70 చట్టం పరిరక్షణ పేరిట అసలైన ప్రగతిని అడ్డుకుంటున్నారని ఆయన ధ్వజమెత్తారు. దీనివలన కలిగే పర్యావరణ కాలుష్యం, ఇతర అభ్యంతరాలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి సమస్యను పరిష్కారించాలని ఆయన సూచించారు. అంతేగాని కేవలం ప్రజా పోరాటం పేరిట పబ్బం గడుపుకోవడానికి ప్రయత్నించవద్దని ఆయన ఆందోళనకారులకు సూచించారు. సోంపేట కాకరాపల్లి ప్రాంతీయులు కాదంటే వెన్నెలవలసకు ఈ ప్రాజెక్ట్ను మార్చారనడం శుద్ధ అబద్ధం. అంతేగాక ఎమ్మెల్యే కూన రవికుమార్పై అభాండాలు వేయడం కేవలం ఈ ప్రాంతీయుల మనోభావాలను దెబ్బతీయడమేనని అభిప్రాయపడ్డారు. ఈ థర్మల్ పవర్ ప్రాజెక్ట్ పేరిట కన్నీరు కార్చే నాయకులు గతంలో ఈ ప్రాంతంలోని ఆమదాలవలస సుగర్



ఫ్యాక్టరీని తెరిపించే విషయంలోనూ, జ్యూట్ ఫ్యాక్టరీల మూసివేసినా, ఇతర పరిశ్రమలు విషయంలోనూ ఏంచే శారని ఆయన ప్రశ్నించారు. నాడు కనిపించని రైతాంగం కష్టాలు ఇప్పుడు కనిపించడం శోచనీయమన్నారు. శ్రీకాకుళం , విజయనగరం , మన్యం జిల్లాల నుంచి వలసలు తగ్గించేందుకు, సుమారు 30 వేల మందికి ఉపాధి అవకాశాలు పెంచేందుకు ఉపకరించే ఇటువంటి ప్రాజెక్ట్ లను ప్రోత్సహించాలని అంతేగాని ప్రజల్లో అపోహలు పెంచేలా వ్యవహరించవద్దని అన్నారు. నిజనిర్ధారణ పేరిట అసత్యాలను ప్రచారం చేయవద్దని అన్నారు.పార్టీలకు అతీతంగా, వివిధ సంఘాలు సంఘటితంగా ఇటువంటి ప్రాజెక్ట్ను స్వాగతించాలని, ప్రభుత్వం ప్రజలకు హానిచేసే పరిశ్రమలను ప్రోత్సహించదని, కీలకమైన ఈ విషయాన్ని ప్రజలు గమనించాలని జనార్ధనరావు కోరారు. ఈ సమావేశంలో ఆమదాలవలస మాజీ మున్సిపల్ ఛైర్మన్ కూన అప్పల నాయుడు, తెలుగుదేశం జిల్లా ఉపాధ్యక్షుడు బోనిగ భాస్కరరావు, సీపాన వెంకటరావు తదితరులు పాల్గొన్నారు

# పురపాలక సంఘంలో నీటి ఎద్దడి నివారణకు ప్రత్యేక చర్యలు

### మున్సిపల్ చైర్మన్ బళ్ళ గిరిబాబు.
### కంకర తవ్వకాలపై చర్యలు తీసుకోవాలి.
### సమావేశంలో కౌన్సిల్ సభ్యులు డిమాండ్.

పలాస,ఏప్రిల్ 08,మేజర్ న్యూస్.

పలాస కాశీబుగ్గ పురపాలక సంఘ పరిధిలో ప్రజలు ఎదుర్కొంటున్న నీటి ఎద్దడి నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని మున్సిపల్ చైర్మన్ బళ్ళ గిరిబాబు స్పష్టం చేశారు.పలాస లో గల మున్సిపల్ సమావేశమందిరంలో మంగళవారం నిర్వహించిన అత్యవసర సమావేశంలో ఆయన మాట్లాడారు. మున్సిపాలిటీకి కావలసినంత ఆర్థిక వనరులు లేకపోవడం వల్ల 3.00 ఎంఎల్డీ నీరు ఉద్దానం ప్రోజెక్టు ద్వారా అందించాలని, కలెక్టర్ ఆదేశాలు మేరకు ఆర్ డబ్ల్యూఎస్ వారు అంగీకరించడంతో పైపులైన్లు నిర్మాణానికి 63.50 లక్షల రూపాయలు అవసరం కానున్న మేరకు ముందస్తు ఉత్తర్వులు ర్యాటీపై ఇవ్వడం జరిగిందని వేసవిలో తాగునీరు ఎద్దడి లేకుండా చూసేందుకు అన్ని విధాలా చర్యలు చేపడుతున్నామని గిరి బాబు తెలిపారు. దీనిపై కోఆప్షన్ సభ్యుడు బమ్మిడి సంతోష్ కుమార్ మాట్లాడుతూ ఉద్దానం ప్రోజెక్టు ద్వారా శిధిలమైన పైపులైన్లు ద్వారా మురుగు నీరు సరఫరా చేయడంతో ఉద్దానం ప్రాంత ప్రజలు రోగాల బారిన పడుతున్నారని ఆ నీటిని సరఫరా చేస్తారా, సుజలస్రవంతి నీటిని సరఫరా చేస్తారా అనేది వివరణ కావాలని కోరారు.దీనిపై డిఇ కనకరాజు మాట్లాడుతూ సుజలస్రవంతి పైపు లైన్ అక్కుపల్లి వరకు ఉందని అక్కడ నుంచి పైపులైను వేసి ఆ నీటినే అందించనున్నామని,హిరమండలం వద్ద నిర్మిస్తున్న ప్రోజెక్టు పూర్తయినప్పటికీ ఏడాది పట్టవచ్చని ఆ నీరు అందుబాటులోనికి వస్తే ఈ నీటిని నిలిపివేసి అదే నీరును ప్రజలకు అందిస్తామని తెలిపారు.కౌన్సిలర్ శిష్టు బృందావతి,కోఆప్షన్ సభ్యుడు బమ్మిడి సంతోష్ కుమార్ మాట్లాడుతూ సర్వే నెం 51, పురుషోత్తపురం కొండ ప్రాంతం నుంచి క్వారీ తవ్వకాలు జరుపుతున్నారని దీని వల్ల ప్రజలకు ఇబ్బందులు కలుగుతున్నాయని, దీనిపై మున్సిపాలిటీకి సమాచారం ఉందా.. ఉంటే తవ్వకాలు జరిపి ఎక్కడికి తరలిస్తున్నారో తెలియజేసి తవ్వకాలు నిలిపవేసేందుకు చర్యలు చేపట్టి మున్సివల్ ఆస్తులు సంరక్షించుకునే చర్యలు చేపట్టాలని కోరారు.దీనిపై కమీషనర్ ఎన్.రామారావు మాట్లాడుతూ తవ్వకాలపై సమాచారం లేదని,రెవెన్యూ అధికారులు నుంచి సమాచారం సేకరించి మున్సిపాలిటీ ఆస్తులు పరిరక్షించే చర్యలు చేపడతామన్నారు.దీనిపై కౌన్సిలర్ దువ్వాడ శ్రీకాంత్ మాట్లాడుతూ గతంలో తనకు అన్ని అనుమతులతో క్వారీ లీజుకు ఇవ్వడం జరిగిందని,కొంత మంది రాజకీయ నాయకులు తనపై కక్షతో క్వారీని నిలిపివేశారని,కూటమి ప్రభుత్వం వచ్చిన తరవాత కేంద్రియ విద్యాలయం కు స్థలం అవసరమని తెలుసుకొని తానే పూర్తి సమ్మతంతో ప్రభుత్వానికి దానిని ఇచ్చివేయడం జరిగిందని అన్నారు.అక్కడ క్వారీ తవ్వకాలు జరిపి ఎంఐజి లేఅవుట్ కు మట్టి అవసరం కనుక వాటిని వినియోగించు కోవాలని కలెక్టర్ అదేశాలు మేరకు వాటిని తరలిస్తున్నట్లు తమకు సమాచారం ఉందని, రివెన్యూ అధికారులు హాజరుకాకపోవడం వల్ల తాను చెప్పవలసి వచ్చిందన్నారు. అదే విదంగా సూదికొండ కొండమ్మతల్లి గుడి ప్రాంతంలో సుమారు కోటి రూపాయలు మట్టి తవ్వకాలు జరిగాయని దానిపై విచారణ చేపట్టి తవ్వకాలు చేపట్టిన వారి నుంచి ఆ సోమ్మును వసూలు చేయాలని కోరారు. దీనిపై చైర్మన్ బల్ల గిరిబాబు మాట్లాడుతూ సమావేశానికి రెవెన్యూ అధికారులు రావాల్సి ఉందని,తవ్వకాలపై అనుమానాలను నివృత్తి



చేసేందుకు వచ్చే సమావేశానికి అయినా అధికారులు వచ్చే విదంగా చూడాలన్నారు. కౌన్సిలర్ దుర్గా శంకర్ పండా మాట్లాడుతూ ఆశీలపాటకు సంభందించి ఎంతెంత వసూలు చేయాలన్న గజిట్ కౌన్సిలర్లుకు ఎందుకు ఇవ్వలేదని ప్రశ్నించారు.అదే విదంగా ఇటీవల ట్యాంకర్లు ద్వారా నీటిని సరఫరా చేయడం ప్రారంభించారని అయితే ఎన్ని ట్యాంకర్లు, ఎన్ని ట్రిప్పులు వార్డుకు వేస్తున్నారనే విషయం కౌన్సిలర్లుకు తెలియడం లేదని దీనిని ఎవరు పర్యవేక్షిస్తున్నారో తెలియడం లేదని,తమ వార్డులో కూడా కమీషనర్ ప్రారంభించారని,కనీసం అక్కడ ఉన్న కౌన్సిలర్ అయిన తనకు కనీసం సమాచారం ఇవ్వకుండా ప్రజాప్రతినిధులను అవమానించే విదంగా ప్రవర్తిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.కమీషనర్ రామారావు మాట్లాడుతూ ఐదు ట్యాంకర్లు ద్వారా 22 ట్రిప్పులు పంపిణీ చేస్తున్నామని దీనిని సచివాలయం ఎమ్యూనిటీ సెక్రటరీ,ఒక ఎఇ పర్యవేక్షిస్తున్నారని చెప్పడంతో దుర్గా శంకర్ పండా కలుగజేసుకుని అయితే ప్రజాప్రతినిధులకు సంభందం లేకుండా అధికారులు గా తామే అన్ని చేసుకుంటామని మీ సమాధానంగా అర్థం అవుతుందన్నారు.

### చైర్మన్ కౌన్సిలర్ మధ్య వాగ్వివాదం.

మున్సిపల్ అత్యవసర సమావేశం ప్రారంభం అయి మొదటి అంశం పూర్తయిన వెంటనే చైర్మన్ బల్ల గిరిబాబు,కౌన్సిలర్ దుర్గాశంకర్ పండా మధ్య వాగ్వివాదం చోటు చేసుకుంది. మొదటి అంశం తాగునీటు పైపులైన్లు నిర్మాణాలపై తెలుసుకునేందుకు కౌన్సిలర్ దుర్గా శంకర్ పండా ప్రశ్నించగా దీనిని చైర్మన్ బల్ల గిరిబాబు అడ్డుకున్నారు.అజెండా పూర్తయిన వరకు ఎవరూ ప్రశ్నలు వేయవద్దని పూర్తయిన తరువాత ఎవరు ప్రశ్నలు వేసిన సమాదానం చెబుతామని అన్నారు.ప్రతీ అంశంపై గతంలో తామ అనుమానాలను నివృత్తి చేసేవిధంగా గత నాలుగేళ్లుగా సమావేశాలు జరిగాయని, ఇప్పుడు కొత్తగా అజెండా పూర్తయిన తరువాత ప్రశ్నించాలంటే అంత వరకు అలా కూర్చోవాలా అని ప్రశ్నించారు.దీనిపై చైర్మన్ గిరిబాబు మాట్లాడుతూ అంతా నా ఇష్టం నా ఇష్టమెచ్చినట్లు సమావేశం నిర్వహిస్తాను తనకు ఆ అధికారం ఉందని ఎవరూ దీనిపై ప్రశ్నించే అవకాశం లేదన్నారు.దీనిపై కౌన్సిలర్ దువ్వాడ శ్రీకాంత్ మాట్లాడుతూ చైర్మన్ మాటలకు వత్తాసు పలుకుతూ అయనకు ఆ హక్కు ఉందని దీనిపై రాద్ధాంతం ఎందకని అన్నారు.దీనిపై కౌన్సిలర్ దుర్గా శంకర్ పండా మాట్లాడుతూ అత్యవసర సమావేశం అంటే ఆదరాబాదరాగా వచ్చామని,ఏమి మాట్లాడకుండా సంతకం పెట్టి వెళ్లిపోమంటే వెళ్లిపోతామని అనడంతో చైర్మన్ కలగజేసుకొని చైర్మన్ కు అవమానపరిచే విదంగా కౌన్సిలర్స్ మాట్లాడుతున్నారని, ఆయనపై క్రమశిక్షణ చర్యలు తీసుకోవడమే కాకుండా అవసరమైతే సస్పెన్షన్ చేసే వరిస్థితి ఉంటుందని హెచ్చరించారు.సమావేశంలో వైస్ చైర్మన్ లు మీసాల సురేష్ బాబు,బోర బుజ్జి,కౌన్సిలర్లు బల్ల రేవతి,తంగుడు ఆశాలత,దువ్వాడ సత్యవతి,శార్వాన గీత, దున్న నిర్మల,సవర సోమేశ్వరరావు,గురిటి సూర్యనారాయణ,పిచ్చుక అజయ్,సనపల సింహాచలం,బెల్లాల శ్రీనివాసరావు తోపాటు మున్సిపల్ అధికారులు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# మెరుగైన విద్యకు మీ వంతు సహకారం..



నరసన్నపేట ఏప్రిల్ 8 మేజర్ న్యూస్ : ప్రభుత్వ పాఠశాలలో మెరుగైన విద్య అందుతుందని, పాఠశాలల పునర్ వైభవానికి విద్యార్థుల తల్లిదండ్రులు అందరూ సహకరించాలని, మెరుగైన విద్య ప్రభుత్వ పాఠశాలలతోనే సాధ్యమని, ప్రభుత్వ పాఠశాలలోనే ప్రతి విద్యార్థిని చేర్పించాలని, మెరుగైన బోధన అందించేందుకు ఉపాధ్యాయుల సిద్ధంగా ఉన్నారని మండల విద్యాశాఖ అధికారులు ఉప్పాడ శాంతారావు, పేడాడ దాలి నాయుడు విజ్ఞప్తి చేశారు. నరసన్నపేట పట్టణంలోని వంశధార కాలనీ పాఠశాల పరిధిలో స్పెషల్ ఎన్రోల్మెంట్ డ్రైవ్ ప్రోగ్రాం ఇంటింటా నిర్వహించిన ఉపాధ్యాయ బృందం తో పాటు పాల్గొని విద్యార్థుల తల్లిదండ్రులచే ఒప్పంద పత్రాలు రాయించారు . ప్రభుత్వ పాఠశాల మనుగడకు ప్రతి ఒక్కరూ సహకరించాలని, నాణ్యమైన విద్య ప్రభుత్వ పాఠశాలలోనే లభిస్తుందని, విద్యాభివృద్ధికి ప్రభుత్వం అనేక పథకాలు అమలు చేస్తుందని, దానిని ప్రతి ఒక్కరూ వినియోగించుకుని, తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని ఉపాధి హామీ పనుల వద్దకు వెళ్లి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు బి. సంతోషి , వంశధార కాలనీ పెద్దలు జయ ప్రకాష్ , ఉపాధ్యాయులు, సిఆర్ఎంటిలు, పాల్గొన్నారు.

## ప్రవేశ పరీక్షకు గుర్తింపు కార్డు తప్పనిసరి..

### - ప్రిన్సిపల్ ఆర్ వి కృష్ణతార.



నరసన్నపేట ఏప్రిల్ 8 మేజర్ న్యూస్ :ఆంధ్రప్రదేశ్ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాలలో (డా.బి. ఆర్.అంబేద్కర్ సెంటినరీ సోషల్ వెల్ఫేర్ జూనియర్ బాలికల కళాశాల, తామరాపల్లి) నందు 2025-26 విద్యా సంత్సరానికి 5వ తరగతి, ఇంటర్ మొదటి సం. ప్రవేశాల కొరకు నిర్వహించే ప్రవేశ పరీక్ష ఏప్రిల్-13 వ తేదీ ఆదివారం జరుగుతుందని ప్రిన్సిపల్ ఆర్ వి కృష్ణ తార ఒక ప్రకటనలో తెలియజేశారు. ఏప్రిల్-13 వ తేదీ (ఆదివారం) ఉదయం 10 గంటల నుండి 12 గంటల వరకు 5 వ తరగతి విద్యార్థులకు మరియు మధ్యాహ్నం 2 గంటల నుండి 4.30 గంటల వరకు ఇంటర్మీడియట్ విద్యార్థులకు ప్రవేశ పరీక్ష నిర్వహించబడును. దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు హాల్ టికెట్స్ ను వెబ్సైటు నుండి పొందగలరు.హాల్ టికెట్ మరియు ఏదైనా ఒక గుర్తింపు కార్డు (ఉదా:ఆధార్ కార్డు) తో పరిక్ష కు హాజరుకాగలరని ఆమె వివరించారు

## కిరాణా షాపులో గుర్తు తెలియని వ్యక్తి చోరీ



మాడుగుల మేజర్ న్యూస్ మాడుగుల మండలం ఘాట్ రోడ్డు జంక్షన్ లో గల అద్దేపల్లి కొండలరావు కిరాణా షాపులో గుర్తుతెలియని వ్యక్తి వెనుక నుండి డోర్ బద్దలు కొట్టి లోపలికి ప్రవేశించి కౌంటర్ లో ఉన్న సుమారు యాభై వేల రూపాయలు దొంగిలించి పోయినట్లు అద్దేపల్లి కొండలరావు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తామని ఎస్ఐ నారాయణరావు తెలిపారు

## టి డి ఆర్ బాండ్ల వద్దు - నగదు కావాలి - మెయిన్ రోడ్డుపై ధర్నా



మునగపాక ఏప్రిల్ 9 మేజర్ న్యూస్ అనకాపల్లి అచ్యుతాపురం రోడ్డు విస్తరణలో స్థలం భవనాలు కోల్పోతున్న బాధితులు తిమ్మరాజుపేటలో మెయిన్ రోడ్ పై మంగళవారం ధర్నా నిర్వహించారు, రాష్ట్ర గవర కార్పొరేషన్ డైరెక్టర్ భీమరశెట్టి శ్రీనివాసరావు, ఏపీ రైతు సంఘం అధ్యక్షులు కర్రి అప్పారావు, ఉప సర్పంచ్ కాండ్రేగుల జగన్ లు మాట్లాడుతూ 2013 భూ సేకరణ చట్ట ప్రకారం ఇల్లు షాపులు కోల్పోయిన వారికి స్థలాలు ఇచ్చి పునరావాసం కల్పించాలని, 100 అడుగుల తర్వాత ఏ విధమైన నిర్మాణాలకు ఇతర అవకాశాలకు ఆటంకాలు లేకుండా అధికారులు పర్మిషన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు, స్ట్రక్చర్ వ్యాల్యూ ని ప్రస్తుత నిర్మాణ ధరకు రెట్టింపు ఇవ్వాలని డిమాండ్ చేశారు, టీడీఆర్ బాండ్లపై బాధితులను అయోమయ పరిస్థితులకు గురి చేస్తున్నారని విమర్శించారు, ఇప్పటికైనా అధికారులు, ఎమ్మెల్యే, ఎంపీ, మంత్రులు టి డి ఆర్ బాండ్లపై పునరాలోచన చేయాలని డిమాండ్ చేశారు,



## మెరుగైన విద్యకు మీ వంతు సహకారం..

నరసన్నపేట ఏప్రిల్ 8 మేజర్ న్యూస్ : ప్రభుత్వ పాఠశాలలో మెరుగైన విద్య అందుతుందని, పాఠశాలల పునర్ వైభవానికి విద్యార్థుల తల్లిదండ్రులు అందరూ సహకరించాలని, మెరుగైన విద్య ప్రభుత్వ పాఠశాలలతోనే సాధ్యమని, ప్రభుత్వ పాఠశాలలోనే ప్రతి విద్యార్థిని చేర్పించాలని, మెరుగైన బోధన అందించేందుకు ఉపాధ్యాయుల సిద్ధంగా ఉన్నారని మండల విద్యాశాఖ అధికారులు ఉప్పాడ శాంతారావు, పేడాడ దాలి నాయుడు విజ్ఞప్తి చేశారు. నరసన్నపేట పట్టణంలోని వంశాధార కాలనీ పాఠశాల పరిధిలో స్పెషల్ ఎన్రోల్మెంట్ డ్రైవ్ ప్రోగ్రాం ఇంటింటా నిర్వహించిన ఉపాధ్యాయ బృందం తో పాటు పాల్గొని విద్యార్థుల తల్లిదండ్రులచే ఒప్పంద పత్రాలు రాయించారు . ప్రభుత్వ పాఠశాల మనుగడకు ప్రతి ఒక్కరూ సహకరించాలని, నాణ్యమైన విద్య ప్రభుత్వ పాఠశాలలోనే లభిస్తుందని, విద్యాభివృద్ధికి ప్రభుత్వం అనేక పథకాలు అమలు చేస్తుందని, దానిని ప్రతి ఒక్కరూ వినియోగించుకుని, తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని ఉపాధి హామీ పనుల వద్దకు వెళ్లి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు బి. సంతోషి , వంశధార కాలనీ పెద్దలు జయ ప్రకాష్ , ఉపాధ్యాయులు, సిఆర్ఎంటిలు, పాల్గొన్నారు.

## నడగాంలో భూహక్కుల రీసర్వే అవగాహన..



నరసన్నపేట ఏప్రిల్ 8 మేజర్ న్యూస్ :
నడగాం రెవిన్యూ గ్రామంలో భూముల రీ సర్వే ఫేస్ 2 అవగాహన కార్యక్రమాన్ని తహసిల్దార్ టి సత్యనారాయణ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఖచ్చితమైన భూహక్కుదారులను గుర్తించేందుకు భూముల రీ సర్వే ప్రక్రియను వేగవంతం చేస్తున్నట్లు, ప్రజలందరూ సంపూర్ణ సహకారం అందించాలని తాహసిల్దార్ సూచించారు. ఈ కార్యక్రమంలో డి ఐ ఓ ఎస్, ఆర్ఎస్ డిటి, ఎమ్మెస్, ఆర్ ఐ, వీఆర్వోస్, వీఎస్, గ్రామ ప్రజలు పాల్గొన్నారు. రీ సర్వేలో రైతులకు ఉండే సమస్యలను అడిగి తెలుసుకుని, వాటిని పరిష్కరించే మార్గము సూచించిన తహసీల్దార్ సర్పంచ్ ప్రతినిధి లుకులాపు రవికుమార్, గొట్ట ధర్మారావు, రైతులు, సచివాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## మే 10న జాతీయ లోక్ అదాలత్



శ్రీకాకుళం, ఏప్రిల్ 8, మేజర్ న్యూస్: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాల మేరకు, శ్రీకాకుళం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో రాబోయే మే 10న జిల్లా స్థాయిలో జాతీయ లోక్ అదాలత్ నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి, న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ జునైద్ అహ్మద్ మౌలానా మాట్లాడుతూ, న్యాయపరమైన సమస్యలు ఎదుర్కొంటున్న పౌరులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని, లోక్ అదాలత్ ద్వారా శాంతియుతంగా, పరస్పర అంగీకారంతో తమ సమస్యలకు పరిష్కారం పొందవచ్చని సూచించారు. జాతీయ లోక్ అదాలత్కు సంబంధించిన ఏర్పాట్లను జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి ఆర్. సన్యాసినాయుడుతో కలిసి ఆయన సమీక్షించారు. ప్రజల సహకారం ద్వారా మరిన్ని కేసులు రాజీమార్గంతో పరిష్కారమవుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. లోక్ అదాలత్లు న్యాయ వ్యయాలను తగ్గించి, వేగవంతమైన న్యాయం అందించడంలో ముఖ్య పాత్ర పోషిస్తున్నాయని ఆయన వివరించారు.

# శ్రీకాకుళం జిల్లా అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి

### మంత్రులు శ్రీనివాస్, అచ్చెన్నాయుడు
### సమగ్ర సమీక్షలో పలు కీలక నిర్ణయాలు




శ్రీకాకుళం, ఏప్రిల్ 8, మేజర్ న్యూస్: జిల్లా అభివృద్ధిపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని జిల్లా ఇన్చార్జ్ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ పేర్కొన్నారు. కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ అధ్యక్షతన కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన సహచర మంత్రి, వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడుతో కలిసి పాల్గొన్నారు. జిల్లాలో అభివృద్ధి పనుల పురోగతిపై వివిధ శాఖల అధికారులతో సమగ్ర సమీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీనివాస్ మాట్లాడుతూ, జిల్లా నరేగా పథకం కింద ఈ ఆర్థిక సంవత్సరానికి రూ.500 కోట్ల మెటీరియల్ కాంపోనేంట్ పనులు చేపట్టాలని ఆదేశించారు. గత సంవత్సరాల పెండింగ్ పనులను వేగంగా పూర్తి చేయాలని సూచించారు. భూగర్భజలాల పెంపునకు చెక్ డ్యామ్లు, ఇంకుడు గుంతలు, పల్లె పుష్కరిణిలు, ఫిష్ డ్రై ప్లాట్ఫాంలు, ఫామ్ పాండ్స్ నిర్మాణానికి ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. మంత్రి అచ్చెన్నాయుడు మాట్లాడుతూ, వ్యవసాయ రంగంలో నిర్మాణాత్మక అభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. 2014-19 మధ్య కాలంలో నిర్మించిన చెత్త నుంచి సంపద యూనిట్లను తిరిగి ఉపయోగంలోకి తేవాలని అధికారులను ఆదేశించారు. రైతులకు మద్దతుగా వ్యవసాయ సంబంధిత పథకాలను సమర్థవంతంగా అమలు చేయాలని అన్నారు. రహదారుల అభివృద్ధిపై సమీక్షిస్తూ, జిల్లాలో గుంతలేని రోడ్ల పనులు ఇప్పటికే 96 శాతం పూర్తయ్యాయని, వేసవి ముగిసేలోపు మిగిలిన పనులన్నీ పూర్తి చేయాలని మంత్రి అచ్చెన్నాయుడు ఆదేశించారు. ఆముదాలవలస%-%శ్రీకాకుళం రోడ్డు విస్తరణ పనుల్లో శ్రీకాకుళం టౌన్ లిమిట్స్లో ఆస్తి నష్టం జరిగే వారికి రూ.7 కోట్లు నష్టపరిహారం మంజూరుకు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని చెప్పారు. పెద్దపాడు రోడ్డు విస్తరణలో భాగంగా కొత్త విద్యుత్ స్తంభాల కోసం రూ.35 లక్షలు కలెక్టర్ నిధుల నుంచి మంజూరు చేస్తున్నట్లు ప్రకటించారు. రాగోలులో జెమ్స్ ఆసుపత్రి ఎదుట రూ.2.92 కోట్లతో సైనిక్ భవన్ నిర్మాణానికి త్వరలోనే శంకుస్థాపన జరగనున్నట్లు వెల్లడించారు. కే ఆర్ స్టేడియం పనుల పురోగతిపై సమీక్షించాలని, కలెక్టరేట్ ఇంటిగ్రేటెడ్ కాంప్లెక్స్ ప్రారంభోత్సవానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాకకు వీలుగా అనుకూలమైన ముహూర్తాలు వెంటనే సిద్ధం చేయాలని సూచించారు. వంశధార టెయిలెండ్ కి ఈ ఏడాది కూడా నీరు ఇచ్చేలా ఇప్పటి నుంచే ప్రణాళికలు సిద్ధం చేయాలని, షట్టర్ల సమస్యకు శాశ్వత పరిష్కారం చూడాలని ఆదేశించారు. సీఆడీ కేసు ప్రస్తుత స్థితిపై ఆరా తీశారు. బిఆర్ఆర్ వంశధార ప్రాజెక్టు పనుల ప్రస్తుత పరిస్థితులను, నేరడి బ్యారేజీ నిర్మాణంలో ఒడిస్సా తో వస్తున్న అడ్డంకులపై మంత్రులు సుదీర్ఘంగా సమీక్ష చేశారు. పర్యాటక అభివృద్ధిపై మాట్లాడుతూ, జిల్లాలో టెంపుల్ టూరిజాన్ని ప్రోత్సహించేందుకు ప్రత్యేక ప్రణాళికలు రూపొందించాలని మంత్రులు ఆదేశించారు. ముఖ్యంగా తీరప్రాంత బీచ్లను పర్యాటక ఆకర్షణగా అభివృద్ధి చేయాలని సూచించారు. విద్యా, వైద్య ఆరోగ్య, సర్వశిక్షా అభియాన్, బీసీ సంక్షేమం వంటి అంశాలపై సమీక్ష కొనసాగింది. కిడ్నీ సంబంధిత మరణాలపై పత్రికల్లో వచ్చిన కథనాల నేపథ్యంలో తగిన చర్యలు తీసుకోవాలని మంత్రి అచ్చెన్నాయుడు అధికారులకు సూచించారు. అంతకుముందు, ప్రతి నియోజకవర్గానికి ఒక ఎంఎస్ఎంఈ పార్కు ఏర్పాటు చేయాలన్న లక్ష్యంతో చర్యలు తీసుకోవాలని మంత్రులు సూచించారు. టెక్కలిలో ఇందుకోసం 20 ఎకరాలు సిద్ధం చేయాలని మంత్రి శ్రీనివాస్ పేర్కొన్నారు. అలాగే, నరసన్నపేట నియోజకవర్గంలోని జమ్ములో 35 ఎకరాల భూమిని ఇప్పటికే గుర్తించామని చెప్పారు. ఆయా నియోజకవర్గాల ఎమ్మెల్యేల అభిప్రాయాల మేరకు స్థల సమీకరణ చేపట్టాలని అధికారులను ఆదేశించారు. జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ మాట్లాడుతూ, జిల్లాలో వివిధ శాఖల ద్వారా చేపడుతున్న అభివృద్ధి పనుల ప్రస్తుత స్థితిని మంత్రులకు వివరించారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం, పంచాయతీ రాజ్, రహదారులు భవనాలు శాఖ ఇతర ముఖ్యమైన శాఖల పురోగతిని గణాంకాలతో సహా తెలియజేశారు. పెండింగ్ పనులను పూర్తి చేయడానికి తీసుకుంటున్న చర్యలను, కొత్తగా చేపట్టాల్సిన పనుల ప్రణాళికలను ఆయన మంత్రులకు నివేదించారు. పర్యాటక అభివృద్ధికి ఉన్న అవకాశాలను విద్యా, వైద్య ఆరోగ్య శాఖలలో మరింత మెరుగుదల కోసం చేస్తున్న ప్రయత్నాలను కూడా ఆయన వివరించారు. ఈ సమావేశంలో ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు, ఎమ్మెల్యేలు బగ్గు రమణమూర్తి, గొండు శంకర్, మామిడి గోవిందరావు, తూర్పు కాపు కార్పొరేషన్ చైర్పర్సన్ పాలవలస యశస్వి, జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్, తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు

# కిలిమంజీరా, రష్యా ఎల్బ్రోస్ కు సిక్కోలు తేజం

- పేదరికం అడ్డుతో కల, కలలుగానే
- దాతలు సహకరిస్తే జిల్లాకు మరో చరిత్ర
- లయన్ డా. పైడి సింధూర



శ్రీకాకుళం ఏప్రిల్ 8 మేజర్ న్యూస్:
పేదరికం అడ్డుతో కల, కలలుగానే మిగిలిపోతాయని, మనసున్న దాతలు సహకారమందిస్తే శ్రీకాకుళం జిల్లా మరో చరిత్ర తిరగరాస్తుందని లైన్స్ క్లబ్ శ్రీకాకుళం సెంట్రల్ కార్యదర్శి లయన్ డా. పైడి సింధూర మంగళవారం అన్నారు. స్థానిక లైన్స్ క్లబ్ సెంట్రల్ కార్యాలయంలో ఆమె మాట్లాడుతూ శ్రీకాకుళం జిల్లా, టెక్కలి మండలం, కొండ భీంపురం గ్రామానికి చెందిన సారా.చిరంజీవి చిన్ననాటి నుండి పర్వతారోహణ చెయ్యాలనే పట్టుదలతో బీపీఈడి చదువుకొని, ఆంధ్రప్రదేశ్ నుంచి మౌంటెన్ కిలిమంజారో పర్వతం, రష్యా ఎల్రోస్ కి అర్హత సాధించారని, ఆర్థిక స్తోమత లేక, తన చిరకాల కోరిక అలానే మిగిలిపోయిందన్నారు. దాతలు సహకరిస్తే, మౌంట్ ఎవరెస్ట్ లాంటి పెద్ద పెద్ద మౌంటెన్ అధిరోహించి, మన దేశానికి మంచి పేరు తీసుకొస్తారని, విత్అవుట్ ఆక్సిజన్ సిలిండర్లతో అధిరోహించడం నా కర్తవ్యం అని తెలపటం విశేషమన్నారు. జీవితంలో ఒక గమ్యాన్ని చేరుకోవాలంటే కఠోర శ్రమతో పాటు, అదృష్టము కలిసిరావాలని, చిరంజీవి లాంటి వ్యక్తులకు దాతలు గాని, స్వచ్ఛంద సంస్థలు గాని, ప్రభుత్వం గాని, జిల్లా అధికారులుగాని ఆదుకుంటే తప్పకుండ గమ్యాన్ని చేరుకోవటమే కాకుండా దేశానికి తప్పక పేరు ప్రఖ్యాతులు తెస్తారనటంలో సందేహం లేదని, మా వంతు సహకారం తప్పక అందిస్తామని, లైన్స్ క్లబ్ మెంటార్ నటుకుల.మోహన్ బృందం తెలిపారు. చిరంజీవి మాట్లాడుతూ అడిగిన వెంటనే నాకు వెన్ను తట్టి ప్రోత్సాహించిన లైన్స్ క్లబ్ సెంట్రల్ శ్రీకాకుళం వారికి, నా సలహాదారుడు ఎమర్జెన్సీ బ్లడ్ సర్వీస్ నంది. ఉమా శంకర్ లకు ధన్యవాదాలని, ఈ పేదవాడి కలను నిజం చేస్తారని మనస్ఫూర్తిగా కోరుకుంటు, ఆర్థికంగా సహాయం చేయాలనుకునేవారు నా ఫోన్ పే (9866370792) ద్వారా చేయవచ్చన్నారు.

# అడుగంటిన మహేంద్ర తనయ.. వేసవి పంటకు కష్టాలు

## లిఫ్ట్ ఇరిగేషన్ మంజూరు చేయాలంటున్న రైతులు



మెలియాపుట్టి. ఏప్రిల్ 8. మేజర్ న్యూస్....

మెలియాపుట్టి మండల కేంద్రం మీదుగా పలు గ్రామాలకు ఆనుకొని ప్రవహిస్తూ ఉన్న మహేంద్ర తనయ నది పూర్తిగా అడుగంటి పోవడంతో.. వేసవి పంట పండిస్తున్న రైతులకు అవస్థలు తప్పడం లేదు. సాగునీరు లేక బోర్లలో నీరు అడుగంటిపోయి, వరి ,మొక్కజొన్న ఇతర పంటలు ఎండిపోతున్నాయని మెలియాపుట్టి, కొసమాల, వసుంధర, రట్టిని తదితర గ్రామాల రైతులు ఆందోళన చెందుతున్నారు. మహేంద్ర తనయ నది పరివాహక ఎగువ భాగంలో ఒడిస్సాకు చెందినవారు ఆయా గ్రామాల వద్ద నదికి అడ్డముగా ఇసుక మూటలతో అడ్డుకట్టలుగా వేసి దిగువ ప్రాంతానికి నీరు ప్రవహించకుండా చేస్తూ ఉండడంతో.. రైతులు సాగునీటి కష్టాలకు గురవుతున్నారు. అదే విధముగా మూగజీవాలు తాగేందుకు నీరు లేదు అప్పులు చేసి పంటలు పండించినప్పటికీ చివరి దశలో సాగునీరు అందక పంటకు నష్టం జరుగుతుందని రైతులు లబోదిబోమంటున్నారు. పాతపట్నం ఎమ్మెల్యే మామిడి గోవిందరావు, అధికారులు స్పందించి రైతుల కష్టాలను చూసి మెలియాపుట్టి ఉద్దానం వాటర్ గ్రిడ్ నుండి చింతల గాదింగ చెరువుకు నీరు మళ్లించి రైతులకు సాగునీరు అందించాలని రైతులు కోరుతున్నారు. మెలియాపుట్టిలో లిఫ్ట్ ఇరిగేషన్ ఏర్పాటు చేసి రైతులకు సాగునీరు అందించాలని రైతులు కోరుతున్నారు. ఇప్పటికైనా ఒడిస్సా, ఆంధ్ర రాష్ట్రాలకు చెందిన ప్రజాప్రతినిధులు అధికారులు స్పందించి సమన్వయంతో పని చేసినట్లయితే.. మహేంద్ర తనయ నదిలో నీరు రైతుల అవసరాల మేరకు సక్రమంగా సరఫరా అవుతుందని రైతులు చెబుతున్నారు. ప్రతి ఏడాది వేసవి పంటలు పండించే సమయంలో మధ్యలోనే అర్ధాంతరంగా మహేంద్ర తనయ అడుగంటి పోవడంతో సమస్యలు ఎదురవుతున్నాయని లిఫ్ట్ మంజూరు చేయడం వల్ల సమస్యలు పరిష్కారం జరుగుతుందని మండల ప్రజలు కోరుతున్నారు.

# పట్టణాభివృద్ధికి ప్రణాళిక చేస్తున్నాం: ఎమ్మెల్యే శంకర్



శ్రీకాకుళం, ఏప్రిల్ 08, మేజర్ న్యూస్ : పట్టణంలోని విశాఖ బి కాలనీ, ఈ కాలనీ, గోవింద్ నగర్ శ్రీనివాస నగర్ మహాలక్ష్మి నగర్, సాయి లక్ష్మీ నగర్, ప్రాంతాల్లో డ్రైనేజీ వ్యవస్థ పూర్తిగా లేదని, గత ప్రభుత్వం ఈ ప్రాంతాన్ని పూర్తిగా నిర్వీర్యం చేసిందని ప్రస్తుతం ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేసేందుకు ప్రణాళిక చేస్తున్నామని శ్రీకాకుళం నియోజకవర్గ శాసనసభ్యులు గొండు శంకర్ తెలిపారు. మంగళవారం పలు కాలనీలో ఎమ్మెల్యే పర్యటించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, ఈ కాలనీలో సిసి రోడ్లు డ్రైనేజ్ నిర్మాణాలు చేపడతామని త్వరలో ఆ పనులు ప్రారంభించి, ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేస్తామని తెలిపారు. పట్టణంలో మంచి ప్రాంతాలని ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేసే బాధ్యత ప్రభుత్వంపై ఉందని త్వరలో పనులు ప్రారంభించే విధంగా ఏర్పాటు చేస్తామని తెలిపారు, ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ హెల్త్ ఆఫీసర్ స్థానిక నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# ఏరియా ఆసుపత్రి సమీక్ష స్పీకర్ అయ్యన్న సమావేశం

## అనకాపల్లి జిల్లా కలెక్టర్ విజయ్




నర్సీపట్నం ఏప్రిల్ 8 మేజర్ న్యూస్: నర్సీపట్నం ఎన్టీఆర్ ఏరియా హాస్పిటల్ అభివృద్ధి కమిటీ సమీక్ష సమావేశం మంగళవారం ఆసుపత్రి మీటింగ్ హాల్లో జరిగింది. ఈ కార్యక్రమానికి సభాపతి స్పీకర్ అయ్యన్నపాత్రుడు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆయనతో పాటు అనకాపల్లి జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్, డి.సి.హెచ్.ఓ డాక్టర్ శ్రీనివాసరావు, డి.ఎం.హెచ్.ఓ డాక్టర్ జ్యోతి, హాస్పిటల్ సూపరింటెండెంట్ డాక్టర్ సుధా శారద, జనసేన నియోజకవర్గ ఇంచార్జ్ సూర్యచంద్ర పాల్గొన్నారు.సమీక్ష సమావేశంలో ప్రారంభంగా, నాతవరం మండలం గునుపూడి ప్రభుత్వ ఆసుపత్రికి ఎన్ఆర్ఐ వెంకట్ రామదాస్ వారి తల్లి లక్ష్మీ రామదాసు గారి పేరుతో రూ. 1.30 లక్షల విలువైన వైద్య పరికరాలను స్పీకర్ అయ్యన్నపాత్రుడు చేతుల మీదుగా స్థానిక నాయకులకు అందజేశారు. అలాగే, సీఎంఆర్ అధినేత మా ఊరి వెంకటరమణ గారు రెండు లక్షల రూపాయల విలువైన బెడ్ షీట్స్‌ను నర్సీపట్నం సీఎంఆర్ మేనేజర్ చేతుల మీదుగా అందజేశారు.ఈ సందర్భంగా స్పీకర్ మాట్లాడుతూ, సి.ఎస్.ఆర్. గ్రాంట్ ద్వారా సుమారు 35 లక్షల రూపాయల విలువైన అత్యాధునిక అంబులెన్స్‌ను మంజూరు చేసినందుకు జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్ కు కృతజ్ఞతలు తెలిపారు. నర్సీపట్నం హాస్పిటల్‌కు సంబంధించిన నిధులపై డిసిహెచ్ఓ శ్రీనివాస్ గారిని అడగగా, ప్రస్తుతం రూ. 70 లక్షల నిధులు ఉన్నాయని ఆయన తెలిపారు. హాస్పిటల్ అభివృద్ధికి ఆ నిధులను వినియోగించాలని కమిటీకి స్పీకర్ సూచించారు.కొత్తగా నిర్మించిన భవనానికి సోలార్ ప్యానెల్స్ ఏర్పాటు చేయడం వల్ల విద్యుత్ బిల్లుల భారం తగ్గుతుందని అభిప్రాయపడ్డారు. హౌస్ కీపింగ్ సక్రమంగా జరగడం లేదని ఫిర్యాదులు వచ్చిన నేపథ్యంలో, తగిన చర్యలు తీసుకోవాలని కమిటీ సభ్యులను ఆదేశించారు. న్యూ బోర్న్ కేర్ యూనిట్‌లో సిబ్బంది మంజూరుకు సంబంధించిన ఆదేశాలు జారీ చేశారు.పాత భవనంలో ఉన్న త్రాగునీటి బోర్ వెల్ పనిచేయకపోవడం వల్ల మరో బోర్ తవ్వించాలని చర్చించారు. అలాగే, పోస్టుమార్టం గదిని పాత భవనానికి మార్చాలని సూచించారు. నియోజకవర్గంలోని అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు వేడి నీటి గీసర్లను సోలార్ ఆధారంగా ఏర్పాటు చేయాలని కలెక్టర్‌కు సలహా ఇచ్చారు. అలాగే, మండలాల స్థాయిలో ప్రాథమిక కేంద్రాల్లో అత్యవసర చికిత్సల కోసం ప్రత్యేక గదులు ఏర్పాటు చేసి, మూడు నుంచి నాలుగు మంచాలు, అవసరమైన పరికరాలు సి.ఎస్.ఆర్. ఫండ్స్ ద్వారా ఏర్పాటు చేస్తామని తెలిపారు.నాతవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని ఫార్మసిస్ట్ జాగరాపు వెంకటరావుపై వస్తున్న ఫిర్యాదులపై డి.ఎం.హెచ్.ఓ 24 గంటల్లో చర్యలు తీసుకోవాలని స్పీకర్ ఆదేశించారు. ఆశా వర్కర్లు ప్రభుత్వ ఆసుపత్రికి తక్కువగా డెలివరీ కేసులు పంపించి, ప్రైవేట్ హాస్పిటల్స్‌కు తరలిస్తున్నట్టు ఆరోపించారు. గత సంవత్సరం 398 డెలివరీ కేసులు, ఈ సంవత్సరం 498 కేసులు నర్సీపట్నంలోని ప్రముఖ ప్రైవేట్ హాస్పిటల్స్ అయిన వెంకటేశ్వర హాస్పిటల్, లైఫ్ లైన్ హాస్పిటల్ లకు వెళ్లినట్టు గౌరవ స్పీకర్ వివరించారు. దీనిపై సమగ్ర విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.డిప్యూటీ డి.ఎం.హెచ్.ఓ మండలాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను ఎప్పుడైనా సందర్శించారా అని ప్రశ్నించిన స్పీకర్, కనీసం మూడు నెలలకోసారి ప్రతి కేంద్రాన్ని సందర్శించాలని స్పష్టంగా తెలిపారు.ఈ సమీక్ష సమావేశంలో హాస్పిటల్ అభివృద్ధి కమిటీ సభ్యులు, మండలాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యులు, ఇతర అధికారులు పాల్గొన్నారు

## ఉపాధి పని చేస్తూ పడిపోయిన కూలీకి గాయాలు



మెలియాపుట్టి. ఏప్రిల్. 8. మేజర్ న్యూస్....

ఉపాధి హామీ పథకంలో కూలీకి గాయాలు అయిన సంఘటన మంగళవారం మెలియాపుట్టి మండలంలోని పట్టుపురం గ్రామంలో చోటుచేసుకుంది. పట్టుపురం గోసాల చెరువు వద్ద తమ్మినాన తులసమ్మ ఉపాధి హామీ పనులు పనిచేస్తూ పడిపోవడంతో ఎడమ చేయి విరిగిపోయింది. వెంటనే తోటి వేతనదారులు చాపర పీహెచ్సీ కి తీసుకువెళ్లి ప్రథమ చికిత్స చేయించారు. అనంతరం ఆమెకు మెరుగైన వైద్య సేవల నిమిత్తం టెక్కలి ఆసుపత్రికి తరలించారు.ఈ విషయాన్ని ఫీల్డ్ అసిస్టెంట్ అధికారులకు తెలియజేశారు. ఈ విషయాన్ని తెలుసుకున్న ఉపాధి ఏపీవో టి .రవి సంఘటన స్థలానికి చేరుకొని పరిశీలించారు.

## ఆయుష్మాన్ ఆసుపత్రిని ప్రారంభించిన జిల్లా కలెక్టర్ విజయ్ కృష్ణన్ స్పీకర్ అయ్యన్నపాత్రుడు.



నర్సీపట్నం: ఏప్రిల్ 8 మేజర్ న్యూస్ :: నర్సీపట్నం ప్రాంత ప్రజలకు ఇంతవరకు ఎన్నడూ కనీ విని ఎరగని రీతిలో ఆయుష్మాన్ ఆసుపత్రిని స్పీకర్ అయ్యన్నపాత్రుడు ప్రత్యేక శ్రద్ధతో మంజూరు చేసినందుకు పట్టణ ప్రజలు తమ సంతోషాన్ని వ్యక్తపరిచారు. నాయ కుడు అంటే ఇలా ఉండాలి అని ప్రజలు మెచ్చుకుం టున్నారు. నర్సీపట్నంలో మంగళవారం నాడు ఆయుష్మాన్ ఆరోగ్యం మందిర్‌ను స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు , అనకాపల్లి జిల్లా కలెక్టర్ శ్రీ విజయ కృష్ణన్ గారి చేతుల మీదుగా ప్రారంభించారు. అనంతరం యోగ విద్యార్థిని, విద్యార్థులు యోగాసనాలు వేశారు.హాస్పిటల్ నిర్మా ణంలో సహకరించినందుకు గాను జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్‌ను స్పీకర్ అయ్యన్నపాత్రుడు దంపతులతో కలిసి సత్కరించారు.ఈ సంద ర్భంగా స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు గారు మాట్లాడుతూ, "ఏడు సంవత్సరాల క్రితం ప్రారంభించిన ఈ హాస్పిటల్ ఈరోజు పూర్తయి ప్రజల సేవకు సిద్ధమవడం సంతోషకరమైన విషయం అని అన్నారు.ఈ హాస్పిటల్‌లో దీర్ఘకాలిక వ్యాధులకు ఆయుర్వేద వైద్య విధానంలో మందులు అందించనున్నట్లు తెలిపారు. ముఖ్యంగా చర్మవ్యాధులు, ఇతర అన్ని రకాల వ్యాధులకు ఆయుర్వేద చికిత్స అందుబాటులో ఉంటుందన్నారు. త్వరలోనే ఈ ఆయుష్మాన్ ఆరోగ్యం మందిర్‌లో పంచకర్మ సేవలు కూడా ప్రారంభిస్తామని చెప్పారు. యోగాసనాల ద్వారా అనేక రోగాలు తగ్గించుకోవచ్చని పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలలలో కనీసం ఒక్కో పాఠశాలకు పదిమంది విద్యార్థులకు యోగాసనాలు నేర్పించాల్సిందిగా సూచించారు.ఈ కార్యక్రమంలో చింతకాయల పద్మావతి, జడ్పిటిసి రమణమ్మ, డిసిహెచ్ఓ డాక్టర్ శ్రీనివాసరావు, డీఎంహెచ్ఓ డాక్టర్ జ్యోతి, ఆయుష్ రీజినల్ డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ ఝాన్సీ లక్ష్మి, డాక్టర్ సుధా శారద, డాక్టర్ బి.ఎస్. యశోదాదేవి, డాక్టర్ పి. దస్తగిరి తదితరులు పాల్గొన్నారు.

## దొంగల శ్రీను కుటుంబానికి ఆర్థిక సహాయం



నక్కపల్లి: మండలంలోని చిన దొడ్డిగల్లు గ్రామానికి చెందిన దొంగల శ్రీను కొబ్బరి దింపుడు కార్మికుడిగా పని చేస్తున్నాడు. ప్రమాదశాస్తు చెట్టుపై నుంచి పడి శ్రీనుకు వెన్నుపూస విరిగిపోయింది. తన వైద్యానికి లక్షలాది రూపాయలకు కావాలని వైద్యులు తెలిపారు. విషయం తెలుసుకున్న నక్కపల్లి గ్రామస్తులు మేడేటి శంకర్, కక్కిరాల సురేష్ ,అల్లరి శ్రీనివాస్ ,ముద్దా త్రినాథులు శ్రీను కుటుంబాన్ని పరామర్శించి నిత్య అవసర వస్తువులు, కొంత ఆర్థిక సహాయాన్ని అందజేశారు. దాతలు ఎవరైనా ముందుకు వచ్చి ఆ కుటుంబాన్ని ఆదుకోవాలని వారు తెలిపారు



## ఆర్.శివరాంపురంలో ఘనంగా బిజెపి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

బుచ్చయ్యపేట, ఏప్రిల్ 8, మేజర్ న్యూస్: మండలంలో ఆర్.శివరాంపురం గ్రామంలో సోమవారం భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బిజెపి పార్టీ జనరల్ సెక్రెటరీ గొలగాని శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ దేశ అభివృద్ధి గురించి భారత ప్రధాని నరేంద్ర మోడీ ఎంతో శ్రమిస్తున్నారు. రానున్న కాలంలో దక్షిణాది రాష్ట్రాలలో బిజెపి జండా ఎగరవేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామంలో ఉన్న బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పచ్చిమేశ్వరి అమ్మవారిని దర్శించుకున్న రాంప్రసాద్



సంతబొమ్మాళి, ఏప్రిల్ 8,మేజర్ న్యూస్ : ఒడిస్సా రాష్ట్రం గంజాం జిల్లా జయంతిపురం గ్రామంలో అతి పురాతన కాలం 500 సంవత్సరాల చరిత్ర గల ఆనాటి రాజుల పరిపాలనలో వెలసి ఉన్న శ్రీ పచ్చిమేశ్వరి అమ్మవారి ఆలయ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమాలు గత తొమ్మిది రోజులుగా జయంతిపురం గ్రామంలో అంగ రంగ వైభవంగా హిందూ ఆచార సంప్రదా యాలు నడుమ అట్టహాసంగా నిర్వహిస్తున్నారు. ఈ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమంలో భాగంగా కమిటీ ఆహ్వానం మేరకు శ్రీ పచ్చిమేశ్వరి దేవాలయం ప్రతిష్ట కార్యక్రమానికి వెళ్లిన ఆట్టాడ రాంప్రసాద్ కు జయంతిపురం సర్పంచ్ మరియు ఆలయ కమిటీ సభ్యులు ఘనంగా స్వాగతం పలికే ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం ఆలయ మందిరంలో మండపం వద్ద దుశాలలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో మర్రిపాడు గ్రామ పంచాయతీ యువకులు పాల్గొన్నారు.

## నడగాంలో భూహక్కుల రీసర్వే అవగాహన..



నరసన్నపేట ఏప్రిల్ 8 మేజర్ న్యూస్ :

నడగాం రెవిన్యూ గ్రామంలో భూముల రీ సర్వే ఫేస్ 2 అవగాహన కార్యక్రమాన్ని తహసిల్దార్ టి సత్యనారాయణ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఖచ్చితమైన భూహక్కుదారులను గుర్తించేందుకు భూముల రీ సర్వే ప్రక్రియను వేగవంతం చేస్తున్నట్లు, ప్రజలందరూ సంపూర్ణ సహకారం అందించాలని తాహసిల్దార్ సూచించారు. ఈ కార్యక్రమంలో డి ఐ ఓ ఎస్, ఆర్ఎస్ డిటి, ఎమ్మెస్, ఆర్ ఐ, వీఆర్వోస్, వీఎస్, గ్రామ ప్రజలు పాల్గొన్నారు. రీ సర్వేలో రైతులకు ఉండే సమస్యలను అడిగి తెలుసుకుని, వాటిని పరిష్కరించే మార్గము సూచించిన తహసీల్దార్ సర్పంచ్ ప్రతినిధి లుకులాపు రవికుమార్, గొట్ట ధర్మారావు, రైతులు, సచివాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు వెడల్పు పనులు నిలుపుదల చేయాలని సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ధర్నా



ఆనందపురం ఏప్రిల్ 8 మేజర్ న్యూస్ మండలంలోని వేముల వలస పంచాయితీ పరిధిలోని భీమిలి క్రాస్ రోడ్డు నుంచి భీమునిపట్నం గొల్లలపాలెం వరకు చేయనున్న రోడ్డు వెడల్పు పనులు నిలుపుదల చేయాలని డిమాండ్ చేస్తూ మంగళవారం సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో స్థానిక ప్రజలు, రైతులు ఆనందపురం తాసిల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం భీమిలి డివిజన్ కార్యదర్శి ఆర్ఎస్ఎన్ మూర్తి పాల్గొని మాట్లాడుతూ మెట్రోపాలిటన్ రీజినల్ డెవలప్‌మెంట్ మాస్టర్ ప్లాన్లో భాగంగా ఇటీవల భీమిలి క్రాస్ రోడ్డు నుంచి గొల్లలపాలెం వరకు 200 అడుగులు రోడ్డు వెడల్పు చేయడానికి మాస్టర్ ప్లాన్ రూపొందించారు. పరిసర ప్రాంత ప్రజలకు పబ్లిక్ నోటీసులు కూడా జారీ చేశారు. కాగా 200 అడుగుల వెడల్పున రోడ్డు అవసరం లేదని స్థానిక ప్రజలు, రైతులు అంటున్నారన్నారు.. భీమిలి క్రాస్ రోడ్డు నుంచి రోడ్డుకు ఇరువైపుల గల బొడ్డపాలెం, గొల్లలపేట, మన్యాలపేట తదితర ప్రాంతాలలో సుమారుగా 200 కుటుంబాలు చిన్న, చిన్న షాపులు పెట్టుకుంటూ జీవనం కొనసాగిస్తున్నారని చెప్పారు. రోడ్డు వెడల్పు పనులు వలన వాళ్లందరూ రోడ్డును పడతారన్నారు. గతంలో ప్రకటించిన మాదిరిగా 100 అడుగులు లోపు వెడల్పు ఉండాలని ప్రజలు రైతులు కోరుతున్నారన్నారు. వారి ఆందోళనకి మద్దతుగా సిపిఎం పార్టీ అండగా ఉంటుందన్నారు. ఈ సందర్భంగా పలు సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని డిప్యూటీ తాసిల్దార్ ఎల్ చేతన్యకుమార్ కు అందజేశారుఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ భీమిలి జోన్ కార్యదర్శి ఆర్ఎస్ఎన్ మూర్తి, ఐద్వ నాయకులు కే నాగరాణి, ఆర్ వీరన్న ఎస్ శంకర్ జి.రమణి సిహెచ్ అమ్మాజీ బి లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# నష్టపరిహారం చెల్లించకుండా పనులు చేస్తుంటే అడ్డు కున్న నిర్వాసితులు



నక్కపల్లి: మండలంలోని రాజయ్య పేట గ్రామంలో వైజాగ్ చెన్నై ఇండస్ట్రీయల్ కారిడార్ కొరకు సేకరిస్తున్న భూములలో పేదలు సాగు చేసుకుంటున్న మంచి పూత మీద ఉన్న జీడి మామిడి తోటలకు నష్టపరహారం చెల్లించకుండా, సాగు దార్లు కు ఎటువంటి సమాచారం ఇవ్వకుండా రెవెన్యూ, ఏపిఐఐసి అధికారులు, భారీ యంత్రాలతో జీడి తోటలను నేలమట్టం చేస్తున్నారన్న విషయాన్ని తెలుసుకొని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సిపిఎం అప్పలరాజు, సిపిఎం శాఖా కార్యదర్శి ఎం.మహేష్ బాబు సాగు దార్లు తో కలిసి పనులు అడ్డు కోవడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా నాయకులకు, అధికారులు మధ్య పెద్ద ఎత్తున వాగ్వివాదం జరిగింది.నక్కపల్లి తహశీల్దార్ నరసింహ మూర్తి భూ సాగు దార్లు కు, నాయకులకు నచ్చచెప్పే ప్రయత్నం చేయగా, నాయకులు, సాగు దార్లు భూములకు నష్టపరహారం చెల్లించే వరకు ఎటువంటి పనులు చేపట్టవద్దని వెంటనే పనులు ఆపాలని యంత్రాలను అడ్డు కోవడం జరిగింది, వెంటనే తహశీల్దార్ విషయం నర్సీపట్నం ఆర్డిఓ కి ఫోన్ లో వివరించారు సాగు భూములు రేపటి నుండి సర్వే చేసి లబ్ధి దారులను గుర్తిస్తామని తొందరగా పరిహారం చెల్లిస్తామని, జీడి పంట పూర్తి అయిన తరువాత నష్టపరిహారం చెల్లించిన తోటలలో పనులు చేపడతామని తెలిపారు.సాగు దార్లు అంగీకరించి అప్పుడు వరకు పనులు ఆపాలని వెంటనే నష్టపరిహారం చెల్లించాలని కోరారు, వెంటనే తహశీల్దార్ అంగీకరించి పనులు నిలుపుదల చేసారు. ఈకార్యక్రమంలో పిక్కి సత్తయ్య, పిక్కి కోదండరావు,గొడ్డు రాజు,చోడిపల్లిరాజు,గోసల అంజి,మైలపల్లి బాపూజీ తదితరులు పాల్గొన్నారు

# చెన్నైలో చోరీ చేసిన సొమ్ము విషయమై వివాదం వలెనే పవన్ కుమార్ హత్యకు గురయ్యారు

### అనకాపల్లి డి.ఎస్.పి శ్రావణి



రావికమతం ఏప్రిల్ 8 మేజర్ న్యూస్: చెన్నైలో చోరీ చేసిన సొమ్ము పై తలెత్తిన వివాదం లో కొలిపాక పవన్ కుమార్ మరణించారని అనకాపల్లి డి.ఎస్.పి శ్రావణి తెలిపారు. మంగళవారం స్థానిక పోలీస్ స్టేషన్లో ఏర్పాటుచేసిన విలేఖరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ ఈనెల 6 న గర్నికం కళ్యాణ మండపం మేడివాడ గ్రామానికి చెందిన కొలిపాక పవన్ కుమార్ హత్యకు గురైన విషయం తెలిసిందేనన్నారు. కేసు నమోదు చేసుకున్న కొత్తకోట సిఐ, కోటేశ్వరరావు, కొత్తకోట ఎస్ఐ శ్రీనివాస్, రావికమతం ఎస్ఐ రఘువర్మ దర్యాప్తు ముమ్మరం చేసి హత్యకు దారి తీసిన కారణాలు, హచ్ లో పాల్గొన్న వారి వివరాలను స్వల్ప వ్యవధిలోనే కనుగొన్నారనీ చెప్పారు. రావికమతం గ్రామానికి చెందిన వేపాడ నరేంద్ర కుమార్ చెన్నైలో దొంగతనం చేసిన సొమ్ముతో ఇక్కడకు వచ్చారని దర్యాప్తులో వెల్లడయిందన్నారు. ఈ సొమ్ముతో తన స్నేహితులైన , కేత దుర్గాప్రసాద్, హత్యకు గురైన పవన్ కుమార్ మరొక మైనర్ బాలుడు ఆదివారం జల్సా చేశారని వివరించారు. ఈ క్రమంలో చెన్నైలో దొంగలించిన సొమ్ములో కొంత భాగం మేడివాడ గ్రామానికి చెందిన పవన్ కుమార్ కాజేసేడని వేపాడ నరేంద్ర కుమార్ ల మధ్య ఘర్షణ చోటుచేసుకుందన్నారు హత్య స్థలానికి స్నేహితులు చేరుకునేసరికి వివాదం ముదిరిందనీ తెలిపారు. దీంతో ఆ పక్కనే ఉన్న మద్యం సీసాతో నరేంద్ర కుమార్ పవన్ కుమార్ ను హత్య చేశాడనీ దర్యాప్తులో అంగీకరించారని చెప్పారు. చెన్నైలో నరేంద్ర కుమార్ చోరీ చేసిన బంగారు ఆభరణం, 35 వేల రూపాయలు నగదు కూడ నరేంద్ర కుమార్ నుంచి స్వాధీనం చేసుకున్నామన్నారు. హత్యకు గురైన పవన్ కుమార్ పై రావికమతం పోలీస్ స్టేషన్లో కేసు నమోదు అయిందని. హత్య చేసిన నరేంద్ర కుమార్ 16 కేసుల్లో అనకాపల్లి విశాఖ జిల్లాలో కేసులు నమోదు ఉన్నాయని వివరించారు.. నిందితుడు నరేంద్ర కుమార్ తన స్నేహితుడు కేతా దుర్గాప్రసాద్ తో కలిసి రాజమండ్రి పరిసర ప్రాంతాల్లో నాలుగు మోటార్ సైకిల్ దొంగలించి రావికమతం గ్రామంలోని వాటిని అమ్మినట్లు కూడా తమ దర్యాప్తులో వెల్లడైందని డిఎస్పి శ్రావణి చెప్పారు. ఇప్పటికే రావికమతం పోలీస్ స్టేషన్లో హత్య చేసిన వేపాడ నరేంద్ర కుమార్ పేరుతో నేర చరిత కలిగిన వ్యక్తిగా రావికమతం పోలీస్ స్టేషన్లో నమోదయి ఉందని వివరించారు. హత్య చేసిన నిందితులు వేపాడ నరేంద్ర కుమార్ ఇతనికి సహకరించిన కేత దుర్గాప్రసాద్, మైనర్ బాలుడు ను రిమాండకు తరలిస్తున్నామని ఆమె తెలిపారు. ఈ సమావేశంలో కొత్తకోట సిఐ జి కోటేశ్వరరావు, రావికమతం ఎస్ఐ రఘువర్మ తదితరులు పాల్గొన్నారు.